తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.TELTEL / 2013 /50370

శుక్రవారం 09.05.2025 | సంపుటి :11 సంచిక : 290 | పేజీలు :12 వెల : రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698




# యుద్ధం తీవ్రతరం






## సరిహద్దుల్లో ఉద్రికత్త

### జమ్మూ లక్ష్యంగా పాక్ మిసైళ్లు, డ్రోన్‌లతో దాడులు

వాటిని అత్యంత ఖచ్చితత్వంతో నిర్వీర్యం చేసిన అత్యాధునికి ఎస్ - 400 యాంటీ మిసైల్ ఢిఫెన్స్ సిస్టమ్

## పాక్ కుయుక్తులను దీటుగా తిప్పికొట్టిన భారత్


శ్రీనగర్(జనంసాక్షి):'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో జమ్మూలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. భారత్ మెరుపు దాడులతో బిక్కచచ్చిన పాకిస్థాన్.. తన ఉనికిని చాటుకొనేందుకు ప్రయత్నిస్తోంది. జమ్మూ లక్ష్యంగా దాడులకు తెగబడుతోంది. జమ్మూ ఎయిర్‌పోర్టు సమీపంలో పాకిస్థాన్ ఆత్మాహుతి డ్రోన్ దాడులకు పాల్పడినట్లు సమాచారం. సర్వసన్నద్ధంగా ఉన్న భారత సైన్యం పాక్ దాడుల్ని తిప్పికొడుతోంది. అఖ్నూర్, కిష్త్వార్, సాంబా సెక్టార్‌లో అధికారులు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపివేశారు. జమ్మూ జిల్లా వ్యాప్తంగా సైరన్లు మోగిస్తున్నారు. ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని సైన్యం హెచ్చరికలు జారీ చేసింది.జమ్మూతో సహా పఠాన్‌కోట్, ఉధమ్‌పుర్‌లలో ఈ దాడులు జరుగుతున్నట్లు సమాచారం. మరోవైపు సాంబా జిల్లాలో పాక్ రేంజర్లు కాల్పులకు తెగబడుతున్నట్లు సమాచారం. పలుచోట్ల భారీగా శబ్దాలు వినిపించాయి అఖ్నూర్ సెక్టార్ సహా పలు ప్రాంతాల్లో సైరన్లు మోగాయి ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని సైన్యం హెచ్చరికలు జారీచేసింది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో జమ్మూ, కుప్వారా సహా పలుచోట్ల కరెంటు నిలిపి వేశారు. మరోవైపు, పాక్ దాడులను భారత సైన్యం తిప్పికొట్టింది గగనతల రక్షణ వ్యవస్థలతో

మిగతా 2లో..

### పాక్‌కు చెందిన ఒక ఎఫ్ 16, రెండు జేఎఫ్ -17 యుద్ధ విమానాలను కూల్చేసిన భారత్

భారత సైన్యం అదుపులో పాక్ ఎఫ్-16 జెట్‌ఫైటర్ పైలట్

- 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితి
- జమ్ము, కశ్మీర్, అఖ్నూర్, కిష్త్వార్, సాంబా సెక్టార్‌లో మోగిన సైరన్లు
- పఠాన్‌కోట్, ఉధమ్‌పుర్‌లలోనూ దాడులు.. పంజాబ్‌లో హైఅలర్ట్..
- దాడుల జరిగే ప్రాంతాల్లో పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపివేత
- ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని అధికారులు హెచ్చరికలు
- భారత్ దాడులతో తన ఉనికిని చాటుకొనేందుకు పాక్ ప్రయత్నం




### ఉద్రిక్తతల వేళ.. సరిహద్దు భద్రత పెంపు

2లో

- రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్ల మేర పాక్ సరిహద్దును సీల్ చేసిన భారత్
- చొరబాటుకు యత్నించిన పాక్ జాతీయుడిని కాల్చివేసిన బీఎస్ఎఫ్
- ప్రధాని నరేంద్ర మోదీతో హోంశాఖ కార్యదర్శి భేటీ
- ఆత్మరక్షణ కోసం పోరాడే హక్కు భారత్‌కు ఉంది : బ్రిటన్ ఎంపీ ప్రీతి పటేల్

# పాకిస్తాన్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం



డ్రోన్ దాడిలో దెబ్బతిన్న రావల్పిండి స్టేడియం



పాక్‌లో భారత్ డ్రోన్ దాడి దృశ్యాలు

## దాయాది దేశానికి గట్టిగా బుద్ధిచెప్పిన భారత్

- పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ
- భారత్ దాడులతో బెంబేలెత్తుతున్న పాక్
- సరిహద్దు వెంట దాయాది దాడులు
- సైనిక స్థావరాలు, పౌరుల నివాస ప్రాంతాలే లక్ష్యంగా భారీ ఫిరంగుల ప్రయోగం
- 16 మంది పౌరులు, ఒక జవాను మృతి
- సమర్థంగా తిప్పికొట్టిన భారత దళాలు
- పలు ప్రాంతాల్లో డ్రోన్ శకలాల సేకరణ
- ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్రవాది కాందహార్ విమాన హైజాకర్ అబ్దుల్ రవూఫ్ మృతి

ఇస్లామాబాద్,శ్రీనగర్ (జనంసాక్షి):భారత్ ప్రతీకార దాడులతో బెంబేలెత్తుతున్న పాకిస్థాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నించిన దాయాదికి చుక్కెదురైంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌లోని ఆయా ప్రాంతాల్లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. దీంతో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. చైనాకు చెందిన హెచ్‌క్యూ-9 రక్షణ వ్యవస్థలను ఉపయోగిస్తున్న పాకిస్థాన్.. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు యత్నించింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, అదామ్‌పుర్, భఠిండా, చండీగఢ్, నాల్, ఫలోడి, భుజ్ తదితర ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకునేందుకు యత్నించింది. అయితే.. వీటిని ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యూఏఎస్ గ్రిడ్, గగనతల రక్షణ వ్యవస్థలతో సమర్థంగా అడ్డుకున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది.

మిగతా 2లో..

### లాహోర్,కరాచీలలో పేలుళ్లు..

భయంతో పరుగులు తీసిన ప్రజలు

2లో

# ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది



- దేశ రక్షణలో రాజీపడేదిలేదు
- మంగళవారం నాటి ఆపరేషన్‌లో 100 మంది మిలిటెంట్ల మృతి
- అఖిలపక్ష భేటీలో రాజ్‌నాథ్ వివరణ
- విపక్ష నేతల సంపూర్ణ మద్దతు

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఆపరేషన్‌సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. గురువారం ఉదయం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయం, పర్యవసానాలను ఆయన వివరించారు. సిందూర్ అనేది కొనసాగుతున్న ఆపరేషన్ అని అన్నారు. భారత్ మరిన్ని దాడులు చేయాల్సిన అవసరం లేదని, కానీ పాక్ దళాలు దాడిచేస్తే తిరిగి ఎదురు దాడి చేస్తామని అన్నారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, ఎస్.జయశంకర్, జె.పి.నడ్డా, నిర్మలా సీతారామన్ ప్రభుత్వం తరపున హాజరవగా, కాంగ్రెస్ నుండి లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, టిఎంసి నుండి సందీప్

మిగతా 2లో..



## దీటుగా బదులిస్తాం

- ఉద్రిక్తతలకు తెరలేపింది పాకిస్థానే
- మరోసారి స్పష్టం చేసిన భారత్
- మిలిటెంట్లకు అధికారికంగా అంత్యక్రియలు చేయడం పాక్‌లో అనవాయితీ
- 'ఆపరేషన్ సిందూర్'పై భారత్ వివరణ
- పాక్ ప్రేరేపిత ఉగ్రవాదంతో భారత్ తీవ్రంగా నష్టపోయింది
- విలేకరుల సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఆపరేషన్‌సిందూర్‌లో భాగంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నామని, సైనిక స్థావరాలు కాదని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తలకు తొలుత పాకిస్థాన్ తెరలేపిందని పేర్కొంది. ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ఉగ్రమూకల దాడితో ఇది మొదలైందని తెలిపింది. అంతర్జాతీయ సమాజానికి దాయాది దేశం తప్పుడు సమాచారం అందిస్తోందని పేర్కొంది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి

మిగతా 2లో..

# కన్నెత్తి చూస్తే ఖబర్దార్..

## దేశ రక్షణలో రాజకీయాలకు అతీతంగా ఏకమవుదాం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి భూమ్మీద నూకలు చెల్లినట్లే
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్రం ఏ చర్యలు తీసుకున్న మా సంపూర్ణ మద్దతు
- మా శాంతి ఆకాంక్షను చేతగానితనంగా భావించి ఎవరైనా రెచ్చగొడితే ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం
- సైన్యానికి సంఘీభావంగా నిర్వహించిన ర్యాలీలో సీఎం రేవంత్ హెచ్చరిక




హైదరాబాద్(జనంసాక్షి):ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో చేపట్టిన ర్యాలీలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉగ్రమూకలకు ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. "పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకొని.. భారత్ వైపు కన్నెత్తి చూస్తే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే. భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లే. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు ఉండొచ్చు. భిన్న సిద్ధాంతాలు ఉండొచ్చు. కాంగ్రెస్ అగ్రనేతలు

మిగతా 2లో..

### పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

- అది ప్రజల ఆస్తులను రక్షించేది: సీఎం రేవంత్
- హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే
- చెరువులు కనుమరుగైతే.. మనుగడ ఉండదు
- వాటిని కబ్జా చేసిన వారిని వదిలి పెట్టేది లేదు
- హైడ్రాపోలీస్ స్టేషన్ ప్రారంభించిన ముఖ్యమంత్రి

వార్త 2లో

# బస్తర్‌లో ఎన్‌కౌంటర్

### ఎదురు కాల్పుల్లో 8మంది మావోయిస్టులు మృతి

### మృతుల్లో కేంద్రకమిటీ సభ్యుడు చంద్రన్న!

బీజాపూర్(జనంసాక్షి): ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ సరిహదుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భారీ ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. గురువారం జరిగిన ఎదురు కాల్పుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న, మావోయిస్టు ఎస్‌జెడ్‌సీఎం బండి ప్రకాశ్ ఉన్నట్లు సమాచారం. చంద్రన్న తలపై రూ.కోటి రివార్డు ఉంది. బీజాపూర్ జిల్లా ఉసూర్ ప్రాంతంలోని లంకపల్లె అడవుల్లో ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి.




# మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు

## మెడికల్ కాలేజీలతో పేదలకు ఉచిత వైద్యం : డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

- వైద్యంపై సంవత్సరానికి రూ.11 వేల కోట్లకు పైగా ఖర్చు
- అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలు
- రూ. 450 కోట్లతో 90 ట్రామా సెంటర్లు ఏర్పాటు చేస్తాం
- రఘునాథపాలెంలో ప్రభుత్వ వైద్య కళాశాలకు శంకుస్థాపన
- హాజరైన మంత్రులు పొంగులేటి, రాజనర్సింహ, తుమ్మల,

ఖమ్మం,జనంసాక్షి: మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.గురువారం డిప్యూటీ సీఎం ఖమ్మం అర్బన్ రఘునాథపాలెం మండలంలో 130 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ వైద్య కళాశాలకు శంకుస్థాపన జరగడం చాలా శుభ పరిణామమని, దీంతో మెడికల్

మిగతా 2లో..



### గిరిజన రైతులకు వరం.. ఇందిరా సౌరగిరి జలవికాసం

రూ.12,600 కోట్లతో ఈనెల 18న సీఎం రేవంత్ చేతుల మీదుగా పథకం ప్రారంభం

రానున్న ఐదేళ్లలో గిరిజన రైతుల 6 లక్షల ఎకరాలకు సాగు నీటి వసతి

అధికారులను ఆదేశించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

2లో

# ములుగు జిల్లాలో పేలిన మందుపాతర..

### ఘటనలో ముగ్గురు పోలీసుల మృతి!

వాజేడు(జనంసాక్షి): ములుగు జిల్లాలో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ముగ్గురు పోలీసులు మృతిచెందినట్లు సమాచారం. వెంకటాపురం మండల సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కోసం కూంబింగ్ చేస్తుండగా మందుపాతర పేలినట్లు తెలిసింది.అయితే ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులు ధ్రువీకరించలేదు. ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో 22 మంది మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వెంకటాపురం పరిసర అటవీ ప్రాంతంలో పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా మందుపాతర పేలినట్లు సమాచారం.



# యుద్ధం తీవ్రతరం

డ్రోన్ దాడులను నిర్వీర్యం చేస్తోంది. జమ్మూ యూనివర్సిటీకి సమీపంలో రెండు డ్రోన్లను ధ్వంసం చేసినట్లు సమాచారం. మొత్తంగా ఇప్పటివరకు ఎనిమిది డ్రోన్లను నిర్వీర్యం చేసినట్లు తెలిసింది. భారత్–పాక్‌లో తాజాగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వేళ జైషే మహ్మద్, లష్కరే తొయ్యిబా ఉగ్రసంస్థలు భద్రతా దళాలపై ఆత్మాహుతి దాడులకు పాల్పడవచ్చని నిఘా వర్గాలు అంచనా వేశాయి. దీంతో జమ్మూకశ్మీర్, పంజాబ్ రాష్ట్రాల్లో హైఅలర్ట్ జారీ చేశారు. దీంతో ఆయా రాష్ట్రాల్లోని ఆలయాలు, నీటి ప్రాజెక్టుల్ని అప్రమత్తం చేశారు. పంజాబ్‌లోని గుర్‌దాస్‌పూర్ జిల్లాలో రాత్రిపూట విద్యుత్ నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. "గుర్‌దాస్‌పూర్ జిల్లా వ్యాప్తంగా రాత్రి 9గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 5గంటల వరకు పూర్తిగా కరెంటు నిలిపివేయాలి. ఆసుపత్రులు, సెంట్రల్ జైళ్లకు వీటి నుంచి మినహాయింపు ఉంది. అయినప్పటికీ నిర్దేశించిన సమయంలో జైలు, ఆసుపత్రుల కిటికీలు మాత్రం కచ్చితంగా మూసి ఉంచాలి. అత్యవసర పరిస్థితులు ఎదుర్కోవడంలో భాగంగా ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఇవి అమల్లో ఉంటాయి" అని ప్రభుత్వం ప్రకటనలో పేర్కొంది. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే ఎదుర్కొనేందుకు వీలుగా ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

### మూడు పాక్ యుద్ధ విమానాల కూల్చివేత

పాకిస్థాన్‌కు భారత్ గట్టి ఎదురుదెబ్బ కొట్టింది. పాక్ ఎఫ్ –16 ఫైటర్ జెట్‌ని భారత బలగాలు కూల్చేశాయి. మరో రెండు ఏఎఫ్ –17 యుద్ధ విమానాలను సైతం భారత సైన్యం కూల్చివేసింది. జమ్ము వర్సిటీ దగ్గర రెండు పాక్ డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయి. పాక్ దాడులను సమర్ధవంతంగా తిప్పికొట్టామని భారత ఆర్మీ ప్రకటించింది. అటు, రాజస్థాన్ జైసల్మేర్‌లో పాక్ డ్రోన్లను భారత సైన్యం కూల్చివేసింది. సాంబా సెక్టార్‌లో పాక్ దాడులకు తెగబడ్డంతో పాకిస్థాన్ దాడులను భారత బలగాలు తిప్పికొట్టాయి

## ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది

బందోపాధ్యాయ, డిఎంకె నుండి టి.ఆర్.బాలులు సమావేశానికి హాజరయ్యారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా.. వీటిని భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. దేశభద్రతకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టంచేశారు. మేం ఎల్లప్పుడూ సంయమనంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడాన్ని విశ్వసిస్తాం. దీనర్థం ఎవరైనా మా ఓపికను దుర్వినియోగం చేయవచ్చని కాదు. మా సహనాన్ని అవకాశంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే.. ఆపరేషన్ సిందూర్ మాదిరిగా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఊహించని కచ్చితత్వంతో అమలు చేశాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌తోపాటు– పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాయని, ఇందులో అనేకమంది ఉగ్రవాదులు హతమయ్యారని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో సాయుధ బలగాలు ధైర్యసాహసాలు ప్రదర్శించాయని ప్రశంసించారు. సామాన్యులకు ఎటు–వంటి నష్టం వాటిల్లకుండా ఈ ఆపరేషన్ చేపట్టామని, అత్యాధునిక పరికరాలు, సుశిక్షితులైన సాయుధ దళాల పనితీరువల్లే ఇది సాధ్యమైందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్ననిర్ణయాన్ని అఖిలక్షం సమర్థించింది. సైన్యానికి బాసటగా ఉంటామని రాహుల్ తదితరులు ప్రకటించారు. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో, పాకిస్థాన్ ఆక్రమిత జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అప్పుడే ముగిసిపోలేదని కేంద్రం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదని, ఇంకా కొనసాగుతోందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అయితే భద్రతా కారణాల రీత్య ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను బయటపెట్టలేమని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సిందూర్‌పై పాకిస్థాన్ అసత్య ప్రచారం చేస్తోందని, ఆ ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని కిరణ్ రిజిజు చెప్పారు. కాగా పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా బుధవారం తెల్లవారుజామున భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో నిర్వహించిన ఈ సర్జికల్ మొత్తం 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

రాజకీయాలకు తావులేదు: కిరణ్ రిజిజు

సమావేశం అనంతరం కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. "ఆపరేషన్ సిందూర్ వివరాలు, ప్రభుత్వ ఉద్దేశాలను రక్షణమంత్రి ప్రతిపక్ష నేతలకు వివరించారు. అయితే, ఇది కొనసాగుతున్న ఆపరేషన్ గనుక.. సాంకేతిక అంశాలను ఆయన వెల్లడించలేకపోయారు. ప్రతిపక్షాలు అత్యంత పరిణతితో వ్యవహరించాయి. ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ అంశంలో రాజకీయాలకు తావులేదు" అని రిజిజు వెల్లడించారు.

ఐక్యంగా నిలబడుతాం: రాహుల్

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిపక్షాలు ఐక్యంగా నిలిచి ప్రభుత్వానికి అండగా ఉంటున్నాం. దేశం కోసం కేంద్రం తీసుకునే చర్యలకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాం. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, కొనసాగుతోందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు" అని రాహుల్ పేర్కొన్నారు.

## దీటుగా బదులిస్తాం

కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈ వివరాలు వెల్లడించారు. "పహల్గాం దాడులకు తామే బాధ్యులమని టీఆర్ఎఫ్ రెండుసార్లు ప్రకటించుకుంది. మరోవైపు.. తమ దేశంలో ఉగ్రవాదులు లేరని పాక్ చెబుతోంది. టీఆర్ఎఫ్ అనేది లష్కరే తొయిబా ముసుగు సంస్థ అని ఎన్నోసార్లు చెప్పాం. ఐరాసలో పహల్గాం ఉగ్రదాడి చర్చల్లో టీఆర్ఎఫ్ పాత్రను పాక్ వ్యతిరేకించింది. అయితే, దీనిపై తగిన ఆధారాలను ఐరాసకు ఇప్పటికే అందించాం. ఆ సంస్థ గురించి వివరించాం" అని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. "ఉగ్రవాదానికి పాకిస్థాన్ కేంద్రంగా ఉందనే విషయం ఇప్పటికే ఎన్నోసార్లు రుజువైంది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదంతో భారత్ తీవ్రంగా నష్టపోయింది. ముంబయి, ఉరి, పుల్వామా, పఠాన్‌కోట్ దాడులు కొన్ని ఉదాహరణలు. ఉగ్రదాడుల్లో పాక్ ప్రమేయం ఉందన్న ఆధారాలను ఎన్నోసార్లు బయటపెట్టాం. ఎన్ని ఆధారాలు చూపినా.. పాక్ పట్టించుకోలేదు. ఉగ్రవాద వ్యతిరేక దర్యాప్తులను నిలిపివేసింది. ఒసామా బిన్ లాడెన్‌ను అమరవీరుడని ఎవరు కొనియాడారో చెప్పక్కర్లేదు. ఐరాస నిషేధించిన ఉగ్రవాదులకు పాకిస్థాన్ నిలయంగా ఉంది. ఉగ్రవాదాన్ని వదులుకునేందుకు పాక్ ఇప్పటికీ సిద్ధంగా లేదు. ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేయడం పాక్‌లో ఆచారం" అని విదేశాంగశాఖ కార్యదర్శి వెల్లడించారు. "ఆపరేషన్ సిందూర్'లో సామాన్య పౌరులు చనిపోయారనేది అవాస్తవం. ప్రార్థనా స్థలాలపై దాడి చేశామనేది కూడా అబద్ధమే. పాకిస్థాన్ స్థానికంగా కొన్ని ప్రార్థనా స్థలాలను దుర్వినియోగం చేస్తూ ఉగ్రస్థావరాలుగా చేసుకున్న మాట వాస్తవమే. పైగా.. సిక్కులను లక్ష్యంగా చేసుకొని కశ్మీర్‌లోని గురుద్వారాలపై దాడులు చేస్తోంది. తాజా దాడుల్లో ముగ్గురు సిక్కులు చనిపోయారు. సామాన్య పౌరులపై ఆ దేశం దాడులు చేస్తోంది. ఇప్పటివరకు 16 మంది చనిపోయారు. ఉగ్రవాద నిర్మూలనకు భారత్ చేస్తున్న ప్రయత్నాలకు పాకిస్థాన్ మతం రంగు పులుముతోంది. దాయాది దాడులను భారత్ ప్రజలు మతాలకు అతీతంగా ఖండిస్తున్నారు. సామాన్యులపై దాడులు చేస్తూ పాకిస్థాన్ ఉద్రిక్తతలను తీవ్రతరం చేస్తోంది" అని విక్రమ్ మిస్రీ తెలిపారు. "సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ ఉల్లంఘిస్తోందని పాక్ దుష్ప్రచారం చేస్తోంది. 60 ఏళ్లుగా ఆ ఒప్పందాన్ని గౌరవించాం. స్నేహంలో భాగంగానే అది అమలవుతుందని ఆనాటి ఒప్పందంలో ఉంది. సీమాంతర ఉగ్రవాదాన్ని పాక్ ప్రోత్సహిస్తున్నందుకే దాని అమలును నిలిపేశాం. పాకిస్థాన్ ప్రస్థానమే అబద్ధాలతో మొదలైంది. అసత్యాలు పలకడం పాక్‌కు అలవాటే. అది మాకు ఆశ్చర్యం కలిగించలేదు. నీలం–జీలం ప్రాజెక్టును భారత్ లక్ష్యంగా చేసుకుందని పాక్ తప్పుడు ప్రచారం చేస్తోంది. సైనిక స్థావరాలు లక్ష్యంగా చేసుకోలేదు. కేవలం ఉగ్రస్థావరాలే భారత్ లక్ష్యమని చెప్పాం. అసత్య ప్రచారాల పర్యవసానాలకు పాకిస్థాన్‌దే బాధ్యత" అని విదేశాంగశాఖ వెల్లడించింది. "ఆపరేషన్ సిందూర్' అనేది పాకిస్థాన్ దుశ్చర్యకు సమాధానం మాత్రమే. పౌరులను కాపాడుకునే భారత హక్కును ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయి. పహల్గాం దాడిపై బదులిచ్చే హక్కు భారత్‌కు ఉందని ప్రపంచదేశాలు గుర్తిస్తున్నాయి. పహల్గాం ఘటనపై పాక్ సంయుక్త విచారణ కోరుతోంది. అలా కోరే అర్హత ఆ దేశానికి లేదు. ముంబయి దాడులు, పఠాన్‌కోట్ ఘటనల్లో నేర విచారణకు పాక్ సహకరించలేదు. ఎన్ని ఆధారాలు చూపించినా విచారణను ముందుకు సాగనివ్వలేదు. పాక్ ఎలాంటి చర్యలు తీసుకున్నా.. దీటుగానే భారత్ బదులిస్తుంది" అని విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు.

## నేడు ఓ గొప్పదేశంతో వాణిజ్య ఒప్పందం

– ట్రంప్ కీలక ప్రకటన

**వాషింగ్టన్(జనంసాక్షి):** భారీ టారిఫ్‌లతో ప్రపంచ దేశాలపై విరుచుకుపడిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ తర్వాత వాణిజ్య ఒప్పందాలకు సిద్ధమయ్యారు. సుంకాల భారం నుంచి ఉపశమనం కావాలంటే తమతో ట్రేడ్ డీల్ చేసుకోవాలని సూచించారు. దీంతో అనేక దేశాలు అగ్రరాజ్యంతో చర్చలు జరుపుతున్నాయి. ఈక్రమంలోనే ట్రంప్ తాజాగా ఓ ఆసక్తికర ప్రకటన చేశారు. ఓ గొప్ప దేశంతో భారీ డీల్ జరగబోతోందంటూ టీజర్ పోస్ట్ చేశారు. 'రేపు ఉదయం 10 గంటలకు (అమెరికా కాలమానం ప్రకారం) ఓవల్ ఆఫీసులో అతిపెద్ద మీడియా సమావేశం జరగనుంది. ఓ గొప్ప, గౌరవప్రదమైన దేశంతో వాణిజ్యఒప్పందం కుదుర్చుకోబోతున్నాం. ఆ దేశం అందరికంటే ముందుంది" అని రాసుకొచ్చారు.

## ఉద్రిక్తతల వేళ సరిహద్దు భద్రత పెంపు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** భారత్‌లోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని సరిహద్దు భద్రతా దళానికి చెందిన జవాన్లు కాల్చివేశారు. బుధవారం అర్ధరాత్రి పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ సెక్టార్‌లో ఈ ఘటన జరిగింది. చీకటిలో ఉద్దేశపూర్వకంగానే ఆ వ్యక్తి దూసుకురావడాన్ని గమనించి ఈ కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. తర్వాత మృతదేహాన్ని పోలీసులకు అప్పగించారు. అతని దగ్గర నుంచి పాకిస్థాన్‌లో తయారైన వ్యవసాయ రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రాత్రి అందరూ నిద్రపోతున్నవేళ.. క్షిపణులు, డ్రోన్లతో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ విరుచుకుపడింది. సరిహద్దుకు ఆవల 100 కిలోమీటర్ల దూరం వరకూ వెళ్లి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చింది. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకుంది. ఈ తరుణంలో సరిహద్దులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకొంటున్న రాష్ట్రాల్లో భద్రతా చర్యలు పెంచారు. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్ల మేరకు ఉన్న పాక్ సరిహద్దును సీల్ చేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. పంజాబ్ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకొంది. సరిహద్దుల్లోని ఆరు జిల్లాల్లో పాఠశాలలను మూసివేసింది. జమ్మూకశ్మీర్లో నేడు కూడా పాకిస్థాన్ దళాలు శతఘ్ని గుండ్లను కాలుస్తున్నాయి. దీంతో మన సైన్యం దీటుగా బదులిస్తోంది. పౌర నివాసాలే లక్ష్యంగా పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది. ఇప్పటికే వీటిల్లో ఒక జవాన్ సహా 13 మంది చనిపోయారు. ఈ పరిణామాల వేళ భారత వాయుసేన అత్యంత అప్రమత్తత పాటిస్తోంది.

ప్రధాని మోదీతో హోంశాఖ కార్యదర్శి భేటీ

నియంత్రణ రేఖ వెంబడి పాక్ రేంజర్లు విచక్షణారహితంగా పౌరులపై కాల్పులు జరుపుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ భేటీ అయ్యారు. సరిహద్దు గ్రామాల్లోని ప్రజల భద్రతపై వీరు చర్చించారు ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత్ మెరుపు దాడులు చేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత్– పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రతరమయ్యాయి. సరిహద్దుల్లోని నివాస ప్రాంతాలే లక్ష్యంగా పాక్ కాల్పులు జరుపుతోంది. దీంతో అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అంశంపై గోవింద్ మోహన్‌తో మోదీ చర్చించారు. గత 14 రోజులుగా పాక్ బలగాలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. ఈ కాల్పుల్లో ఇప్పటివరకు 13 మంది పౌరులు మృతి చెందగా.. 50 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో 44 మంది పూంఛ్ సెక్టార్‌కు చెందినవారుగా అధికారులు తెలిపారు. మరణించిన వారిలో ఓ జవాను కూడా ఉన్నారు. పాక్ షెల్లింగ్‌లో గాయపడి 5వ ఫీల్డ్ రెజిమెంట్‌కు చెందిన లాన్స్ నాయక్ దినేశ్‌కుమార్ అమరుడైనట్లు వైట్ నైట్ కోర్ ధ్రువీకరించింది. మంగళవారం అర్ధరాత్రి వేళ.. పాకిస్థాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ విరుచుకుపడింది. అక్కడి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చి పహల్గాం దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది.

ఆత్మరక్షణ కోసం పోరాడే హక్కు భారత్‌కు ఉంది:బ్రిటన్ ఎంపీ ప్రీతి పటేల్

పహల్గాం ఉగ్రదాడిలో అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాద సంస్థలపై దాడి చేసే హక్కు భారత్‌కు పూర్తిగా ఉందని బ్రిటన్ ఎంపీ ప్రీతి పటేల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత్ మెరుపు దాడులు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై ఆమె అక్కడి హౌస్ ఆఫ్ కామన్స్‌లో మాట్లాడారు. ఈసందర్భంగా పహల్గాం బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు 'పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులను అన్యాయంగా, క్రూరంగా చంపేశారు. ఈ దాడిలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఇది ఉగ్రవాద చర్య. భారత్‌లో ఉగ్రవాద చర్యల కారణంగా దెబ్బతిన్న ముంబయి, న్యూదిల్లీల జాబితాలో ఇప్పుడు పహల్గాం కూడా చేరింది. ఆత్మరక్షణ కోసం పోరాడే హక్కు భారత్‌కు ఉంది. అమాయకుల ప్రాణాలు పోవడానికి కారణమైన పాకిస్థాన్ (%ఖుఇఆర్ఖుఅ%)లోని ఉగ్రవాదుల స్థావరాలనే భారత్ లక్ష్యంగా చేసుకుంది. యూకే, భారత్‌ల మధ్య దీర్ఘకాలిక భద్రతా సహకార ఒప్పందాలు ఉన్నాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న భారత్‌కు బ్రిటన్ ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలి' అని ఆమె పిలుపునిచ్చారు. పాక్ ఉగ్రవాద సంస్థ అయిన లష్కరే తయ్యిబా భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాద చర్యలకు

## పాకిస్తాన్ ఎయిర్ ఢిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం

పాకిస్థాన్ దాడులకు రుజువుగా వీటి శకలాలను ఆయా ప్రాంతాల నుంచి సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే భారత్ ప్రతీకార దాడులకు దిగింది. పాకిస్థాన్‌లో వివిధ ప్రాంతాల్లో ఉన్న గగనతల రక్షణ రాడార్‌లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని సైన్యం విరుచుకుపడింది. ఈ క్రమంలోనే లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం అయినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మరోవైపు నియంత్రణ రేఖ వెంట కాల్పుల విరమణ ఉల్లంఘిస్తూ పాకిస్థాన్ దాడులను ముమ్మరం చేసింది. జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరీ, మెంధార్, పూంచ్, ఉరి, బారాముల్లా, కుప్వారా ప్రాంతాల్లో మోర్టార్లు, భారీ ఫిరంగులతో దాడులుచేస్తోంది. వీటిలో ఇప్పటివరకు 16 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఇదిలావుంటే కరాచీ, లాహోర్, సహా ఇతర ప్రధాన నగరాలపై దాడి చేయడానికి భారతదేశం డ్రోన్‌లను ఉపయోగించిందని పాకిస్తాన్ పేర్కొంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు క్షిపణి దాడులు చేసిన ఒక రోజు తర్వాత, లాహోర్, కరాచీలపై భారతదేశం డ్రోన్ దాడులు ప్రారంభించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. ఇలా ఉండగా, భారత్ ఆపరేషన్ సిందూర్ కొనసాగిస్తోంది. పాక్ కు చుక్కలు చూపిస్తోంది. పాక్ దాడులను తిప్పికొడుతూ భారత్ భారీగా ఎదురుదాడులు చేస్తోంది. తాజాగా పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్‌పై భారత్ డ్రోన్ దాడి చేసింది. పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసం చేసింది. అటు–, రావల్పిండి హెడ్ క్వార్టర్ పైనా భారత్ డ్రోన్ దాడి చేసింది. దీంతో పాకిస్థాన్ మీడియా ముందుకొచ్చి ప్రపంచ దేశాలతో లబోదిబోమంటూ మొరపెట్టుకుంటోంది. లాహోర్, కరాచీ ఇంకా పాకిస్థాన్ లోని ఇతర ప్రదేశాలలో భారత్ వరుస డ్రోన్ దాడులు నిర్వహించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. మరోవైపు, కరాచీ విమానాశ్రయాన్ని సాయంత్రం 6 గంటల వరకు మూసివేసినట్లు– పాకిస్థాన్ ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ చిరకాల ప్రతీకారం కూడా తీరింది. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసీ–814 హైజాక్‌కు మాస్టర్‌మైండ్, జైషే ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అజహర్ కూడా హతమయ్యాడు. బహావల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్ కాంప్లెక్స్‌పై భారత్ విరుచుకుపడింది. ఈ దాడిలో జైషే మొహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటుంబ సభ్యులు, సన్నిహితులు కలిపి 14 మంది మరణించారు. వీరిలో రవూఫ్ అజహర్ కూడా ఉన్నట్లు– తెలుస్తోంది. ఈ దాడిలో అజహర్ సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతడి భార్య సహా పలువురు మృతి చెందినట్లు– చెబుతున్నారు. రవూఫ్ అజహర్ పలు ఉగ్రదాడుల్లో నిందితుడు. వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక జర్నలిస్టు డేనియల్ పెర్ల్ హత్యలో ఇతడు కూడా ఉన్నాడు. 2002లో ఉగ్రవాదంపై రీసెర్చి చేస్తున్న పెర్ల్ కొంత మంది మతపెద్దలను కలిసేందుకు పాక్‌లోని కరాచీకి వెళ్లాడు. కాందహార్ హైజాక్ సందర్భంగా ఉగ్రవాదులు విడిపించిన ఒమర్ షేక్ ఓ హోటల్ నుంచి పెర్ల్‌ను కిడ్నాప్ చేసి హత్య చేశాడు. 1999లో జరిగిన ఐసీ814 విమాన హైజాక్‌లో కూడా రవూఫ్ అజహర్ హస్తం ఉంది. ఐదుగురు పాక్ ఉగ్రవాదులు నేపాల్‌లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేసి కాందహార్‌కు చేర్చారు.

## మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు

కాలేజ్ కు అనుసంధానంగా సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. వైద్య కళాశాల నిర్మాణానికి అవసరమైన భూమి, నిధుల సేకరణలో జిల్లా మంత్రులు కీలక పాత్ర పోషించారని డిప్యూటీ సీఎం తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో నూతనంగా 8 కొత్త వైద్య కళాశాలలు మంజూరు చేసుకొని అవసరమైన భవనాలను నిర్మిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయం కంటే అధికంగా ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు సంవత్సరానికి సరాసరి వైద్యంపై 5 వేల 959 కోట్లు ఖర్చు చేస్తే, 2024– 25 ఒక్క సంవత్సరం లోనే ప్రజా ప్రభుత్వం 11 వేల 482 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 5 లక్షల రూపాయల నుంచి తమ ప్రభుత్వం పది లక్షలకు పెంచిందని, దీంతో 90 లక్షల కుటుంబాలకు లబ్ది కలిగిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వైద్య కళాశాల ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వైద్యంతో పాటు విద్యకు ప్రాధాన్యత కల్పించిందని, డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 58 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను మొదటి దఫా మంజూరు చేసి 11 వేల 600 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. 22 వేల 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. రైతులకు రుణమాఫీ క్రింద 22 వేల కోట్ల రూపాయలు అందించామని, రైతు భరోసా క్రింద ఎకరానికి అందించే సహాయం 12 వేలకు పెంచామని, 12 వేల 500 కోట్లతో వ్యవసాయదారుల 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు పూర్తి చేస్తున్నామని అన్నారు. సంక్షేమంతో పాటు ఖమ్మం జిల్లా ప్రజలకు సాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తున్నామని, 100 కోట్లు ఖర్చు చేసి రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించి నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 57 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, మరో 30 వేల ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని, 9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. గిరిజన కుటుంబాలకు 12 వేల 500 కోట్లతో ఇందిరా గిరిజన వికాసం పథకం క్రింద ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సోలార్ పంప్ సెట్లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లను అందిస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ, దుబారా ఖర్చులు చేయకుండా ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని, ఉద్యోగస్తుల అవసరాలను కూడా ప్రభుత్వం భవిష్యత్తులో తీరుస్తుందని డిప్యూటి సీఎం తెలిపారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ,లి వైద్య రంగంలో ప్రాథమిక వైద్యం చాలా అవసరమని, ఎక్కడైనా అవసరం ఉంటే మంజూరు చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో కూడా 6 పి.హెచ్.సి. లను మంజూరు చేస్తామని అన్నారు.

# కన్నెత్తి చూస్తే ఖబర్దార్..

మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణిచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇదీ భారతీయుల స్ఫూర్తి" అన్నారు. "బ్రిటిష్ వాళ్ల నుంచి శాంతి ద్వారానే భారత్‌తో పాటు పాక్‌కు కూడా స్వేచ్ఛా వాయువులు అందించి అమరుడయ్యారు మహాత్ముడు. ఆయన ఇచ్చిన చేసిన శాంతియుత పోరాటం వల్లే మనం ఈరోజు స్వేచ్ఛను అనుభవిస్తున్నాం. ఆయన శాంతి సిద్ధాంతాన్ని పుణికి పుచ్చుకున్న భారతీయులు శాంతిని కోరుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే దిశగా కొనసాగుతున్నారు. మా శాంతి ఆకాంక్షను చేతగానితనంగా భావించి ఎవరైనా మా భూభాగంలో కాలుమోపి.. మా ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేయాలని అనుకుంటే.. ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం. ఆపరేషన్ సిందూర్ ద్వారానే మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి మా వీర జవాన్లకు ఉంది. ఆ వీర జవాన్‌లకు 140 కోట్ల భారతీయులు అండగా నిలబడతారని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇవ్వదలచుకున్నాం" అన్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ఈ ర్యాలీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు కొనసాగింది. జాతీయ జెండాలను చేతబూని ర్యాలీగా ముందుకు సాగారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఈ ర్యాలీలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ విజయశాంతి, సచివాలయ ఉద్యోగులు, మాజీ సైనికాధికారులు, భారీ సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి పుష్పాంజలి ఘటించారు.

## పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు



**–హైదరాబాద్(జనంసాక్షి):** హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టు–కున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెస్ట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీ–ఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు– ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వేం నరేందర్ రెడ్డి, మేయర్ జి. విజయలక్ష్మితోపాటు– పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## గిరిజన రైతులకు వరం.. ఇందిరా సౌరగిరి జలవికాసం

**హైదరాబాద్(జనంసాక్షి):**

దశాబ్దాల తరబడి పోడు భూముల సాగుకు కరెంటు కోసం ఎదురుచూస్తున్న గిరిజన రైతులకు ఇందిరా గిరి జలవికాసం వరం లాంటిది రాష్ట్ర సచివాలయంలో ఇందిరా సౌర గిరి జల వికాసంపై ఉన్నత అధికారులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ఈనెల 18న అచ్చంపేట నియోజకవర్గం మన్ననూరు లో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నత అధికారులతో సమీక్షించారు. గిరిజనులకు ఆర్ వో ఎఫ్ ఆర్ చట్టం కింద కేటాయించిన భూములను సాగులోకి తీసుకొచ్చేందుకు, గిరిజనులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 12,600 కోట్ల రూపాయలతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ పథకం ప్రారంభానికి సీఎం రేవంత్ రెడ్డి తో పాటు యావత్తు మంత్రి మండలి పాల్గొంటారని తెలిపారు. ఇందుకోసం అధికారులు యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని దానిని అమలు చేసే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. రానున్న ఐదు సంవత్సరాలలో రెండు లక్షల పది వేల మంది రైతులకు సంబంధించిన ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ఉపయోగపడుతుందన్నారు. అడవిలో పోడు భూముల సాగుకు కావలసిన విద్యుత్తు సరఫరాకు అటవీశాఖ అనుమతి నిరాకరించడంతో దశాబ్దాల తరబడి నిరీక్షిస్తున్న గిరిజన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇందిరా గిరి జిల్లా వికాసం పథకం ఒక వరం లాంటిదన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఏకకాలంలో గిరిజనులు పోడు భూములు సాగు చేసుకోవడానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించలేదని అన్నారు. ఈ పథకం అమలులో ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్లు, విద్యుత్తు, ఉద్యాన వన శాఖ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. పట్టాలు పొందిన గిరిజనుల గ్రామాలను ఎంపిక చేసి ఆ గ్రామాల్లోని భూముల్లో జల వనరుల లభ్యత కోసం జియాలజికల్ సర్వే, తదుపరి బోర్లు వేయడం, సోలార్ పంపు సెట్లు బిగించడం, ప్లాంటేషన్, డ్రిప్ ఏర్పాటు చేయించి గిరిజన రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. అవకాడో, వెదురు, దానిమ్మ డ్రాగన్ ఫ్రూట్ అంజీర్ వంటి పంటలు గిరిజనులు సాగు చేసేందుకు కార్యచరణ రూపొందించుకొని గిరిజన రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో ఈ పంటల సాగు జరుగుతున్న తీరుపై గిరిజన రైతులకు అవగాహన కల్పించేందుకు స్టడీ టూర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పామాయిల్, వెదురు వంటి పంటలు చేతికి రావాలంటే కనీసం మూడు సంవత్సరాల సమయం పడుతుందని, ఈలోపు గిరిజనులకు ఆదాయం సమకూరేందుకు అవసరమైన అంతర పంటల సాగును గుర్తించాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు.

# అక్రమ గ్రావెల్ దందా ఆపాలి



- పేసా చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న అధికార యంత్రాంగం
- ఇసుక క్వారీలో ఉపాధి కోల్పోతున్న స్థానిక ఆదివాసులు
- గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్

**నూగూర్ వెంకటాపురం మే 8(జనం సాక్షి):** ఇసుక క్వారీలకు అక్రమ గ్రావెల్ తరలిస్తున్నారని. ఇది ఏజెన్సీ చట్టాలకు విరుద్ధమని,గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అన్నారు.మండల పరిధిలోని ఆదివాసుల సమస్యల పట్ల ఆదివాసి గ్రామాల పర్యటనలో భాగంగా ఎదిర గ్రామంలో యువతతో సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో 1/70 పేసా చట్టాలని నీరుగారుస్తూ ,ప్రభుత్వ భుములలో ఉన్న మోర్రం ఇసుక ర్యాంపుకు అక్రమంగా భారీ వాహనాల ద్వారా తోలకలు జరుపుతూ,ఏజెన్సీ ప్రాంతంలో హక్కులు చట్టాలను అధికారులు కుని చేస్తున్నారని,వాటిని కాపడవాల్సిన స్థానిక తహశీల్దార్ గారు ఏమాత్రం స్పందించకుండా ఉండటం ఇది ఎంత వరకు సమంజసమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పేసా చట్టానికి అనుగుణంగానే గ్రావిల్ తవ్వకాలు జరపాలని డిమాండ్ చేశారు. అధికారులు కూడా అధికార పార్టీ నాయకుల వైపే ఏకపక్షంగా వహిస్తూ ఆదివాసి చట్టాలను నిర్వీర్యం చేసే విధంగా నడుచుకుంటున్నారని ఆయన మండిపడ్డారు.పంచాయత్స్ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్' (పెసా) నిబంధనల ప్రకారం ఈ ప్రాంతంలోని ఇసుక రీచ్‌లను గిరిజన సహకార సంఘాలకే కేటాయించాలని. ఇసుక ర్యాంపులలో బినామీ వ్యవస్థ రద్దుచేసి పూర్తిస్థాయిలో ఆదివాసులకి ఇసుక రీచ్‌ల కేటాయింపు పెసా నిబంధనలకు అనుగుణంగా జరగాలి అన్నారు.అధికార పార్టీ నేతలు, అధికారులు కలిసి ఇసుక రీచ్‌ల అస్తవ్యస్తం చేస్తూ ఆదివాసుల అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆరోపించారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ గ్రావెల్ దందా పై జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ గ్రావెల్ నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు చర్యలు తీసుకొని పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాక తప్పదని ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో చంటి,కృష్ణ ,సురేష్, పవన్,ప్రకాష్,అనిల్,తదితరులు ఉన్నారు.

# 9న సభలు, సెమినార్లు



- ఫాసిజానికి, సామ్రాజ్యవాద ధోరణులకు వ్యతిరేకంగా నిర్వహణ
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, మే 8 (జనంసాక్షి) :** ఫాసిజానికి, సామ్రాజ్యవాద ధోరణులకు వ్యతిరేకంగా మే 9న సభలు, సెమినార్ నిర్వహిస్తున్నట్టు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ తెలిపారు. 1945 మే 9న హిట్లర్ ఫాసిజాన్ని సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీల ఎర్రసైన్యం ఓడిరచిందని, ఈ సందర్భంగా దేశ వ్యాపితంగా ఫాసిజానికి, సామ్రాజ్యవాద ధోరణులకు వ్యతిరేకంగా, శ్రామికవర్గ పోరాటాలను ఉధృతం చేయాలని కోరుతూ దేశ వ్యాపితంగా సభలు, సెమినార్లు నిర్వహించాలని కేంద్ర కమిటీ పిలుపునిచ్చిందని తెలిపారు. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మే 9న సభలు, సెమినార్లను జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులు, పాలకవర్గాలు హిట్లర్ నాజీయిజాన్ని పొంచి పోషించాయని, భూగోళంలో కమ్యూనిజాన్ని లేకుండా చేస్తాడని ఆయనను ప్రోత్సహించి రష్యా, సోవియట్ యూనియన్ మీద దాడి చేయించడానికి పూనుకున్నాయని, స్టాలిన్ నాయకత్వాన కోట్లాది మంది సోవియట్ యూనియన్ ప్రజలు, సైన్యం తిరుగుబాటు చేసి ప్రాణాలర్పించారని తెలిపారు. 30 లక్షల కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రాణాలొడ్డి, ఫాసిజాన్ని ఓడిరచి జర్మనీలోని బెర్లిన్ నగరానికి హిట్లర్‌ను తరిమికొట్టి అక్కడ ఎర్రజెండా ఎగురవేసారు. అందువల్ల నేటికీ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాలను సాగించాల్సిన అవసరం ఉన్నదని, ఇటీవలనే ఏప్రిల్‌లో 91 కమ్యూనిస్టు పార్టీలు రష్యాలో సమావేశమై సామ్రాజ్యవాదం, ఫాసిజానికి వ్యతిరేకంగా భవిష్యత్‌లో పోరాటాలు ముందుకు తీసుకెళ్లడానికి నిర్ణయించాయని, కార్మిక పోరాటాలు పెరుగుతున్న నేపథ్యంలో ఫాసిస్టు ధోరణులు వస్తున్నాయని, ఆనాడు సోవియట్‌లో విప్లవం విజయవంతమైన తర్వాత దాన్ని ఓడిరచడానికి ఫాసిజాన్ని ముందుకు తీసుకొచ్చారని, మన దేశంలో కూడా ఇలాంటి ఫాసిస్టు ధోరణులకు వ్యతిరేకంగా శ్రామిక వర్గాన్ని, ప్రజలను చైతన్యం చేస్తూ, శ్రామికవర్గ పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

# తెగిపోయిన చెరువులను పునరుద్ధరించాలి

- ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్ రావు

**మహబూబాబాద్ ప్రతినిధి, మే 8 (జనం సాక్షి) :** మహబూబాబాద్ జిల్లాలో వానా కాలంలో అధిక వర్షం ప్రభావంతో తెగిన 147 చెరువులను పునరుద్ధరణ చేయాలనీ జిల్లా ఇరిగేషన్ ఉన్నతధికారులతో స్థానిక ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు సమావేశమ య్యాయి. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎండాకాలంలో సమస్త జీవరాశులకు నీరే ఆధారం కావున త్వరితగతిన తెగిపోయిన చెరువులను పునరుద్దరణ చేసి పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మాజీ కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మంగళపల్లి కన్న జేరిపోతుల వెంకన్న గౌడ్ కర్పూరపు గోపి తదితరులు పాల్గొన్నారు.



# యాదవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- తెలంగాణలోనే గ్రామ దేవతలకు ప్రాధాన్యత
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి
- మంచుప్పులో గంగాదేవి ఉత్సవాలు



**పాలకుర్తి, మే 08 (జనంసాక్షి)** యాదవుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మండలంలోని మంచుప్పుల లో యాదవుల ఆరాధ్య దైవం గంగదేవి ఉత్సవాల్లో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి గురువారం గంగదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవతలకు తెలంగాణలోని ప్రత్యేక ప్రాధాన్యత ఉందని తెలిపారు. సంస్కృతి, సాంప్రదాయాలకు కేరాఫ్ తెలంగాణ రాష్ట్రమేనని తెలిపారు. గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో పరిష్కరిస్తామని తెలిపారు. సామాజిక వర్గాల ప్రాతిపదికన ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోగు పరశురాములు, మాజీ సర్పంచ్ బొమ్మగాని కొమురయ్య, బండపెల్లి వెంకన్న, గోలి ప్రవీణ్ రెడ్డి, గడ్డం శోభ, వక్కల కుమార్, కాకర్ల యాకయ్య, కాకర్ల బాబు, మొలుగూరి యాకయ్య గౌడ్, మాదాసు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి**

మండలంలోని పలు వివాహ వేడుకలకు గురువారం హాజరైన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి, హనుమండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన వధూవరులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి సొసైటీ మాజీ చైర్మన్ వీరమనేని యాకాంతారావు, నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, మొలుగూరి యాకయ్య గౌడ్, నలమాస రమేష్ గౌడ్, డాక్టర్ యాక సోమయ్య, సంఘీ వెంకన్న, సలేంద్ర వెంకన్న, పెనుగొండ రమేష్, గడ్డం యాక సోమయ్య, ఎడవెల్లి సోమయ్య, మాదాసు హరీష్, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి ఎడిటర్ ఇంటిపై పోలీసుల దాడిని ఖండిస్తూ

# మంచిర్యాలలో నల్లబ్యాడ్జీలతో నిరసన

**మంచిర్యాల ప్రతినిధి మే 8 (జనంసాక్షి) :** సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేసిన ఏపీ పోలీసులు తీరును మంచిర్యాల జిల్లా టీయుడబ్ల్యూజే ( ఐజేయు) జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో టియూడబ్ల్యూజె(ఐజేయు) ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో ఏపీ పోలీసుల వ్యవహరించిన తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దేగ సత్యం ,ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి మాట్లాడుతూ... నిజాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళుతున్నారని కారణంగా జర్నలిస్టులను భయపెట్టి అదుపులో పెట్టుకోవాలన్న ఏకైక లక్ష్యంతో ఏపీ పోలీసులు కార్డన్ సెర్చ్‌లో భాగంగా బలవంతంగా ఇంట్లో చోరబడి తనిఖీలు చేశారని పేర్కొన్నారు. ఆ తనిఖీల్లో ఏమీ లభించలేకపోయినా కేవలం రాజకీయ కక్షపూరిత కుట్రలో భాగంగానే సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డిని ఇబ్బంది పెట్టాలన్న వ్యూహంలో భాగంగానే తనిఖీలు చేశారన్నారని ఆరోపించారు. పోలీసులను అడ్డు పెట్టుకుని జర్నలిస్టులను, ఎడిటర్లను నియంత్రించుకో వాలనుకోవటం మతిలేని చర్యగా భావిస్తున్నామనీ అన్నారు. ఏపీలో జర్నలిస్టులపై మొదలైన పోలీస్ వేధింపులను తక్షణమే ఆపకపోతే జాతీయ స్థాయిలో నిరసన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు. నిరసనలో రాష్ట్ర నాయకులు ప్రకాష్ రెడ్డి, ఐజేయు సభ్యుడు కాచం సతీష్, సాక్షి స్టాఫ్ రిపోర్టర్ ఆకుల రాజు, జర్నలిస్టులు రాజలింగు, లింగారెడ్డి, రమేష్ రెడ్డి, దేవరాజ్, శ్రీనివాస్, సాక్షి విలేఖరులు పాల్గొన్నారు.



# 20న సింగరేణి కార్మికుల సమ్మె!

- కార్మిక సంఘాలు పిలుపు



**భూపాలపల్లి, మే 8 (జనం సాక్షి):** 20వ తేదీన సింగరేణిలో కార్మికుల సమ్మె నిర్వహించనున్నట్టు టీఎన్‌యూఎస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర మల్లయ్య తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని బాతల రాజన్న భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కామెర గట్టయ్య మాట్లాడుతూ.. 11సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ పాలనల్లో దేశంలోని ప్రభుత్వ రంగ పరిశ్రమలను బొగ్గు రంగ పరిశ్రమలను సంపూర్ణంగా బహుళజాతి కంపెనీలకు గుజరాతిలైన ఆదని అంబానీలకు దేశ సంపదను గుత్తాధిపత్యంగా అప్ప చెప్పుతూ కార్మిక వర్గాన్ని రోడ్డు మీద పడేస్తున్న బిజెపి ప్రభుత్వం బొగ్గుపరిశ్రమ రక్షణ,నూతన బొగ్గు గనులు,44 కార్మిక చట్టాలను ,4,లేబర్ కోడ్ ల మార్చి కార్మిక హక్కులను కాలరాస్తూ కనీస వేతనం 26వేలు, సమాన పనికి సమాన వేతనం తదితర 17డిమాండ్ల పరిష్కారం కై సింగరేణిలో ఈనెల 20న సమ్మె చేసేందుకు సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ పరిశ్రమలరక్షణ కోసం జరుగుతున్న ఈ సమ్మెలో ప్రధానంగా సింగరేణిలో బొగ్గు బ్లాక్ లను అమ్మకానికి కేంద్ర ప్రభుత్వం. పూనుకుందని కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా కొన్ని కార్మిక సంఘాలు వ్యవహరించటం అన్యాయమైందన్నారు.లాభాలతో నడుస్తున్న సింగరేణి సంస్థలో నూతన భూగర్భ గనులకు అనుమతించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న 35,000 మంది కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు చెల్లించాలని వారి డిమాండ్ చేశారు.కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాల ను పెంచాలని, అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 26 వేల చెల్లించాలని,కార్మిక వర్గం మనుగడకు ముప్పు తెస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం రద్దు చేయాలని తదితర 17 డిమాండ్లతో 20న సింగరేణి కార్మిక సంఘాలు సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో టిఎస్ యు ఎస్ కార్మిక సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి , నీరటి రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ సమ్ము రాజన్న , రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి జనార్ధన్ , కాసర్ల ప్రసాద రెడ్డి , నామల శ్రీనివాస్ ,చంద్రశేఖర్ ,రాళ్ల బండి బాపు జయశంకర్ ఎండి సాజిత్ నరసింహారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# అంబర్‌పేటలో బంగారం షాపులో చోరీ

- ముగ్గురు అరెస్ట్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బంగారం దుకాణంలో చోరీకి పాల్పడిన ముగ్గురుని పోలీసులు అరెస్టు చేశారు. డీఐ హాఫీజ్ ఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. పాతబస్తీ మొఘల్‌పురాకు చెందిన సయ్యద్ ఆరిఫ్ ఉద్దీన్ (40), షేక్ అహ్మద్ ఉద్దీన్(45), నసీమా బేగం(40), కయాం సుల్తానా(70) కలిసి ఈ నెల 5న అంబర్‌పేట తిరుమలనగర్‌లోని భవన్ లాల్ బంగారం షాపునకు వెళ్లారు. అధిక బరువు గల బంగారు గాజులు చూపించాలని కోరారు. ఒక ట్రేలో బంగారు గాజులు చూపిస్తుండగా షాపు యజమాని దృష్టి మళ్లించి రూ. 2 లక్షల విలువగల బంగారు గాజులు దొంగతనం చేసి దానికి బదులుగా రోల్డ్ గోల్డ్ బంగారు గాజులను అక్కడ ఉంచి ఉడాయించారు. ఇది గమనించిన యజమాని అంబర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల పుటేజీలను పోలీసులు పరిశీలించారు. దొంగతనానికి పాల్పడ్డ నిందుతుల్లో ముగ్గురిని గురువారం అరెస్ట్ చేసి, చోరికి గురైన బంగారు గాజులను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

# సరస్వతీ పుష్కరాల భద్రతా ఏర్పాట్ల పరిశీలన

- పర్యటించిన ఐజి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్పీ కిరణ్ ఖరే



**కాళేశ్వరం (జనంసాక్షి) :** ఈ నెల 15 నుంచి 26 వ తేదీ వరకు 12 రోజుల పాటు కాళేశ్వరం లో జరిగే సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు మల్టీ జోన్ ఐజీ చంద్ర శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి కాళేశ్వరంలో దేవాలయ పరిసర ప్రాంతాలు, పార్కింగ్ ఏరియాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, భక్తుల క్యూ లైన్ లు, పుష్కర ఘాట్ల వద్ద భద్రతా చర్యలను ఐ జి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఐ జి మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున తెలంగాణతో పాటు, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్ నుంచి భక్తులు హాజరవుతారని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా పకడ్బంది చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అంతకు ముందు కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న ఐ జి కి దేవాలయ అధికారులు, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం, భూపాలపల్లి, డీఎస్పీలు రామ్ మోహన్ రెడ్డి, సంపత్ రావు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మహాదేవ్ పూర్ సీఐ రాం చందర్ రావు, కాళేశ్వరం ఎస్ ఐ తమాషా రెడ్డి, జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రోత్సాహం..

- అంగన్ వాడి సూపర్ వైజర్లకు స్కూటీలు..
- ఇక పగడ్బందీగా సెంటర్ల పర్యవేక్షణ..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు.. అంగన్ వాడి సెంటర్లను పగడ్బందీగా నిర్వహించేందుకు సూపర్ వైజర్లకు బుధవారం సాయంత్రం ఉచితంగా స్కూటీలను అందజేశారు.. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రోత్సాహంతో 20 మంది సూపర్ వైజర్లకు స్కూటీలు ఉచితంగా అందడంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. మొట్టమొదటిసారిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అంగన్ వాడీ సూపర్ వైజర్లు స్కూటీలపై వెళ్లి సెంటర్ల పర్యవేక్షణ చూసుకోనున్నారు..

**జయశంకర్ జిల్లాకు 20 ఎలక్ట్రిక్ స్కూటీలు..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అంగన్ వాడీ సూపర్ వైజర్ల కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవ తీసుకుని మొత్తం 20 ఎలక్ట్రికల్ స్కూటీలను తెప్పించారు. హైదరాబాద్ లోని ఈసీఐఎల్ వారి సహకారంతో వచ్చిన 20 స్కూటీలను అంగన్ వాడీ సూపర్ వైజర్లకు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాలలో ముందు వరుసలో ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుంది. ఇందులో భాగంగా ఇప్పటికే డ్వాక్రా మహిళలకు పెట్రోల్ బంకులు, అద్దె బస్సులు, క్యాంటీన్ల నిర్వహణ కోసం ప్రోత్సాహాన్ని ఇస్తూ పెద్దపీట వేస్తుంది. అయితే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కూడా తన వంతు కర్తవ్యంగా ప్రత్యేక చొరవ చూపి, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా స్థానిక అంగన్ వాడీ సూపర్ వైజర్లకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలను అందించడం అభినందనీయం.

**పగడ్బందీగా సెంటర్ల పర్యవేక్షణ..**

జిల్లాలోని అంగన్ వాడి సెంటర్లను పగడ్బందీగా పర్యవేక్షణ చేసేందుకు సూపర్ వైజర్లకు ఈ స్కూటీలు ఎంతగానో దోహదపడనున్నాయి. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో ఉచితంగా అందుకున్న స్కూటీలతో తమ ఇబ్బందులు తొలగిపోయాయని సూపర్ వైజర్లు చెబుతున్నారు. అంతకు ముందు అప్ అండ్ డౌన్ బస్సులో ప్రయాణం చేస్తూ ఇబ్బందులు పడ్డామని, ఈ క్రమంలో జిల్లాలోని అంగన్ వాడీ సూపర్ వైజర్లకు సులభతరంగా విధులు నిర్వహించడానికి ఎలక్ట్రిక్ బైకులు అందుబాటులోకి తేవడం హర్షణీయమని వాపోతున్నారు. ఇచ్చిన స్కూటీలను సద్వినియోగం చేసుకొని ఇకనుండి అంగన్ వాడి సెంటర్లను సకాలంలో పర్యవేక్షణ చేస్తూ, పగడ్బందీగా నిర్వహణ సాగేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా సూపర్ వైజర్లు చెబుతున్నారు.



ప్రకృతి కన్నెర్ర చేసినా, పాలకులు ఉదాసీనత ప్రదర్శించినా నేల తల్లిని, శ్రమను నమ్ముకొని అన్నదాతలు కుటుంబ సమేతంగా రాత్రింబవళ్లు ఆరుగాలం కష్టపడి పంట పండించి భారత జాతికి పట్టెడు అన్నం పెడుతున్నారు. నేడు పంట చేతికి వచ్చే వేళ.. అకాల వర్షాలు, వడగండ్ల బీభత్సం మూలంగా రెక్కల కష్టం కళ్ళముందే చూస్తుండగానే కొట్టుకుపోతుందని కన్నీరు మున్నీరై రోదిస్తున్నారు. ఇలా రైతుల పరిస్థితి హృదయవిదారకంగా మారడంతో వీరు దయనీయ స్థితిని అనుభవిస్తున్నారు. సాయం బాధితులకు పంపిణీ చేయక ముందే, మళ్లీ భారీగా వడగళ్లు బీభత్సం సృష్టించడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

# అకాల వర్షంతో... అన్నదాతకు నష్టం

ఇటీవల కురిసిన భారీ వర్షాలు తెలుగు రాష్ట్రాల్లో బీభత్సం సృష్టించాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులతో కురిసిన అకాల వర్షం రైతులకు తీరని నష్టాన్ని మిగుల్చింది. పలు జిల్లాల్లో పంట నష్టం వాటిల్లగా, రహదారులు, ధాన్యం కేంద్రాల వద్ద అన్నదాతలు ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. కొన్ని ప్రాంతాల్లో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లు, విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. అన్నదాతపై ప్రకృతి పగబట్టింది. గతంలో కొంత వానకు పడిపోగా, గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. అరబెట్టిన ధాన్యాన్ని వర్షానికి తడవకుండా కాపాడుకోవడానికి అన్నదాతలు ఉరుకులు పరుగులు పెట్టారు. వరితోపాటు మామిడి, మొక్క జొన్న, ఉద్యానం పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కురిసిన అకాల వర్షాలు, గాలివానతో రైతులకు నష్టం కలిగింది. ధాన్యాలు తడిసి రైతులు మార్కెట్లలో అవస్థలు ఎదుర్కొన్నారు. పలు జిల్లాల్లో గత కొన్ని రోజులుగా కురిసిన అకాల వర్షం, ఈదురుగాలు లు రైతులను నట్టేట ముంచాయి. నల్గొండ, ఖమ్మం, జనగామ, కరీంనగర్, ఆదిలాబాద్, మహబూబాబాద్, వరంగల్,హనుమకొండ జిల్లాల్లో గాలివాన కు పంటలకు నష్టం తీవ్ర వాటిల్లింది. మామిడి కాయలు రాలిపోయాయి. కల్లాలు, మార్కెట్లు, కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసింది. చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. పలుచోట్ల సుమారు రెండు గంటలకు పైగా వీచిన బలమైన గాలులకు జనం భయభ్రాంతులకు గురయ్యారు. ఇళ్లు, రైస్ మిల్లుల పైకప్పు రేకులు ఎగిరిపోగా, షెడ్లు, గోడలు కూలిపోయాయి. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లిలో అత్యధికంగా 4 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఖమ్మం జిల్లాలో పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ, ఉక్కపోతతో వాతావరణం వేడిగా ఉండగా సాయంత్రం ఒక్కసారిగా మబ్బులు కమ్ముకున్నాయి. భారీ వర్షంతో రోడ్లు మునిగిపోయాయి. పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగులు పడిపోయాయి. జిల్లాలో వైరా కొణిజర్ల, ఏన్కూరు, ముదిగొండ, ఖమ్మం రూరల్ తదితర మండలాల్లోనూ భారీగా వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిచిపోయింది. వైరాలో చెట్లు నేలకూలాయి. కురిసిన భారీ వర్షానికి ఎదులాబాద్ కొనుగోలు కేంద్రంలోని ధాన్యమంతా పక్కనే ఉన్న కాలువలోకి కొట్టుకుపోయింది. తూకమేసిన ధాన్యం బస్తాలు సైతం తడిసిపోయాయి. ఉదయం రైతులు కాలువలో నుంచి ధాన్యాన్ని తీసి ఆరబెట్టుకున్నారు. ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించేందుకు అధికారులు లారీలను ఏర్పాటు చేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఎదులాబాద్, మాధారం కేంద్రాల్లో ధాన్యం సేకరణ నత్తనడకన సాగుతోందని తెలిపారు. కాగా,కొన్ని జిల్లాల్లో బుధ,గురువారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, ములుగు, భూపాలపల్లి, పెద్దపల్లి, యాదాద్రి, జనగామ, మంచిర్యాల, ఆసిఫాబాద్, నల్గొండ, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కొన్నిచోట్ల ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని తెలిపింది. వ్యవసాయ మార్కెట్ యార్డులలో, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కురిసిన అకాల వర్షానికి ధాన్యం రాశులు తడిసి పోయాయి. తూకాలకు సిద్ధం చేసిన ధాన్యం తడిసి పోవడంతో రైతులు అల్లాడిపోయారు. సీసీ కల్లం పై పోసిన రాశుల కిందకు వర్షపు నీరు చేరడంతో ధాన్యం తడిసింది. మార్కెట్ తీసుకొచ్చిన ధాన్యాన్ని తేమ శాతం ఎక్కువగా ఉందంటూ వ్యాపారులు కొనుగోలు చేయకపోవడంతో కోపోద్రిక్తులైన రైతులు మార్కెట్ గేటును మూసివేశారు. సాయంత్రం వేళల్లో వర్షాలతో ధాన్యంలో కొంతమేర తేమ ఉందని తెలిపారు. దీంతో అధికారులు రైతులను సముదాయించి, వ్యాపారులను పిలిపించి, వారు ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నారు. మిగతా గ్రామాల రైతుల ధాన్యం తడిసిపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ధాన్యం కుప్పలు తడిసిపోవడంతో, రైతులు తమ పంటను కాపాడుకోవడానికి ప్లాస్టిక్ కవర్లు తార్పల్లి కవర్లు వంటి వాటిని ఉపయోగించి దానిని కప్పి వర్షం నుంచి కాపాడుతున్నారు. అకాల వర్షం వల్ల కల్లాల్లో ఆరపెట్టిన ధాన్యం తడిసిపోవడంతో దాన్యం నాణ్యత తగ్గి నష్టం వాటిల్లుతుంది. కొనుగోలు కేంద్రాలలో నిల్వచేసిన దాన్ని కూడా వర్షానికి తడిసి ముద్దయిపోయింది. అకాల వర్షం వల్ల రైతులు ఆరుగాలం కష్టం వృధాగా పోతుంది. దీంతో వారు ఆందోళన చెందుతున్నారు. రైతులు తమ వరి ధాన్యాన్ని కాపాడుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. తూకాలకు సిద్ధం చేసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు తల్లాడిపోయారు. ఎప్పుడు వర్షం పడుతుందో ఎప్పుడు ధాన్యం తడుస్తుందో అన్న ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. తేమశాతం చూడకుండానే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పగటిపూట ఎండ కొడుతూ రాత్రిపూట వర్షం పడుతుందని ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి రైతులు నష్టం వాటిల్లకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని రైతులు కోరుకుంటున్నారు.



డాక్టర్ మోటె చిరంజీవి
సామాజికవేత్త, విశ్లేషకులు
సెల్ : 9949194327

# కొమ్మూరి సాంబశివరావు

## తెలుగు డిటెక్టివ్ సాహిత్యంలో ఒక శిఖరం

తెలుగు సాహిత్యంలో డిటెక్టివ్ నవలా రచనకు సుస్థిరమైన స్థానాన్ని సంపాదించిన కొమ్మూరి సాంబశివరావు ఒక అసాధారణ ప్రతిభాశాలి. 1926 అక్టోబరు 26న గుంటూరు జిల్లా తెనాలిలో జన్మించిన సాంబశివ రావు, 90కి పైగా నవలలతో తెలుగు పాఠకుల మనసులను ఆకర్షించారు. ఆయన సృష్టించిన డిటెక్టివ్ యుగంధర్, అతని సహాయకుడు రాజు, పోలీసు ఇన్‌స్పెక్టర్ స్వరాజ్యరావు వంటి పాత్రలు తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచి పోయాయి. సినీ జర్నలిస్టుగా, పత్రికా సంపాదకుడిగా వృత్తిజీవితంలో సాగిన ఆయన, తన రచనల ద్వారా డిటెక్టివ్ సాహిత్యానికి కొత్త ఒరవడిని సృష్టించారు. ఈ వ్యాసం సాంబశివరావు జీవితం, రచనలు, వాటి ప్రభావం, రచనా విధానం, ఇతర రచయితలతో పోలికను సమగ్రంగా విశ్లేషిస్తుంది.





సాంబశివరావు జీవితం సాహిత్య పరంగా సంపన్నమైన కుటుంబంతో ప్రారంభమైంది. ఆయన తల్లి 'పద్మావతి' 'బళ్ళారి రాఘవ' బృందంతో కలిసి నాటకాలు వేసేవారు. ఆయన అక్క 'వరూధిని' ప్రముఖ రచయిత 'కొడవటి గంటి కుటుంబరావు' భార్య. ఆయన చెల్లెలు 'ఉషారాణి' డిల్లీలోని నేషనల్ బుక్ ట్రస్ట్ తెలుగు విభాగానికి అధ్యక్షురాలిగా పనిచేశారు. 14 ఏళ్ల వయసు నుండే కథలు రాయడం ప్రారంభించిన కొమ్మూరి సాంబశివరావు, 1957 నుండి 1980 (23) సంవత్సరాల వరకు విస్తృతంగా రచనలు చేశారు. ఆయన తండ్రి వెంకట్రామయ్య తెనాలిలో ముద్రణాలయం నడిపేవారు. ఇది ఆయనకు సాహిత్య ప్రోత్సాహాన్ని ఇచ్చింది. ఈ నేపథ్యం ఆయన రచనలకు బలమైన పునాది వేసింది.



సాంబశివరావు రచనలు తెలుగు డిటెక్టివ్ సాహిత్యంలో విప్లవాత్మక సంచలనంగా చెప్పుకోవాలి. ఆయన తొలి హారర్ నవలతో పాటు, డిటెక్టివ్ నవలల ద్వారా పాఠకులను ఉర్రూతలూగించారు. ఆయన సృష్టించిన డిటెక్టివ్ యుగంధర్ పాత్ర తెలుగు పాఠకులకు షెర్లాక్ హోమ్స్ లాంటి ఆకర్షణీయమైన పాత్రగా మారింది. యుగంధర్ చురుకైన మేధస్సు, తార్కిక విశ్లేషణ, గౌరవప్రదమైన వ్యక్తిత్వం కలిగిన డిటెక్టివ్‌గా రూపొందించబడ్డాడు. అతని సహాయకుడు రాజు, యుగంధర్ తెలివికి పరిపూరకంగా, సామాన్యుడి దృక్పథాన్ని ప్రతిబింబిస్తాడు. పోలీసు అధికారి స్వరాజ్యరావు న్యాయపరమైన కోణాన్ని జోడిస్తాడు. ఈ పాత్రల సమ్మేళనం ఆయన నవలలకు బహుముఖ ఆకర్షణను తెచ్చిపెట్టింది.

ఆయన రచనా విధానం ఆంగ్ల రచయిత ఎడ్గర్ వాలేస్ నుండి స్ఫూర్తి పొందినట్టు తెలుస్తుంది. వాలేస్ రచనల్లోని ఉత్కంఠత, గాఢత, కథాగమనం సాంబశివరావు నవలల్లో కూడా స్పష్టంగా కనిపిస్తాయి. అయితే, ఆయన తన రచనలను తెలుగు సంస్కృతితో, సమాజంతో మమేకం చేశారు. స్థానిక సందర్భాలు, భాషా సౌందర్యం, సామాజిక సమస్యలను తన కథల్లో నైపుణ్యంగా చొప్పించారు. ఆయన నవలలు సరళమైన భాషలో, వేగవంతమైన కథనంతో, పాఠకుడిని చివరి పేజీ వరకు ఉత్కంఠగా ఉంచుతాయి. సాంబశివరావు కథల్లోని రహస్యాలు, తార్కిక విశ్లేషణలు, ఊహించని మలుపులు పాఠకులను ఆకర్షించాయి.

సాంబశివరావు రచనలు ఆనాటి యువతీ యువకులపై గాఢమైన ప్రభావం చూపాయి. ఆయన నవలలు కేవలం వినోదాత్మకమైనవి మాత్రమే కాక, తార్కిక ఆలోచన, సమస్యా పరిష్కార నైపుణ్యా లను ప్రోత్సహించాయి. యుగంధర్ పాత్ర యువతకు ఒక ఆదర్శంగా నిలిచింది. ఆయన నవలలు చదివిన యువకులు డిటెక్టివ్‌లుగా మారాలని కలలు కన్నారు. భారత మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు సాంబశివరావు రచనలకు అభిమానిగా ఉండటం ఆయన ప్రభావానికి నిదర్శనం. అలాగే, ప్రముఖ రచయిత మల్లాది వెంకటకృష్ణమూర్తి సాంబశివరావు నుండి స్ఫూర్తి పొందానని చెప్పుకున్నారు. ఆయన రచనలు తెలుగు డిటెక్టివ్ సాహిత్యానికి ఒక దిశానిర్దేశం చేశాయి. ఇతర రచయితలకు కొత్త మార్గాలను చూపించి స్ఫూర్తి నిచ్చాయి.

ఇతర దేశ, విదేశీ డిటెక్టివ్ రచయితలతో సాంబశివరావును పోల్చినప్పుడు, ఆయన రచనల్లో స్థానికతకు ఇచ్చిన ప్రాధాన్యత ప్రత్యేకంగా కనిపిస్తుంది. షెర్లాక్ హోమ్స్ సృష్టికర్త "ఆర్థర్ కానన్ డాయిల్ " రచనల్లో లండన్ నగరం, బ్రిటిష్ సంస్కృతి ఎలా ప్రతిబింబిస్తాయో, అలాగే సాంబశివరావు తన నవలల్లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ, పట్టణ నేపథ్యాలను చిత్రీకరించారు. "ఎడ్గర్ వాలేస్" రచనల్లోని ఉత్కంఠ, గాఢత సాంబశివరావు నవలల్లో కూడా స్పష్టంగా కనిపిస్తుంది. కానీ, ఆయన తెలుగు సామాజిక స్థితిగతులను జోడించడం ద్వారా వాటిని ప్రత్యేకంగా మలిచారు. అగాథా క్రిస్టీ రచనల్లోని సూక్ష్మమైన కథనం, పాత్రల మనస్తత్వ చిత్రణ సాంబశివరావు నవలల్లో కూడా కొంతవరకు కనిపిస్తాయి. అయితే ఆయన రచనలు ఎక్కువగా ఉత్కంఠతో కూడిన, వేగవంతమైన కథాగమనంపై ఆధారపడతాయి. ఈ పోలికలో సాంబశివరావు ప్రత్యేకత ఏమిటంటే, విదేశీ డిటెక్టివ్ సాహిత్య శైలిని తీసుకొని, దానిని తెలుగు సాహిత్యానికి అనుగుణంగా మలిచినట్లు కనిపిస్తుంది.

సాంబశివరావు రచనలు తెలుగు సాహిత్యంలో ఒక సువర్ణ యుగాన్ని సృష్టించాయి. ఆయన నవలలు యువతలో తార్కిక ఆలోచనను ప్రోత్సహించడమే కాక, డిటెక్టివ్ సాహిత్యాన్ని ఒక ప్రజాదరణ పొందిన శైలిగా మార్చాయి. ఆయన సృష్టించిన పాత్రలు, కథలు ఈ రోజుకు కూడా పాఠకులను ఆకర్షిస్తున్నాయి. ఇతర రచయితలకు స్ఫూర్తిగా నిలిచిన సాంబశివరావు, తెలుగు డిటెక్టివ్ సాహిత్యంలో ఒక శిఖరంగా నిలుస్తారు. ఆయన రచనలు కాలాతీతమైనవి, ఈ రోజు కూడా ఆయన నవలలు చదివిన పాఠకుడు అదే ఉత్కంఠత, ఆనందాన్ని అనుభవిస్తాడు.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.



ఏఐ అంటే కేవలం యంత్రాలు పని చేయడమే కాదు.. అవి మానవబుద్ధిని అనుకరిస్తూ, నేర్చుకుంటూ, సమస్యలను పరిష్కరిస్తూ పనిచేస్తాయి. ఎలాన్ ట్యూరింగ్ నమూనాలో మానవులతో సమానంగా మాట్లాడగల చాట్‌బాట్లు, సమర్థంగా లక్ష్యాలను చేరుకునే రేషనల్ ఏజెంట్లు మొదలైనవి అన్నీ (ఏఐ) పరిమితులను విస్తరించాయి. కానీ ఈ శక్తి అనేక సవాళ్లను కూడా తీసుకొచ్చింది. ఓపెన్ ఏఐ స్ 03, గూగుల్ జెమిని - 2.5 వంటి తాజా మోడల్స్ నూతన దిశగా దూసుకు పోతున్నాయి.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ని అర్థం చేసుకునే సామర్థ్యం

## నూతన సమాజానికి అవసరం

"ఏఐ(AI) ని పిలవడం అంటే పిశాచాన్ని పిలిచినట్టే" అని ఎలాన్ మస్క్ అన్నప్పుడు, అతని హెచ్చరిక మన భవిష్యత్తుపై ఒక గంభీరమైన ప్రభావాన్ని చూపింది. కానీ ఈ హెచ్చరికలను లక్ష్య పెట్టకుండా (ఏఐ) అనే శక్తి ఇప్పటికీ మానవాళిని ఆకర్షిస్తూ ముందుకు దూసుకు పోతుంది. మన ఫోన్‌లోని వాయిస్ అసిస్టెంట్ల నుంచి, డ్రైవర్ లేకుండా నడిచే కార్ల వరకూ, ఈ (ఏఐ) సైన్స్ ఫిక్షన్ కాదని స్పష్టమైంది. గూగుల్, ఫేస్‌బుక్ వంటి "డేటా ఆధారిత" దిగ్గజ సంస్థలు ఈ రంగలో మరింత వేగంగా దూసుకుపోతున్నాయి. ఈ వేగవంతమైన మార్పును అర్థం చేసుకోవటానికి మనం కొత్త రకమైన అక్షరాస్యతను, అంటే "ఏఐ లిటరసీ"ని మన పాఠశాలల్లో, ఉన్నంత విద్యా సంస్థల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఏర్పడింది.

***వెబ్‌లో తాము శోధించి, కోడ్ రాసి, గ్రాఫ్‌లు రూపొందించి, వివిధ మాధ్యమాలను కలిపి మంచి ఫలితాలను ఇస్తున్నాయి. ఈ వాస్తవంలో, "పైన చెప్పిన ఈ జవాబు నిజమా?" అన్న సందేహం "ఈ సమాచారం ఎలా బయటకు పొక్కింది?" అన్న ప్రశ్నగా మారింది.***

ఇలాంటి పరిస్థితుల్లో (ఏఐ) లిటరసీ మనకు అత్యవసరం. ఇది కేవలం టెక్నాలజీ ఉపయోగించడమే కాదు. దాని వెనుకనున్న విధానాలనుకూగా అర్థం చేసుకోవడం. వాటి పరిమితులను గుర్తించడం కూడా అవసరమే. కనుక, (ఏఐ) సామాజిక ప్రభావాలను, మానవ హక్కులపై దాని ప్రభావాన్ని విశ్లేషించ గలగడం కూడా ముఖ్యమే. వ్యక్తి గత డేటా భద్రత, సమాచారం వాస్తవికత, నైతికతుఇవి అన్నీ ఈ అక్షరాస్యతలో ఇమిడి ఉన్న భాగాలే.

ఇప్పుడు ప్రపంచం మొత్తం ఈ (ఏఐ) చుట్టూ తిరిగుతోంది. ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్, అమెరికా, చైనా మొదలైన అభివృద్ధి చెందిన దేశాలన్నీ తమ జాతీయ విద్యా విధానంలో ఈ (ఏఐ) నైపుణ్యాలను తమ విద్యార్థులకు నేర్పించే పనిలో పడ్డారు. భవిష్యత్ విద్యా వ్యూహాల్లో విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నాయి.( యునెస్కో),(ఐ.ఎఫ్. ఎల్.ఏ.) వంటి సంస్థలు కూడా ఈ (ఏఐ) ని అర్థం చేసుకునే సామర్థ్యాలను తమ దేశ ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలని ప్రణాళికలు వేస్తున్నాయి. మూడవ ప్రపంచ దేశాలు ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా వంటి దేశాలు కూడా ఈ మార్గాలను వేగంగా అనుసరించే పనిలో నిమగ్నమై ఉన్నారు.

ఈ కార్యక్రమాలలో లైబ్రరీలు కీలక పాత్ర పోషిస్తాయి. డేటా నిర్వాహణలో, సమాచార సేకరణా పరిజ్ఞానంలో నిపుణులైన లైబ్రేరియన్లు సామాజికంగా బాధ్యతగల (ఏఐ) వినియోగాన్ని ప్రోత్సహించడంలో మార్గనిర్దేశకులవుతారు. ఫేక్ న్యూస్ ను నివారించటం, "ఆల్గోరిథమిక్ బైయాస్" వంటి సమస్యలను ప్రజలకు వివరించి, వారికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించటంలో గ్రంథాలయాలు సమర్థవంతంగా ఉపయోగ పడతాయి. ఇప్పుడు (ఏఐ) మానవునికి నమ్మదగిన సహచరిగా మారుతోంది. ఇది సాధారణ పరికరంగా కాకుండా, సమాచారాన్ని విశ్లేషించి, దాని ఆధారంగా చర్యలు తీసుకునే శక్తిగా రూపాంతరం చెందుతోంది. ఇలాంటి శక్తిని సమర్థవంతంగా, నైతికంగా ఉపయోగించాలంటే, మేము ఏఐ లిటరసీని కొత్త తరానికి మూలాధారంగా అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడు మాత్రమే మనం ఈ శక్తిని శాపంగా కాక, శ్రేయస్కర మార్గంగా మార్చగలుగుతాం. ఇప్పుడు (ఏఐ)ని ఉపయోగించని రంగం అంటూ ఏదీ లేదు. విద్యా, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, క్రీడలు, సంగీతం, వినోదం, రావాణా, ఆటోమొబైల్, యుద్ధరంగం ఇలా (ఏఐ) అత్యంత వేగంగా విస్తరిస్తోంది. (ఏఐ) వాడకం గురించి తెలియని వారు అనాగరిక జనాభా లో చేరిపోతారు.



డా. రాధికా రాణి,
అసిస్టెంట్ ప్రొఫెసర్, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్,
కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్. 8074317172


# ప్రతిరోజు ఒక యుద్ధమే...

మూడో ప్రపంచ యుద్ధం కోసం ఏం ఎదురు చూస్తాం ప్రతిరోజు ఒక యుద్ధమే.. బ్రతుకు జీవితం కొనసాగించడానికి మనిషికి ప్రతిరోజు అనేక యుద్ధాలను ఎదుర్కోవాల్సి వస్తుంది, నిరుద్యోగులు ఉద్యోగాల కోసం యుద్ధం చేస్తున్నారు. ఒక రైతు తన పంటను బతికించుకోవడానికి యుద్ధం చేస్తున్నాడు. ఆకలితో అలమటించే వారు అన్నం కోసం యుద్ధం చేస్తున్నారు. మరోపక్క ప్రకృతి వైపరీత్యాలతో అలమటిస్తున్న కొందరు.. ఉక్రెయిన్ రష్యా యుద్ధం, ఇజ్రాయిల్ గాజా మీద చేస్తున్న జరుగుతున్న మారణ హోమం. మణిపూర్ లో జరుగుతున్న అగహిత్యాలు. యూపీలో జరుగుతున్న బుల్డోజర్ దాడులు. మొన్న పాకిస్తాన్ తీవ్రవాదుల మీద ప్రతీకారంగా మన సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది మన సైన్యం మన కోసం ప్రతి రోజు కాపలా కాస్తూ బోర్డర్లలో మనల్ని సంరక్షిస్తూ మరి ఏ కొత్త దాడులు మన మీద కాకుండా అలర్ట్ గా మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నాయి, మనిషన్న వాడికి బ్రతకడమే ఒక పెద్ద యుద్ధం.. అనారోగ్యంతో బాధపడుతున్న వాళ్లు వారి ఆరోగ్యాన్ని చక్కదిద్దుకోవడం కోసం యుద్ధం చేస్తున్నారు, తినడానికి తిండి లేని వారు ఆకలి కోసం వాళ్లు పడే పాట్లు వారికే తెలుసు, నిరుద్యోగులు పెద్ద పెద్ద చదువులు చదివి ఉద్యోగం దొరకక పడే కష్టాలు ఒక యుద్ధమే, మనిషికి ఎన్ని సమస్యలు ఉన్నాగాని పక్క వాడి కష్టాన్ని తెలుసుకోకుండా అనవసరంగా పడే యుద్ధాలు కూడా ఉన్నాయి కులాల మీద మతాల మీద జాతుల మీద పడే యుద్ధాలు కూడా ఉన్నాయి... మన ముందున్న కాలాన్ని మనం ఎంత అద్భుతంగా తీర్చిదిద్దగలనో చూసుకోవాలి తప్పితే దానిని జీవించడానికి ఒక నరకంలో తయారు చేయకూడదు... ఆప్యాయత అనురాగాలను పంచుకుంటూ తిరగాలి మంచి పబ్లిక్ రిలేషన్స్ ఫ్యామిలీ రిలేషన్స్ ఉంటే మనిషి ఆనందంగా ఉంటాడు. పెద్ద పెద్ద యుద్ధాలను వార్లను మనం ఆపలేము కావచ్చు కానీ మన చుట్టుపక్కన జరిగే చిన్న చిన్న గొడవలను చిన్నచిన్న విభేదాలను మాత్రం మనం ఆపొచ్చు. మన రాజకీయ నేతలు కూడా పరస్పర విభేదాలను తొలగించుకొని మన దేశం, మన రాష్ట్రం ఎలా బాగుపడుతుందా అని ఒక్క దగ్గర కూర్చుని చర్చించి దానికోసం మనం ఏం చేయగలం అని మాట్లాడుకోవాలి తప్పితే పరస్పర విమర్శలు మానాలి.. అకాల వర్షాలతో వడగళ్ల వల్ల కలిగే నష్టాలతో రైతులు ఒకపక్క బాధపడుతుంటే మరోపక్క అత్యవసర వస్తువుల మీద పన్నులు పెరిగిపోతున్నాయి... ధనవంతులు మరింత ధనవంతులుగా ఎదిగిపోతున్నారు బీదవాడు మరింత బీదవాడు అయిపోతున్నాడు మధ్యలో మిగిలిన మిడిల్ క్లాస్ పన్నుల భారాలను భరించలేక పోతుంది ఒకపక్క పిల్లలు స్కూల్ ఫీజులు లక్షల్లో పెరిగిపోతున్నాయి.. ఏదైనా రాష్ట్రం లేదా దేశం బాగుపడాలంటే అందులో ముఖ్యమైనవి చదువు మరియు వైద్యం, అందరికీ అందుబాటులో నాణ్యమైన వైద్య సదుపాయాలు ఒక గవర్నమెంట్ అందించగలిగిందంటే దానికి మించింది ఇంకా ఏం లేదు.. నాణ్యమైన విద్య అందరి హక్కు బీదవాడి నుండి ధనవంతుల దాకా ఒకే రకమైన విద్యాబోధన ఉండాలి , గత ప్రభుత్వం పెట్టిన గురుకులాలు, మోడల్ స్కూల్స్, బస్తీ దవాఖానాలు, కంటి వెలుగు కార్యక్రమం ఇటువంటి వాటిని నేటి ప్రభుత్వం ఆదర్శంగా తీసుకొని వాటిని మరింతగా డెవలప్ చేయాలి, మంచి ఆరోగ్యం ఉంటే మనిషి మంచిగా పని చేయగలుగుతాడు అలాగే విద్య కూడా అందరి హక్కు అందరి అవసరం, ఈ రెండిటిని ఒక గవర్నమెంట్ అందించగలిగిందంటే ఆ రాష్ట్రాన్ని డెవలప్మెంట్ నుండి ఎవరు ఆపలేరు.. ప్రతిరోజు మనిషి తనతో తాను పడే యుద్ధం నుండి గెలవడానికి ఈ రెండు అవసరం, ఒకరిని ఒకరం ఆదర్శంగా తీసుకుని జీవితం గడపడంలో తప్పులేదు, ఒక మంచి ఆలోచనని ఆదరించడంలో కూడా తప్పులేదు... విమర్శలు చేసుకోవడం కన్నా ఒకరిని ఒకరు ఆదర్శంగా తీసుకొని మన ప్రజల కోసం మనం ఏం మంచి చేయగలం అని ఏ రోజైతే ప్రభుత్వాలు ఇంకా విపక్షాలు కలిసి పని చేస్తాయో అప్పుడు ఈ చిన్న చిన్న యుద్ధాలనైతే అవలీలగా గెలవచ్చు... ప్రతి బాటలోను మనిషికి మనిషి అవసరం, మీ యుద్ధం మీరు గెలవడానికి మీ తోడు మీ జీవిత భాగస్వామి కావచ్చు మీ పిల్లలు కావచ్చు లేదా మీ స్నేహితులు కావచ్చు లేదా మీ అన్నదమ్ములు అక్క చెల్లెలు కావచ్చు, మానవత్వంతో నిండిన జీవితాన్ని గడుపుదాం ప్రతి యుద్ధాన్ని చేయిద్దాం.. జిందగీ హర్ కదం ఏక్ నయి జంగ్ హై... జీత్ జాయేంగే హమ్ తు అగర్ సంఘ హై.....



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

# తెలంగాణ దివాలా తీసిందా?



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి తెలంగాణ రాష్ట్ర పరువు తీశారు. అప్పుల కోసం వెళ్తే ఎవడూ నమ్మటం లేదని.. కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వటం లేదని చెప్పారు. నిజానికి తెలంగాణ రాష్ట్రం దేశంలోని చాలా రాష్ట్రాలకంటే ఆర్థికంగా బలం గా ఉన్నది. వ్యాపారపరంగా, తలసరి ఆదాయం పరంగా, వ్యవసాయ అభివృద్ధి పరంగా చాలా పెద్ద రాష్ట్రాలకంటే మెరుగ్గా ఉన్నది. రాష్ట్రానికి దాదాపు రూ.8 లక్షల కోట్ల అప్పు ఉందని చెబుతున్నారు. గత ఏప్రిల్ నెలలో రాష్ట్రంలో జీఎస్టీ రూ.6,983 కోట్లు వసూలైందని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ప్రకటించింది. అంటే వ్యాపారాలు మంచిగా సాగుతున్నట్టే. అదే సమయంలో ఏపీలో సుమారు రూ.4,686 వేల కోట్లే వసూలైంది. 2025-26 బడ్జెట్‌లో ఏపీ ప్రతిపాదించిన పనులన్నీ పూర్తి చేయాలంటే.. ప్రస్తుతం ఉన్న అప్పులను కలుపుకొంటే మొత్తం రూ.11.2 లక్షల కోట్ల (ది వైర్ సౌజన్యం)కు చేరుకుంటుందని అంచనా. అయినా, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనాడూ నా రాష్ట్రం దివాలా తీసింది.. ఎక్కడా అప్పు పుడుతలేదు అని చెప్పలేదు. మొన్ననే ప్రధాని రాష్ట్రానికి పిలిచి రెండోసారి రాజధాని అమరావతికి పునాదులేయించి రూ.50 వేల కోట్ల సాయం చేస్తామని ప్రధాని నోట అనిపించారు. మరి అన్నిరంగాల్లో ఏపీకంటే ముందున్న తెలంగాణకు అప్పు ఎందుకు పుడుతలేదు? అసలు అప్పు చేయాల్సిన అవసరమేంటి?

### ఆదాయం పెంచారా?

ఒక పార్టీకి నమ్మి ప్రజలు ఓట్లేశారంటే.. దానర్థం మాకు మంచి చేస్తారని ప్రజలు నమ్మటమే. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో 'అంతకు మించి' అన్నట్లుగా నోటికి ఎంతొస్తే అంత హామీలిచ్చారు కాంగ్రెస్ నేతలు.. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిక్లరేషన్ల పేరిటి అంతులేని హామీలిచ్చారు. మరి వాటిని అమలుచేయటానికి సరిపడా ఆదాయ వనరులు రాష్ట్రానికి ఉన్నాయా? లేవా అని ఆలోచించారా? లెక్కలేశారా? ఏ లెక్కా లేకుండా హామీలెలా ఇచ్చా రు? అధికారంలోకి వస్తే హామీలు అమలుచేయాల్సి ఉంటుందని తెలియదా? వచ్చిన తర్వాత ఎగ్గొట్టొచ్చులే అనుకున్నారా? సరే ఈ విషయం పక్కన పెడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు పూర్తయింది కదా.. ఈ కాలంలో రాష్ట్ర ఆదాయం ఎంత పెంచారు? హామీలు అమలుచేయాలంటే ఆదాయం పెంచాలన్న కనీస ఆలోచనైనా చేశారా? రాష్ట్రానికి నెలకు దాదాపు రూ.18, 500 కోట్ల ఆదాయం వస్తుందని సీఎం చెబుతున్నారు. అందులో గత ప్రభుత్వం సృష్టించిన ఆదాయమెంత? ఇప్పటి ప్రభుత్వం సృష్టించిన ఆదాయం ఎంత? 2024 ఫిబ్రవరిలో రాష్ట్ర మొత్తం పన్నుల ఆదాయం దాదాపు రూ.14 వేల కోట్లు. అంటే అది బీఆర్ఎస్ ప్రభుత్వం సృష్టించిన ఆదాయమే. ఎందుకంటే అప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలే అయింది కాబట్టి. ఆ తర్వాత ఏడాది కాలంలో అది రూ.18 వేల కోట్లకు పెరిగింది. వ్యాపార వృద్ధి, ద్రవ్యోల్బణం వంటి కారణాల వల్ల ఇది సాధ్యమైందే తప్ప.. ఆదాయ వృద్ధికి ఇప్పటి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమీ లేవు. ఉంటే సీఎం చెప్పుకునేవారే. అంటే అప్పు తేకుండా ప్రభుత్వాన్ని నడిపే పరిస్థితి లేదని చెబుతున్నారా? ఇలా ఎంతకాలం అప్పులు చేస్తూ పోతారు?

### మాటల్లో మర్యాద ఉండొద్దా?

సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికీ చిల్లర రాజకీయ నాయకుడిగానే మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి స్థాయి మాటలు ఆయన నోటివెంట రావటమే లేదు. నాలుగు కోట్ల మందికి తాను నాయకుడిని అన్న ఆలోచన ఇంకా ఆయనకు వచ్చినట్లు లేదు. ఎవరు అవునన్నా కాదన్నా.. ప్రజలు ఎన్నుకున్నారు కాబట్టి రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలందరికీ ముఖ్యమంత్రే.. కేసీఆర్‌కు, కేటీఆర్‌కు కూడా రేవంత్‌రెడ్డే ముఖ్యమంత్రి. మరి అలాంటి స్థాయిలో ఉండి నోరు తెరిస్తే బూతులు మాట్లాడితే ఎవరు లెక్క చేస్తారు? ఎవరు మర్యాద ఇస్తారు? ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు కాబట్టి.. తమ ఆకాంక్షలు నెరవేరకుంటే పాలకులను తిడతారు. అలా అని పాలకులు కూడా అదే పని చేస్తారా? ప్రజలకు నచ్చజెప్పాలి. ఒప్పించాలి. ఉద్యోగులు తమకు న్యాయంగా రావాల్సిన బెనిఫిట్స్ ఇవ్వాలని కోరితే.. పైసలేదున్నయ్..? అప్పు పుడుతలేదు... నన్ను కోసినా ఏమీ ఇవ్వలేను అంటే.. ఏం అర్థం చేసుకోవాలి? పాలన నాకు చేతనైతలేదు అని చెప్పటమా? అలా అయితే ఆ పదవిలో ఎందుకు? వేరొకరికి ఇవ్వండి?

### రాష్ట్రానికి ముఖచిత్రంగా మారగలరా?

పాలకుడి పేరు చెప్పగానే ఆ ప్రాంతం పేరు గుర్తుకు రావాలి. ఏపీ అంటే చంద్రబాబు, తెలంగాణ అంటే కేసీఆర్, ఒడిశా అంటే నవీన్ పట్నాయక్, గుజరాత్ అంటే మోడీ, యూపీ అంటే ఆదిత్యనాథ్, బెంగాల్ అంటే మమత స్ఫురణకు వస్తారు. మరి రేవంత్‌రెడ్డి అంటే ఏం గుర్తుకొస్తుంది. తెలంగాణకు రేవంత్ ముఖచిత్రంగా మారగలరా? కనీసం ఆ వైపునకు ప్రయత్నమైనా చేస్తున్నారా? నిత్యం బూతులు తిట్టే మిమ్మల్ని ఏ విషయంలో ఆదర్శంగా తీసుకోవాలి? మీ పేరు చెబితే తెలంగాణ గుర్తుకొస్తేనే ఎక్కడికెళ్లినా మీకు గౌరవం దక్కుతుంది. కొందరు వ్యక్తుల వల్ల ప్రాంతానికి పేరు వస్తే.. కొన్ని ప్రాంతాల వల్ల నాయకుడికి పేరు వస్తుంది. మీకు గొప్ప పేరు లేదు. తెలంగాణ గొప్పతనాన్ని వాడుకొని మంచి పేరు తెచ్చుకోవాలన్న ఆలోచన కూడా చేయటం లేదు.



- వేణు బెక్కం,
సీనియర్ జర్నలిస్ట్

# కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలి

**మెదక్ జిల్లా బ్యూరో, మే 8 (జనం సాక్షి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అధ్యక్షతన కలెక్టరేట్ లో నిర్వహించడం జరిగింది. ఈ దిశ సమావేశానికి పార్లమెంటు సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, ఎఫ్సి ఎం డైరెక్టర్ సురేష్ బాబు తో కలిసి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యా, వైద్యం, వ్యవసాయం పరిశ్రమలు, పౌరసరఫరాల, ప్లానింగ్, సంక్షేమ, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే ,గ్రామీణ అభివృద్ధి, శాఖల అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలు క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలపై సుదీర్ఘంగా ఎం.పీ సమీక్షించారు. ముందుగా గత దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై అధికారులను ప్రశ్నలు సమాధానాలు రూపంలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు అందజేయడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ప్రతి పథకానికి సంబంధించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజలలో అవగాహన పెంపొందించి పథకాలు అందేలా చూడాలన్నారు. విద్యాశాఖ ద్వారా ప్రభుత్వ బాలికల పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి, ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా సబ్ సెంటర్స్ 20 లక్షల వ్యయంతో నిర్మించి తలపెట్టిన టెండర్ దశలో ఉన్న వాటికి



20 లక్షల వ్యయం సరిపోవటం లేదని అదనపు నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. మెదక్ మెడికల్ కాలేజీ కి ఫ్యాకల్టీ.. ఇన్ఫ్రాస్ట్రక్చర్, లప్రో స్కోపీ కావాలని ఈ సమావేశంలో మెడికల్ సూపర్డెంట్ ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. నర్సాపూర్ గుమ్మడిదల 4 లైన్ల రోడ్ 2025.26 లో శాంక్షన్ అవుతుందని తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోలు, సన్నవర్ కొనుగోలు మార్కెటింగ్, సంబంధిత విషయాలు, వడ్ల కొనుగోలు నిర్వహణ రైతుల ఎకౌంట్లో 48 గంటల్లో డబ్బులు జమ విషయాలు వ్యవసాయ, మార్కెటింగ్ అధికారుల ద్వారా ఆరా తీశారు. జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా ఆర్గానిక్ ఫామింగ్, వ్యవసాయ పనిముట్లు పై రైతులు మొగ్గు చూపేలా అవగాహన సదస్సుల ద్వారా విస్తృత ప్రచార కల్పించాలని ఎంపీ ఆదేశించారు. మార్కెటింగ్ కమిటీలు, నాబార్డ్ గోదాము వివరాలపై సుదీర్ఘ వివరణ ఇవ్వాలని అన్నారు. జిల్లా పౌరసరఫరాల శాఖ ద్వారా రేషన్ కార్డుల వివరాలు రేషన్ కార్డు లబ్ధిదారులకు పారదర్శకంగా సన్న బియ్యం సరఫరా, రైస్ మిల్లులో తనిఖీ వివరాలు పిడిఎస్ బియ్యం అమ్ముకున్న విషయంలో కేసు నమోదు మిల్లులను సీజ్ చేయడం సంబంధిత విషయాలను సుదీర్ఘంగా చర్చించారు.

### ప్రధానమంత్రి సిరీస్ పథకం అమలు

మంజూరైన నిధులు ,లైబ్రరీ, పిల్లలకు విజ్ఞాన విహారయాత్రలు వెచ్చించిన అంశాలను వాటిపై చర్చించారు. జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా పీఎం విశ్వకర్మ పథకం సమర్థవంతంగా అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. నేషనల్ హైవే ద్వారా చేపట్టిన మెదక్ సిద్దిపేట రోడ్డు, స్టేజ్ వన్ ఫారెస్ట్ క్లియరెన్స్ విషయంలో నేషనల్ హైవే, ఫారెస్ట్ అధికారుల సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గుమ్మడిదలహ నర్సాపూర్ మెదక్ నేషనల్ హైవే 765 డి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను జిల్లాలో అంగన్వాడి సెంటర్స్ ద్వారా చిన్న పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని బాల్య వివాహాలను నిర్మూలించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.

### జిల్లాలో మున్సిపాలిటీల పనితీరు

శానిటేషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం తదితర విషయాలపై సమావేశాల ద్వారా చర్చించుకుని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై అధికారులతో సమావేశాలు నిర్వహించుకుని కేంద్ర అభివృద్ధి పథకాల కార్యక్రమాల పురోగతిపై చర్యలు తీసుకుంటామన్నారు. 10వ తరగతి లో మంచి రిజల్ట్ వచ్చిందని, బాల్యవివాహాలను, డ్రాప్ అవుట్లను అరికట్టేందుకు పదవ తరగతి పాస్ అయిన పిల్లలను ఇంటర్మీడియట్లో జాయిన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రాజప్రసాదం పునరుద్ధరణపై ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ



**వనపర్తి బ్యూరో, మే 8 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా ప్రాశస్త్యాన్ని చాటిచెప్పే రాజప్రసాదా (రాజా గారి బంగ్లా పాలిటెక్నిక్ కళాశాల) పునరుద్ధరణకు వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం ముంబై కి చెందిన ఆర్కిటెక్ సరయు మోరే వనపర్తి రాజప్రసాదాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణానికి వచ్చిన ఆర్కిటెక్ సరయు మోరే కి వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, పుష్పగుచ్చం శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం వారు రాజప్రసాదాన్ని సందర్శించి పరిశీలించారు. చరిత్రకు ఆనవాళ్ళుగా ఉండే ఇలాంటి కట్టడాలను కాపాడుకోవడం ఎంతో అవసరం అని ఈ రాజప్రసాదా పునరుద్ధరణకు కావలసిన పూర్తిస్థాయి నమూనాను త్వరలోనే తయారుచేసి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి సమర్పించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొంబాయి మన్యంకొండ, చుక్క రాజు, వసీం, ఫాషా, రఘు యాదవ్, యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి వియత్నాం రాజధాని హనోయ్‌కు విమాన సర్వీస్ ప్రారంభం



**శంషాబాద్, మే 8 (జనంసాక్షి) :** జీఎంఆర్ శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ (జీహెచ్ఐఏఎల్) ఈ సేవలను శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వియత్నాం రాజధాని హనోయ్ కు విమాన సర్వీసులను గురువారం ప్రారంభించిన జిఎంఆర్ సంస్థ. వియత్నాం ఎయిర్లైన్స్ 7 మే 2025 నుంచి ఈ నూతన సేవలను అందిస్తోంది. హనోయ్‌లోని నోయ్ బాయ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బయలుదేరే విమానం (విఎన్ 984) ప్రతి ఆదివారం, బుధవారం, శుక్రవారం రాత్రి 11:45 గంటలకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరుతుంది. ఈ విమానం హనోయ్ స్థానిక సమయానికి పొద్దున్నే 5:25 గంటలకు చేరుకుంటుంది. తిరిగి హనోయ్ నుంచి బయలుదేరే విమానం (విఎన్ 985) అక్కడి సమయానికి సాయంత్రం 7:15 గంటలకు బయలుదేరి, రాత్రి 10:15కి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకుంటుందని జిఎంఆర్ సంస్థ తెలిపింది.

## మదర్సా నుండి బాలుడు అదృశ్యం



**శేరిలింగంపల్లి, మే 8 (జనం సాక్షి) :** మదర్సా నుండి ఓ బాలుడు అనుమానాస్పదంగా అదృశ్యమైన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మియాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఒ వెల్లడించిన వివరాల ప్రకారం... శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి ఓల్డ్ హాఫీజ్పేట్ సాయి నగర్ కాలనీలో నివాసముండే అష్రాఫ్ దినసరి కూలిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతని కుమారుడైన అసద్ అహ్మద్(11) మదీనాగూడ లోని గుల్జర్ ఈ మదిన్ అనే మదర్సాలో ఉంటూ చదువుకుంటున్నాడు. కాగా ఈనెల 7వ తేదీన మధ్యాహ్నం 2 గంటల సమయంలో మదర్సా నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో సమాచారం అందుకున్న అష్రాఫ్ తెలిసిన వారి వద్ద, మదర్సా చుట్టూ పరిసర ప్రాంతాలలో వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో మియాపూర్ పోలీస్ స్టేషన్కు వెళ్లి తన కుమారుడు అన్నమానాస్పదంగా అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేశాడు. కాగా అసద్ అహ్మదృత్తో 4.5 అడుగులు, కోల ముఖం చామన ఛాయ రంగును కలిగి ఉంటాడని. మదర్ సన్ నుండి అదృష్టమైన సమయంలో తలపై తెల్లని టోపీ, నెహ్రూ షర్ట్, తెల్లని కుర్తా పైజామాను ధరించి ఉన్నాడని, ఎవరికైనా ఆచూకీ లభ్యమైతే మియాపూర్ పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా సిఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# శిథిలావస్థలో ఉన్న భవనాల వివరాలపై సర్వే చేయండి

- **జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్**

**హైదరాబాద్ సిటీ, మే 8 (జనంసాక్షి) :** రానున్న వర్షాకాలం నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శితిలావస్థలో గల ప్రమాదకర భవనాలు, కట్టడాలపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రత్యేక సర్వేలు నిర్వహించి శిథిల భవనాలు, కట్టడాలు, పాత ప్రహరీ గోడలు మొదలైన వాటిని గుర్తించాలని, గుర్తించిన భవనాలపై ఇంజనీరింగ్ విభాగం నివేదిక ఆధారంగా నిర్మాణ భద్రతను అంచనా వేయాలని సూచించారు. ప్రతి సర్కిల్ స్థాయిలో నివేదిక ప్రకారం తుది జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. శిథిలావస్థలో గల ప్రభుత్వ పాఠశాల భవనాలు గుర్తిస్తే తక్షణమే విద్యా శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. గుర్తించిన శిథిలావస్థ భవనాలకు నోటీసులు జారీ చేయాలని, అత్యంత ప్రమాదకరంగా ఉన్న భవనాలను తక్షణమే ఖాళీ చేయించడం లేదా సీల్ వేయాలని, భవనాల చుట్టూ బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. భవన యజమానులు మరమ్మత్తులు చేపడితే, అవి జీహెచ్ఎంసి ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో నిర్ధారించాలని, శిథిల భవనాల కూల్చివేతకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. ప్రతి భవనం వివరాలను గూగుల్ స్ప్రెడ్ షీట్‌లో అప్‌డేట్ చేయాలని, నివేదికను జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. అన్ని సర్కిళ్ల డిప్యూటీ సిటీ ప్లానర్లు / అసిస్టెంట్ సిటీ ప్లానర్ లు తక్షణమే చర్యలు తీసుకుని నివేదిక సమర్పించాలని, జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజనీర్ (మెయింటెనెన్స్) ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు నిర్మాణ స్థిరత్వం, పటిష్టత పై నివేదిక అందజేయాలని, జోనల్ కమిషనర్లు తమ సర్కిళ్లలో ఈ ప్రక్రియను సమీక్షించి నిర్దేశిత గడువులో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శిథిలావస్థ భవనాలు స్ట్రక్చర్ల పై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం/ జాప్యం చేసినట్లయితే సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు.

## అల్వాల్ జంక్షన్ అభివృద్ధిపై జాయింట్ ఇన్స్పెక్షన్

**అల్వాల్, మే 8 (జనంసాక్షి) :** అల్వాల్ సర్కిల్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జంక్షన్ అభివృద్ధి పనులపై గౌరవ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ రోజు అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్, విద్యుత్, ట్రాఫిక్, హార్టికల్చర్ సహా వివిధ శాఖల అధికారులు, స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌తో కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "అల్వాల్ జంక్షన్‌ను ఆధునీకృతంగా అభివృద్ధి చేసి, ప్రజలకు మరింత సౌకర్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి," అని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈఈ శ్రీకాంత్, డీఈ రఘు, ఎఈ రవళి, జలమండలి జనరల్ మేనేజర్ సునీల్, ట్రాన్స్మిషన్ మేనేజర్ కృష్ణమాచారి, రమేష్, ఎలక్ట్రికల్ డీఈ సుబ్బారెడ్డి, ఏడీఈ రామాచారి, 33%ఖఎ% డీఈ సునీల్, బీఎస్ఎన్ఎల్ డీఈ చంద్రశేఖర్, ఎంహెచ్‌వో రజిని, ట్రాఫిక్ ఎస్సై నవీన్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు ప్రవీణ్, స్ట్రీట్ లైట్స్



స్రవంతి పాల్గొన్నారు. అలాగే, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు డోలీ రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, లక్ష్మణ్, శోభన్, పరమేశ్, శ్రీనివాస్, అరుణ్, సురేష్, శరణ్ గిరి తదితరులు పాల్గొన్నారు. స్థానిక కాలనీవాసులు, బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.

# ఆలయ అభివృద్ధికి కృషి

- **ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**తాండూరు, మే 8 (జనంసాక్షి) :** ఆలయ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ కాళికాదేవి దేవస్థాన పాలకమండలి నూతన కార్యవర్గ సభ్యుల పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దేవాదాయ శాఖ అధికారులు సభ్యులచే ప్రమాణస్వీకార కార్యక్రమం చేయించిన తదనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.బస్వరాజుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గా ఎన్నికైన బస్వరాజు కి,ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆలయ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేసి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ ప్రమాణ



స్వీకార కార్యక్రమానికి పట్టణ నాయకులు, కౌన్సిలర్లు, పలువురు నాయకులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## సాక్షి దినపత్రిక ఎడిటర్ ఇంటిపై దాడి అప్రజాస్వామికం

- **జడ్చర్ల జర్నలిస్టుల డిమాండ్**



**జడ్చర్ల, మే 8 (జనం సాక్షి) :** సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై పోలీసులు దాడిచేయటం అప్రజాస్వామికమని జడ్చర్ల జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. సాక్షి ఎడిటర్ ఇంటిపై పోలీసుల దాడిని నిరసిస్తూ ధనుంజయ రెడ్డికి మద్దతుగా గురువారం జడ్చర్ల అంబేద్కర్, పూలే చౌరస్తాలో జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘం నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా పేర్కొంటున్న మీడియా, మీడియా వ్యక్తులపై దాడులు సమంజసం కాదన్నారు. రాజకీయాలను మీడియాతో ముడిపెట్టి రాదన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు వి.కృష్ణయ్య, శ్రీనివాస్, శ్రీధర్, జడ్చర్ల జనం సాక్షి జర్నలిస్ట్ గోనెల నరేందర్, సత్తార్, దాస్, శేఖర్, యూసుఫ్, రఘు, వేణు, రాజేష్ లతోపాటు సంఘీభావం పలికిన వారిలో బీజేపి అధికారప్రతినిధి గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం.బి బాలకృష్ణ, పట్టణ అధ్యక్షుడు అమర్నాథ్ గౌడ్, బీసీ జాగృతి సేన నాయకులు నర్సింహులు, భీంరాజ్, విజయ్, గోపాల్, వెంకటేశ్, సంస్కారభారతి సభ్యుడు రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

# దేదీప్యమానంగా ప్రతిష్ట ఉత్సవాలు నిర్వహిస్తాం

- **గురుపీఠం ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్**



**శివ్వంపేట, మే 8 (జనంసాక్షి) :** మండల పరిధిలోని గూడూరు గ్రామ శివారులో ఇటీవల అత్యాధునిక అంగులతో నిర్మితమైన శ్రీ గురుపీఠంలో అతి త్వరలో దేదీప్యమానంగా ప్రతిష్ట ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని శ్రీ గురుపిఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్ స్పష్టం చేశారు. గురువారం శ్రీ గురు పీఠం బాలాలయంలో సాయిబాబా, దత్తాత్రేయ దేవతామూర్తులను వారు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివ కుమార్ గౌడ్, ప్రముఖ వేద పండితులు పుల్లేటికుర్తి గణపతి శర్మ,శాస్త్రుల వామనశర్మలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి ప్రతిష్ఠ ఉత్సవ సంబంధించిన వివరాలను వెల్లడించారు. అంతకుముందు ప్రముఖ స్తపతి బాలసుబ్రమణ్యం నూతన సాయిబాబా దేవాలయం అలాగే శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ఏ విధంగా విగ్రహా, యంత్ర ప్రతిష్ట చేపట్టాల%అవ% అంశంపై వేద పండితులను గర్భాలయంలో జరిగే ప్రతిష్ట కత్రూవు పై వేద పండితులకు, అర్చకులకు, గురు పీఠం సభ్యులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురుపీఠం సభ్యులు మారెళ్ళ మోహన్ రావు, నోముల హనుమంతు రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ప్రముఖులు మారెళ్ళ బాపూజీ, టంగుటూరి మణికంఠ శర్మ, సాయి భక్తులు మారేళ్ళ వీరభద్రారావు, గ్రామస్తులు సాయి భక్తులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా..

- **జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**
- **చేర్యాల, కొమురవెల్లి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**



**చేర్యాల, మే 8 (జనంసాక్షి) :** కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం చేర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేర్యాల పట్టణానికి చెందిన నలుగురు, కొమురవెల్లి మండలానికి చెందిన 6మంది లబ్ధిదారులకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేత ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని అన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ పార్టీని ప్రతి కార్యకర్త ముందుండి గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు అనంతల మల్లేశం, మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, రైతుబంధు కమిటీ జిల్లా నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, కొమురవెల్లి జెడ్పిటిసి సిలువేరు సిద్ధప్ప, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షుడు మీస పార్వతి- సత్యనారాయణ, మహిళ పట్టణ అధ్యక్షురాలు తాడెం రంజిత కృష్ణమూర్తి, నాయకులు తలారి కిషన్, జింకల పర్వతాలు, గర్ణపల్లి రాము, అరిగె కనకయ్య, బీరెడ్డి ఇన్నారెడ్డి, పశ్చిమడ్ల మానస గౌడ్, మహేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- **జిల్లా అదన కలెక్టర్ నర్సింగరావు**



**గద్వాల నడిగడ్డ, మే 8 (జనం సాక్షి) :** ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులకు ఆదేశించారు. గురువారం గట్టు మండలంలోని ఆరగిద్ద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామంలో ఇండ్ల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయని లబ్ధిదారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి అయ్యేవిధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాల్సిందిగా పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. తదనంతరం ఆరగిద్ద గ్రామంలో అమలవుతున్న ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న చెక్ డ్యామ్ ను, నాణ్యత ప్రమాణాలు, పనుల పురోగతిని సమీక్షించారు. పనులు వేగంగా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయ%శీ%లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు,ఉపాధి హామీ సిబ్బందితో సమావేశమై, పనుల పర్యవేక్షణ, సమాచారం నమోదు, రైతులకు అందాల్సిన సేవలపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
09 మే 2025

# మున్సిపాలిటీలకు కొత్తగా 453 మంది ఇంజనీరింగ్ అధికారులు

**• ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



**జడ్చర్ల, మే 8 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత కొత్తగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీలలో ప్రస్తుతం కొత్తగా 453 ఇంజనీరింగ్ అధికారుల నియామకానికి చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు తాను అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రం ఏర్పడక ముందు అంటే ఉమ్మడి రాష్ట్రంలో 62 మున్సిపాలిటీలో ఉంటే గత పదేళ్ల కాలంలో వాటి సంఖ్య 152కు పెరిగిందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త మున్సిపాలిటీలనైతే ఏర్పాటు చేసింది గానీ వాటిలో పని చేయడానికి అవసరమైన కమీషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారుల పోస్టులను మాత్రం మంజూరు చేయలేదని గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలం కూడా ఏర్పాటు చేసిన 42 కొత్త మున్సిపాలిటీలు కమీషనర్లు, ఏఇఇలు, టీపీఓలు లేకుండానే పని చేసాయని చెప్పారు. అయితే అడ్మినిస్ట్రేషన్ చూసుకోవడానికి కమీషనర్లు, మున్సిపాలిటీలకు మంజూరయ్యే అభివృద్ధి పనులను పర్యవేక్షించడానికి ఇంజనీరింగ్ అధికారులు, పట్టణాల ప్రగతికి అవసరమైన అనుమతులు ఇచ్చే టౌన్ ప్లానింగ్ అధికారులు లేకపోతే మున్సిపాలిటీలు ఎలా అభివృద్ధి చెందుతాయని ఆయన ప్రశ్నించారు. ఈ కారణంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలం కూడా ఈ కొత్త మున్సిపాలిటీలలో ఇంచార్జీల పాలనతో ఏ మున్సిపాలిటీ కూడా అభివృద్ధి చెందని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది అక్టోబర్ నెలలో ఈ మున్సిపాలిటీలకు అవసరమైన కమీషనర్ పోస్టులను మంజూరు చేసి వాటికి సంబంధించిన నియామకపు ప్రక్రియ చేపట్టిందని,కమీషనర్లతో పాటుగా టౌన్ ప్లానింగ్ అధికారుల అవసరాన్ని గుర్తించిన ప్రభుత్వం 165 మంది టౌన్ ప్లానింగ్ అధికారులను నియమించడం జరిగిందని వివరించారు. 2009 లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పుడున్న 62 మున్సిపాలిటీల సంఖ్యకు అనుగుణంగా మంజూరు చేసిన ఇంజనీరింగ్ పోస్టులతోనే ఇప్పటి వరకూ నెట్టుకొస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో కొనసాగిన పదేళ్ల కాలంలో ఇంజనీరింగ్ పోస్టులను మంజూరు చేయలేదని చెప్పారు. ఏఇఇలు, డిఇఇ లు లేకుండా అభివృద్ధి పనులు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. ప్రస్తుతం ఒక్కో ఏఇఇ 6 మున్సిపాలిటీలకు ఇంచార్జీలుగా పని చేస్తున్నారని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మొత్తం 21 మున్సిపాలిటీలు ఉంటే ఆ 21 మున్సిపాలిటీలకు కలిపి ఇద్దరు డిఇఇ లే ఉన్నారని, అలాగే 21 మున్సిపాలిటీలకు కలిపి కేవలం ఒకే ఒక్క ఇఇ ఉన్నారని వెల్లడించారు. ఒక ఇఇ 21 మున్సిపాలిటీల్లో జరిగే పనులను పర్యవేక్షించడం సాధ్యమౌతుందా అని వాపోయారు. అలాగే ఇక రాష్ట్రం విషయానికొస్తే 5 ఉమ్మడి జిల్లాలకు కలిపి ఒక ఎస్ఇ ఉన్నారని, ప్రస్తుతం సౌత్‌కు ఒకరు, నార్త్‌కు ఒకరు చొప్పున రాష్ట్రంలో కేవలం 2 ఎస్ఇలు మాత్రమే పబ్లిక్ హెల్త్‌లో పని చేస్తున్నారని వివరించారు. ఇక ఎస్ఇ తర్వాత సిఇ పోస్టులు మంజూరు కాలేదని, ఒక ఇ.ఎన్.సీ. మాత్రం ఇంచార్జ్‌గా పని చేస్తున్నారని అనిరుధ్ రెడ్డి వివరించారు. ఈ నేపథ్యంలోనే తాను అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం లిఖితపూర్వక సమాధానం ఇస్తూ, కొత్తగా ఏర్పాటు చేసిన పురపాలికల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంజనీరింగ్ పోస్టులను మంజూరు చేయని మాట వాస్తవమేనని చెప్పిందన్నారు. అలాగే ఏఇఇ, డిఇఇ, ఇఇ, ఎస్ఇ స్థాయిల్లో 453 ఇంజనీరింగ్ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించిందని అనిరుధ్ రెడ్డి వివరించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసి మున్సిపాలిటీల అభివృద్ధికి దోహదపడాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మహిళలకు అండగా షీటీం పోలీసులు




**మక్తల్, మే 8 (జనంసాక్షి) :** ఉట్కూరు మండలంలోని పులిమామిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్‌లో ఉన్న విద్యార్థులకు షి టీమ్ పోలీసులు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు చెన్నయ్య బాలరాజులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. అందరూ సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని మహిళలను విద్యార్థులను ఎవరైనా వేధించిన, శారీరకంగా మానసికంగా బాధపెట్టిన ధైర్యంగా షి టీమ్ పోలీసులకు 8712670398కి సమాచారం అందించాలని కోరారు.

విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఒకవేల సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షీ టీం పోలీసులు జ్యోతి, కవిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి ఎడిటర్ ఇంటిపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

**• టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు గురు ప్రసాద్**



**మాగనూర్, మే 8 (జనం సాక్షి) :** హైదరాబాద్‌లో సాక్షి ఎడిటర్ ఇంటిపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని మాగనూర్, కృష్ణ ఉమ్మడి మండలాల విలేకరుల ఆధ్వర్యంలో గురువారం మండల తహశీల్దార్ బి.సురేష్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశా రు. ఈసందర్భంగాటీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు, సాక్షి రిపోర్టర్ గురుప్రసాద్ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధత తో ఉన్న సాక్షి ఎడిటర్ ధనుంజ య్ రెడ్డి ఇంటిపై ఎపీ పోలీసులు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వానికి తమకు అను కూలంగా వార్తలు రాయాలని, అదేవిధంగా రిపోర్టర్ లను అదుపులో ఉంచుకోవడానికి ఇలాంటి సంఘటనలు నిదర్శనం అని మండిపడ్డారు. ఈ అక్రమ దాడులకు భయపడేది లేదని ఉమ్మడి మండలాల విలేకరులందరూ ముక్తకంఠంతో దాడిని ఖండిస్తున్నామన్నారు. వెంటనే దాడి చేసిన వ్యక్తులను చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని లేకపోతే ఆందోళన, నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడతామన్నిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండలం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నర్సింహులు, రిపోర్టర్ మధు, టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు, నాయకులు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**• జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**చిలప్‌చేడ్, మే 8 (జనంసాక్షి) :** మండలంలోని శేరిఫైజాబాద్, గంగారం గ్రామాలలో మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించినటువంటి రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టంపై పైలట్ ప్రాజెక్టు కింద చిలప్ చేడ్ మండలాన్ని ఎంపిక చేసి రైతుల నుండి సలహాలు, సూచనలు, భూ సంబంధత సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 16 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు 09 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి అయినట్లు తెలిపారు. హెల్ప్ డెస్క్ ను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ప్రజల దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్, రైతులు భూ సంబంధిత సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తు స్వీకరించిన సమయంలోనే సంబంధిత రిమార్క్స్ కూడా నమోదు చేయాలని విచారణకు సులువుగా ఉంటుందని సూచించారు. దరఖాస్తుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసి, ప్రజలకు త్వరితగతిన న్యాయం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తు లు ఆధారంగా నోటీసులు జారీ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ లు సహదేవ్,ఆంజనేయులు, డిప్యూటీ తాసిల్దార్ సింధుజ,ఆర్ఐ సునీల్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల రంగం పటిష్టతపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి



**వనపర్తి బ్యూరో, మే 8 (జనంసాక్షి) :** వనపర్తి నియోజకవర్గ పరిధిలో నీటిపారుదల రంగాన్ని పూర్తిస్థాయిలో పటిష్టపరిచేందుకు రూ. 1323 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా నీటిపారుదల శాఖ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఏర్పాటుచేసే రిజర్వాయర్లు, కాలువలు, లిఫ్టులతో పాటు అనేక మరమ్మత్తులను దృష్టిలో ఉంచుకొని రూ. 1323 కోట్ల రూపాయలకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందజేశామని, ఇందుకు సంబంధించిన నివేదికలను పూర్తిస్థాయిలో తయారు చేయాలని అధికారులకు సూచించారు. గొల్లపల్లి రిజర్వాయర్ బుద్ధారం ఆన్లైన్ రిజర్వాయర్, కెఎల్ఐ డి5, డి8 కాలువల పటిష్టత, విస్తరణ, స్ట్రక్చర్ల ఏర్పాటు,డిస్ట్రిబ్యూటరీ సిస్టం, బుద్ధారం కుడి, ఎడమ కాలువల పటిష్టత, గణపురం బ్రాంచ్ కెనాల్, కర్నే తండా లిఫ్ట్, కాశింనగర్ లిఫ్ట్,సంబంధించి పూర్తి వివరాలను సేకరించాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ పరిధిలోని పలు చెరువులు కుంటలు చెక్ డ్యాముల నిర్మాణాలు మరమ్మత్తులను వెంటనే చెప్పటాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ సీఈ సత్యనారాయణ రెడ్డి, ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, డి సీ ఈ వెంకట్ రెడ్డి,ఈ ఈ లు కేశవరావు, జగన్మోహన్ రెడ్డి, డి ఈ లు నరేందర్ రెడ్డి, అబ్దుల్ గఫార్, వెంకటరమణదేవి, రాజ్ కుమార్ కిరణ్ కుమార్ ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఫెయిల్ కాకుండా ఉత్తమ బోధన అందించాలి

**• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో, మే 8 (జనంసాక్షి) :** వచ్చే సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ కాకుండా ఉపాధ్యాయులు ఉత్తమ బోధన అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి ఫలితాలపై సమీక్ష నిర్వహించారు. విద్యాపర్తిగా పేరుగాంచిన వనపర్తి జిల్లా పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో 29వ స్థానం పొందటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని కలెక్టర్ మండిపడ్డారు. ఉత్తీర్ణతలో వెనుకబడ్డ ఉపాధ్యాయులను పిలిపించి శిక్షణ కార్యక్రమం చేపట్టాల్సిందిగా విద్యా అధికారిని ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుతం 9వ తరగతిలో గణితంలో వెనుకబడి ఉన్న విద్యార్థుల జాబితా సేకరించి జూన్ 12 నుంచి నెల రోజులపాటు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. వచ్చే 10 వ తరగతి వార్షిక పరీక్షల్లో ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ కావడానికి వీలు లేదని, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని విద్యార్థులకు తగిన రీతిలో బోధించాలని ఆదేశించారు. విద్యార్థులు ఫెయిల్ అయితే సంబంధిత సబ్జెక్ట్ ఉపాధ్యాయుడు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లా విద్యా అధికారి అబ్దుల్ ఘని, ఎ.సి.జి. గణేష్, మండల విద్యా అధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తలసీమియాను తరిమేద్దాం




**నాగర్‌కర్నూల్ ఆర్సీ, మే 8 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ గురువారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ కార్యాలయం (పాత పాత కలెక్టరేట్) ప్రాంగణంలో ప్రపంచ తలసీమియా అవగాహన ర్యాలీని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వెంకట దాసు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకట దాసు మాట్లాడుతూ, తల సేమియా అనేది జన్యుపరమైన రక్త రుగ్మత అని తెలియజేశారు. తల సీమియా వ్యాధికి కారణమైన జన్యుపరమైన లోపం కల తల్లిదండ్రుల ద్వారా వారి సంతానానికి సంక్రమిస్తుంది. తలసిమియా వ్యాధి గల చిన్నారులు అలసిపోవడం, పెరుగుదల లోపించడం, తరచుగా అంటువ్యాధులకు గురి కావడం, హిమోగ్లోబిన్ రెండు నుంచి మూడు గ్రాములు మాత్రమే ఉంటుంది, శరీరంలో కాలేయము, ప్లీహము పెద్దగా అవ్వడం, కడుపు ఉబ్బిపోవడం తదితర లక్షణాలతో బాధపడుతుంటారు. వీరికి ప్రతినెలా రక్తం ఎక్కించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మేనరికపు వివాహాలు చేసుకోకపోవడం, వివాహానికి ముందు తలసిమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవడం లాంటి నివారణ చర్యల ద్వారా తలసిమియా వ్యాధిని లేకుండా చేయవచ్చును. ఈ కార్యక్రమంలో జిల్లా సికిల్ సెల్ నోడల్ అధికారి డాక్టర్ ప్రదీప్, పెద్ద ముద్దున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వాణి, ఎం ఎల్ హెచ్ పి లు నీరజ్, పర్యవేక్షణ సిబ్బంది, ఏ ఎన్ ఎం లు, ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రెటరీలకు, ప్రజా ఫిర్యాదులపై అవగాహన కలిగి ఉండాలి

**• అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య**



**వనపర్తి బ్యూరో, మే 8 (జనంసాక్షి) :** పంచాయతీ సెక్రెటరీలు ప్రభుత్వ పాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ఎన్.ఐ.సి హాల్లో డాక్టర్ మర్రి చెన్న రెడ్డి మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రతి మండలం నుండి ఇద్దరు చొప్పున పంచాయతీ సెక్రెటరీలకు రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఏ గ్రామమైన అభివృద్ధి సాధించడానికి పంచాయతీ సెక్రెటరీలది పంచాయతీ సెక్రెటరీలది కీలక పాత్ర ఉంటుందని గుర్తు చేశారు. గ్రామాలలో ఎన్నికైన సర్పంచులు కొందరు విద్యావంతులు మరికొందరు అక్షరాస్యత లేని వారు సైతం ఉంటారని, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో పంచాయతీ సెక్రెటరీకిల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్నారు. గ్రామ సభలు ఏ విధంగా నిర్వహించాలి, గ్రామ సభలో చర్చించాల్సిన అంశాలు ఏముంటాయి ప్రభుత్వ పాలనలో వచ్చే కొత్త కొత్త సంస్కరణలను గ్రామాల్లో అమలు చేయాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా సమాచార హక్కు చట్టం పై అవగాహన కలిగి ఉంటే ప్రజా ఫిర్యాదులను సమర్థవంతంగా పరిష్కరించవచ్చు అన్నారు. అందుకే రెండు రోజుల పాటు నిర్వహించే నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్ లు రిటైర్డు డి.పి.ఒ కృష్ణ, ఎంపీఓ శ్రీనివాస్ శిక్షణ ఇచ్చారు. రీజినల్ ట్రైనింగ్ మేనేజర్ డా. హనుమంతు, పంచాయతీ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**• అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ**



**గద్వాల నడిగడ్డ, మే 8 (జనం సాక్షి) :** భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారం ఇటిక్యాల మండలంలోని సతర్ల గ్రామంలో నిర్వహించిన సదస్సులలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. సదస్సులతో భేటీ అయ్యి, వారి అర్జీలను స్వీకరిచి, సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ భూభారతి విధివిధానాల గురించి,చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు. ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు. మేధావులు, అధికారులు అధ్యయనం చేసి, డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రారంభించిందని తెలిపారు. చట్టం రూపొందించే సమయంలో రైతుల సంక్షేమం కోసం వారి సమస్యలను ప్రస్తావించి, అభిప్రాయాలను చట్టంలో ప్రతిబింబించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ఈ సదస్సుల్లో మాత్రం రైతులు ఎటువంటి ఫీజు లేకుండా తమ హక్కుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీదట నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన ఇటిక్యాల మండలంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు ముగిశాక, జిల్లాలోని మిగితా మండలాల్లో గల అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో ఆర్డీఓ శ్రీనివాస రావు,ఇటిక్యాల తహసీల్దార్ వీర భద్రప్ప, ఎర్రవల్లి తహసీల్దార్ నరేష్,రెవెన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో మార్పు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**• జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ**



**గద్వాల నడిగడ్డ, మే 8 (జనం సాక్షి) :** ఐడీఓసీ ఆవరణంలో గురువారం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు సర్ జీన్ హెన్రీ డ్యూ నాంట్ జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 8న అంతర్జాతీయ రెడ్ క్రాస్ కమిటీ స్థాపకుడు హెన్రీ డ్యూనాంట్ జయంతి సందర్భంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. మానవతా సేవలకు అతను చేసిన అపూర్వ కృషికి గుర్తుగా, మొట్టమొదటి నోబెల్ శాంతి బహుమతి ఆయనకు లభించిందని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సంస్థ విశ్వవ్యాప్త మానవతా ఉద్యమానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. విపత్తుల సమయంలో సహాయ సహకారాలు రక్తదానం, ఆరోగ్య సంరక్షణ, విపత్తు సంసిద్ధత తదితర రంగాల్లో ఈ సంస్థ చేపడుతున్న సేవలు ప్రాతినిధ్యం గొప్పవని కొనియాడారు. భవిష్యత్తులో ఇంకా బాగా సేవలందించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని సభ్యులకు సూచించారు. హెన్రీ డ్యూనాంట్ మానవతా సేవలను అనుసరించి, బాధితులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జి. రమేష్,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు అయ్యప్ప రెడ్డి,వరద రవి కుమార్, అక్బర్ భాషా, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్డ్ సర్వేయర్లకు శిక్షణ దరఖాస్తులు

### 17 వరకు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తులు స్వీకరించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 8 (జనం సాక్షి)**



: రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్, సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ విభాగానికి సహాయపడటానికి రాష్ట్రంలో దాదాపు 5000 లైసెన్సు పొందిన సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నదనీ, అర్హత కలిగిన వారు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం వార్తా పత్రికలలో నోటిఫికేషన్ జారీచేయబడిందని, ఈ నెల 5 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగుచున్నదని తెలిపారు. జిల్లాలో అర్హత కలిగిన సర్వేయర్లు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇంటర్ గణితంలో 60% మార్కులు సాధించిన వారు, ఐ.టి.ఐ డ్రాఫ్ట్స్ మెన్ సివిల్ డిప్లొమా సివిల్, బీటెక్ సివిల్ లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపిక చేయబడిన ఇట్టి సర్వేయర్లకు ఈ నెల 26 నుండి జూలై 26 వరకు 50 పని దినాలు శిక్షణ కార్యక్రమాలు ఇవ్వబడుతాయని ఆ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన వారు మీ సేవా కేంద్రాల ద్వారా ఈ నెల 17 లోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పోలీసులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**



జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ సౌజన్యంతో పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల, ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఎస్పీ చొరవతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 650 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీసుల కుటుంబ సభ్యులకు కార్డియాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆప్తమాలజీ పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే విధులు సమర్థంగా నిర్వహించగలరన్నారు. పోలీసులు రాత్రింబవళ్లు పని చేయడంతో పాటు, ప్రతి రోజు ఎన్నో ఆటంకాలు ఎదుర్కొంటూ అధిక ఒత్తిడిని ఎదుర్కొంటు న్నారని తెలిపారు. పోలీసులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, వైద్యుల సలహాలను పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగా వంటివి దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే మంచిదన్నారు. పోలీసు అధికారులకు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించిన యశోద హాస్పిటల్ వైద్యులకు, యాజమాన్యానికి ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, సీఐలు నరేష్ కుమార్, మల్లేశ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రత్నం, నగేష్, శ్రీకాంత్, కిరణ్, యశోద డాక్టర్లు మాజిద్, లోకేశ్వరి, శ్రావ్య సింధు, నవీన్, లిఖిషా, సాయి దుర్గా
జిల్లా పరిధిలోని ఎస్ఐలు, పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రహదారి విస్తరణలో ఇండ్ల యజమానులకు నోటీసులు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 8 (జనంసాక్షి)**

రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా వేములవాడ మూల వాగు నుండి రాజన్న ఆలయం వరకు రహదారి విస్తరణ చేపడుతున్న విషయం తెలిసిందే. రహదారి విస్తరణలో 315 ఇండ్లు కోల్పోతున్న క్రమంలో గురువారము సుమారు 100 మంది ఇండ్ల యజమానులకు ఆర్డీవో కార్యాలయం నుండి నోటీసులు అందజేశారు. మిగతా వారి కూడా రెండు రోజుల్లోగా నోటీసులు అందజేయనున్నట్లు సమాచారం.

# దివ్యాంగులకు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 8 (జనం సాక్షి)**



: దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలుకు కృషి చేయాలని విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్ ఈరోజు హైదరాబాద్లో తన్నీరు హరీష్ రావు మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు ఆయన నివాసంలో కలవడం జరిగిందని, ఈసందర్భంగా వినతి పత్రం అందజేసినట్లు చిప్ప దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ప్రభుత్వం ఎన్నికల కురుక్షేత్రంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని మా తరపున ప్రశ్నించాలని కోరారు కొత్త ప్రభుత్వం కొత్త సంవత్సరం కొత్త పెన్షన్ అంటు ఇప్పటికీ అమలు చేయకపోవడం మాపై చిన్న చూపు చూస్తున్నారని, 6000 పెన్షన్ పెంపు, ఉచిత రావాణా సౌకర్యం, బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ, ఉన్నత విద్య ఉద్యోగాల రిజర్వేషన్లు,ఏ బి సి డి మెనిఫేస్టో ప్రకారం కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో దివ్యాంగులకు పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పారని, మాట్లాడారు. దినికి తన్నీరు హరీష్ రావు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా ప్రభుత్వం దృష్టికి దివ్యాంగుల సంక్షేమం కోసం మాట్లాడుతామని అన్నారు. ఈకార్యక్రమంలో సబ్ వైస్ చైర్మన్ నితీష్ రెడ్డి, పాల్గొన్నారు.

# తాడిచర్లలో ప్రారంభమైన ఏటిఎమ్ సేవలు

### జనంసాక్షి కథనానికి స్పందించిన అధికారులు




4 గురువారం 10 ఏప్రిల్ 2025
మల్హర్ మండల కేంద్రంలో ఏటిఎమ్ లేదయే
• మండల వాసుల ఎదురుచూపులు
జనంసాక్షి
10 Apr 2025 - Page 4
https://epaper.janamsakshi.org/clip/331219

**మల్హర్, మే 08(జనంసాక్షి)**

: మండల కేంద్రమైన తాడిచెర్ల లో కేడిసిసీ బ్యాంకు ఆధ్వర్యంలో ఏటిఎమ్ సేవలు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 09న మండల కేంద్రమైన లో ఏటిఎమ్ లేకపాయే అని జనంసాక్షి లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా ఏటిఎమ్ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు కేడిసిసీ బ్యాంకు మేనేజర్ పంతకాని వెంకటరాజం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేడిసిసీ బ్యాంకు వద్ద ఏర్పాటు చేసిన ఏటిఎమ్ సేవలతో పాటు బ్యాంకు సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ వెంకటరాజం కోరారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్..

**వరంగల్ ప్రతినిధి, మే 8 (జనంసాక్షి):**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైన ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే వారిపై కఠిన చర్యలు వుంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ మందుబాబులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలతో పాటు, మద్యం దుకాణాల ముందు మద్యం సేవిస్తూ అ ప్రాంతం నుండి వచ్చిపోయే ప్రజలతో పాటు చిన్న పిల్లలు మరింత ఇబ్బందులకు గురౌవున్నట్లుగా పోలీసులకు పలు ఫిర్యాదులు రావడంలో దీనిపై స్పందించిన వరంగల్ పోలీస్ కమిషనర్ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే మందు బాబులపై చర్యలు చేపట్టేందుకు సిద్దమయ్యారు. ఇందుకోసం వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పగలు,రాత్రి సమయాల్లో మద్యం దుకాణం పరిసరాలతో పాటు నిర్మానుష్య ప్రదేశాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు నిర్మాణంలో వున్న భవనాలు, మనుషులు నివాసం లేని పురాతన భవనాల్లో తనీఖీలు నిర్వహించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాలు జారీ చేయడంతో నిన్నటి రోజు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూన్న నిన్న ఒక్కరోజే మొత్తం 221 మంది మందుబాబులపై సిటి పోలీస్ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయడం జరిగింది. ఇందులో అత్యధికంగా లిజనగామ డివిజనల్ పరిధిలో 57 కేసులు నమోదు కాగా, హన్మకొండ డివిజన్ పరిధిలో 42 కేసులు,ఘన్‌పూర్40, కాజీపేట 24, వర్ధన్నపేట 24, నర్సంపేట 24, వరంగల్ 10 చొప్పున కేసులు నమోదు చేయడం చేయడం జరిగిందని. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన మందుబాబులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని. అలాగే మద్యం దుకాణాల పరిసరాల్లో ఎవరు కూడా బహిరంగంగా మద్యం సేవించకుండా మద్యం దుకాణా యజమానులు తగురీతిలో చర్యలు తీసుకోవాలని లేకుంటే మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఇకపై ఎవరైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే డయల్ 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# నిర్మల్ గ్రామీణాభివృద్ధి సంస్థకు రాష్ట్ర అవార్డు



**నిర్మల్ బ్యూరో, మే 08 (జనంసాక్షి)**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) రాష్ట్ర స్థాయి అవార్డును కైవసం చేసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మహిళా సంఘాలకు లక్ష్యానికి మించి బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేయడమేకాక, రుణాల రికవరీలోనూ రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని సాధించింది. ఈ కృషికి గాను హైదరాబాద్‌లోని మహాత్మ జ్యోతిబా పూలె ప్రజా భవన్ లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, మహిళాశిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క, ప్రధాన కార్యదర్శి లోకేశ్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్ అవార్డును ప్రదానం చేశారు. అవార్డును జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయ లక్ష్మి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, డిపిఎం జ్ఞాను, ఏపీఎం సుదర్శన్‌లు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అవార్డు రావడానికి ప్రోత్సాహం కల్పించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

# అనుమతి లేకుండా ఫ్లెక్సీలను పెడితే చర్యలు

### నేటి నుంచి పట్టణంలో నూతన నిబంధనలు

**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :**



ఆదిలాబాద్ పట్టణంలో ఇక నుంచి ఫ్లెక్సీలు మున్సిపాలిటీ శాఖ అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తే అటువంటి వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేయబడతాయని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డితెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ. నేటి నుండి పట్టణంలో ఫ్లెక్సీలు అనుమతి లేకుండా ఏర్పాటు చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఫ్లెక్సీలు ప్రమాదాలకు కారణమవుతు న్నాయరు. పుట్టినరోజు వేడుకలలో ముఖ్యంగా ప్రమాదాలకు కారణమై ఒకరి పుట్టినరోజు మరొకరికి విషాదం కాకూడదని సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు లేకుండా సూచన బోర్డులను ఏర్పాటు చేసినట్లు అదే విధంగా పట్టణంలో పూర్తిగా అనుమతులు లేకుండా ఎలాంటి ఫ్లెక్సీలను ఏర్పాటు చేయకూడదని వెల్లడించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రమాదాలకు కారణమయ్యే ప్లాస్టిక్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం నిషేధమని అన్నారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకునే ముందు సరైన ప్రదేశం ఏర్పాటు చేసేంత సమయం రుసుము చెల్లించి అనుమతులు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. చట్టంలో ఆరవ సెక్షన్ ప్రకారం అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పోలీసు శాఖ మరియు మున్సిపల్ శాఖ తీసివేసే హక్కు ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయాల్లో చోరీ కేసులో నిందితుల అరెస్ట్

### బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం

**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో మే 8 (జనం సాక్షి)**



హనుమాన్ ఆలయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడిన వారిని కాగజ్ నగర్ రూరల్ పోలీసు అధికారులు అరెస్ట్ చేశారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో గల హనుమాన్ ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడి బంగారు, వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లిన దొంగలను కాగజ్ నగర్ రూరల్ పోలీసు ఇన్స్పెక్టర్ కే శ్రీనివాసరావు అరెస్ట్ చేశారు. ఈ మేరకు సీఐ శ్రీనివాసరావు వారి వివరాలు వెల్లడించారు. పెద్దపెల్లి జిల్లాకు చెందిన త్రిదండపాణి అనిల్ కుమార్, పైడి అజయ్ ఇద్దరు వ్యక్తులు ఈనెల 2న పెద్దపల్లి నుంచి సిర్పూర్ కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ కు రాత్రి చేరుకొని అక్కడ దిగారు. అక్కడనుండి ఆటోలో దహగం మండలం బోర్లకుంట గ్రామంకు చేరుకొని అక్కడ హనుమాన్ ఆలయం తాళం పగల గొట్టి వెండి కిరీటం, బంగారు గొలుసు లను దొంగలించారు. అనంతరం ఆక్కడినుండి కాగజ్ నగర్ మండలంలోని బట్పల్లి గ్రామంలో గల హనుమాన్ ఆలయంలో వెండి ఆభరణాలు చోరీ చేసినట్లు తెలిపారు. అనంతరం అక్కడినుండి నేరుగా కాగజ్ నగర్ పట్టణానికి చేరుకొని కాపువాడలో గల పంచముఖ హనుమాన్ ఆలయంలో వెండి ఆభరణాలు, తమలపాకుల దండ చోరిచేసి, మళ్లీ భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ రైలు ద్వారా పెద్దపల్లికి చేరినట్లు సిఐ శ్రీనివాసరావు వెల్లడించారు. అక్కడ జ్యువెలరీ షాప్ యజమాని బాణాల లక్ష్మణ్ వద్ద దొంగలించిన వెండి ,బంగారు అభరణాలను విక్రయించగా రు.2 లక్షలు వచ్చినట్లు సిఐ వివరించారు. దీంతో దొంగతనాలకు పాల్పడిన అనిల్ కుమార్, పైడి అజయ్ లపై కేసు నమోదుచేసి వారిని అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. గతంలో అనిల్ కుమార్ పై పెద్దపల్లి, సుల్తానాబాద్, వెలగటూర్, ఇల్లందకుంట అయితే పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినట్లు వివరించారు. ఈ సమావేశంలో కాగజ్ నగర్ రూరల్ ఎస్సై సందీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సంతలో అదనపు చింత

### గొర్రె, మేక కొనుగోళ్ల వద్ద అదనంగా వసూళ్లు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 8 (జనంసాక్షి)**



ప్రతి గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో గొర్ల మేకల సంతకు వచ్చే అమాయక ప్రజల వద్ద 10 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్న వైనం. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గొర్ల మేకల అంగడి బజార్లో ఒక్కొక్క గొర్రె మేక పైన అదనంగా పది రూపాయలు వసూలు చేస్తున్న వైనం ఉందని ప్రజలి వాపోతున్నారు. కామారెడ్డి పురపాలక సంఘం వేలంపాటలో గొర్ల మేకల అంగడి బజార్లో ఒక్కొక్క గొర్రె గాని, మేక గాని కొన్నవారివద్ద మునిసిపల్ అనుమతి ప్రకారం 40 రూపాయలు తీసుకోవాలి, కానీ కాంట్రాక్టర్ ఒక్కొక్క గొర్రె పైన 10 పది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు. సంతలోకి వచ్చే అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు, పురపాలక సంఘం కామారెడ్డి వారు 40 రూపాయలు తీసుకోమన్నారని,కానీ 50 రూపాయల ప్రింట్ కూడా చూపిస్తున్నారు ,, మున్సిపల్ నుండి 40 రూపాయలు తీసుకోవాలని రూల్ ఉంటే ఆ రూల్ ని పక్కన పెట్టి ఒక్కొక్క గొర్రె మేక పైన పది రూపాయల చొప్పున ప్రతి గురువారం రోజు దాదాపు 15 వందల నుండి 2 వేల మేకలు గొర్లు మేకలు వస్తుంటాయి ప్రతి అంగడి రోజు 20 వేల రూపాయల లబ్ధి పొందుతున్నారు. ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరం. సంతకు వచ్చే అమాయక ప్రజల నుండి 10 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు.

# గౌడన్నల అభివృద్ధికై ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ మే 08 (జనం సాక్షి)**



: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడన్నల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌడన్నలకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గౌడన్నల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సుబ్బన్న వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పాటు పడుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారిగా పరిష్కరీస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌడన్నలతో, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, మే 8 (జనంసాక్షి)**



: సెటిల్‌మెంట్, భూరికార్డుల కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ సర్వే ఆదేశాల ప్రకారం లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు అర్హత గల వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు మీ-సేవ కేంద్రాల ద్వారా ఈ నెల 17వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో 50 రోజుల శిక్షణ ఉంటుందని తెలిపారు. ఇంటర్మీడియట్లో గణితంలో 60 శాతం మార్కులు సాధించినవారు, ఐ.టి.ఐ. / డ్రాఫ్ట్మన్ (సివిల్) / డిప్లొమా (సివిల్) / బి.టెక్ (సివిల్) సమాన అర్హత గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఓ.సి అభ్యర్థులు 10 వేల రూపాయలు, బిసి అభ్యర్థులు 5 వేల రూపాయలు, ఎస్.సి/ఎస్.టి. అభ్యర్థులు 2 వేల 500 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, వివరాలకు 9676993237, 9848163493 నంబర్లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అంబర్‌పేటలో బంగారం షాపులో చోరీ

### ముగ్గురు అరెస్ట్

**హైదరాబాద్, మే 8 (జనం సాక్షి)**



అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బంగారం దుకాణంలో చోరీకి పాల్పడిన ముగ్గురుని పోలీసులు అరెస్టు చేశారు. డీఐ హాఫీజ్ ఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. పాతబస్తీ మొఘల్‌పురాకు చెందిన సయ్యద్ ఆరిఫ్ ఉద్దీన్ (40), షేక్ అహ్మద్ ఉద్దీన్(45), నసీమా బేగం(40), కయాం సుల్తానా(70) కలిసి ఈ నెల 5న అంబర్‌పేట తిరుమలనగర్‌లోని భవన్ లాల్ బంగారం షాపునకు వెళ్లారు. అధిక బరువు గల బంగారు గాజులు చూపించాలని కోరారు. ఒక ట్రేలో బంగారు గాజులు చూపిస్తుండగా షాపు యజమాని దృష్టి మళ్లించి రూ. 2 లక్షల విలువగల బంగారు గాజులు దొంగతనం చేసి దానికి బదులుగా రోల్డ్ గోల్డ్ బంగారు గాజులను అక్కడ ఉంచి ఉడాయించారు. ఇది గమనించిన యజమాని అంబర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా..
దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల పుటేజీలను పోలీసులు పరిశీలించారు. దొంగతనానికి పాల్పడ్డ నిందుతుల్లో ముగ్గురిని గురువారం అరెస్ట్ చేసి, చోరికి గురైన బంగారు గాజులను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

జనంసాక్షి www.janamsakshi.org | శుక్రవారం 09 మే 2025

# పూసిన మే పుష్పం..!



**హుజూర్‌నగర్ రూరల్, మే 8 (జనంసాక్షి) :** మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో పోతబత్తిని సుధాకర్ ఇంటి ఆవరణలో మే పుష్పం పూసింది. ఇది అరుదైన పుష్పం ఇది ఒక మే నెలలో మాత్రమే బయటకు వచ్చి పుష్పిస్తుంది. మిగతా నెలలో అసలు కనిపించదు. ఈ మొక్కను వారి కుమార్తె పోతబత్తిని ఇందు అగ్రికల్చర్ ట్రైనింగ్‌లో భాగంగా జైపూర్‌లో ట్రైనింగ్ పూర్తి చేసుకొని నాలుగు సంవత్సరాల క్రితం ఈ మొక్కను అక్కడ నుండి తీసుకు వచ్చి ఇంటి ఆవరణలో నాటడం జరిగిందని, మే పుష్పం అత్యంత అద్భుతమైనదని,సంవత్సరానికి ఒకసారి మాత్రమే పూస్తుందని,ప్రతి సంవత్సరం మే నెలలోనే పుష్పిస్తుందని, మే నెల చివరి నాటికి ఈ చెట్టు పూర్తిగా ఎండిపోతుందని, దుంప మాత్రమే మిగులుతుందని, ఆమె అన్నారు. మే పుష్పం ఈరోజు విరభూసిందని, పుష్పాన్ని చూడటానికి, ఇరుగు పొరుగు వారితో సహా, గ్రామ ప్రజలు మా ఇంటికి వచ్చి పుష్పాన్ని తిలకిస్తున్నారని, ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

## ఐకేపీ కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి



**సూర్యాపేట ప్రతినిధి, మే 8 (జనంసాక్షి) :** ఐకెపి కేంద్రాల్లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లు నాగార్జున రెడ్డి, దండ వెంకటరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఐకెపి కేంద్రాలు ప్రారంభమై రెండు నెలలైనప్పటికీ ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని నేటికీ పూర్తిస్థాయిలో కొనుగోలు చేయలేదన్నారు. ఐకెపి కేంద్రాలలో బస్తాల, లారీల కొరత మూలంగా కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంటా అయిన ధాన్యం మిల్లుల వద్ద దిగుమతి బాగా ఆలస్యం అవుతుందన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి, దేవరం వెంకటరెడ్డి,కొప్పుల రజిత, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పళ్ళ సుదర్శన్, గుమ్మడవెల్లి ఉప్పలయ్య,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మందడి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లీ, తండ్రిని కోల్పోయిన పిల్లలకు జిల్లా యంత్రాంగం అండ

**పెద్దపల్లి, మే 8 (జనంసాక్షి) :** జిల్లాలో తల్లీ తండ్రిని కోల్పోయిన పిల్లలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో తల్లి తండ్రినీ కోల్పోయిన పిల్లలు వారి సంరక్షకులతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పిల్లలు తమ చదువుల్లో ముందుండాలని తెలిపారు. పిల్లలకు ఉన్న అన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని, ప్రతి నిత్యం ఐ. సి. పి.ఎస్ సిబ్బంది వారికి అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు.పిల్లలందరూ వారి సమస్యలను తమకు వదిలేసి తమ చదువు తాము చదువుకోవాలని కోరారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడి ఉన్నత చదువుల అవకాశాల గురించి కలెక్టర్ చర్చించారు. ప్రభుత్వం పిల్లల కోసం ప్రతి నెల తప్పనిసరిగా 4 వేల రూపాయల సహాయం ఇస్తుందని, పిల్లల సంరక్షకులు పిల్లలు రక్త సంబంధీకులు కాబట్టి వారిని సొంత బిడ్డలతో సమానంగా చూసుకోవాలని కలెక్టర్ కోరారు. పిల్లలు ఏద్కెనా సమస్య ఉంటే వెంటనే 1098 కి ఫోన్ చేసి చెపితే తమ సిబ్బంది వెంటనే స్పందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జితేందర్, కనకరాజు, రజిత, అనిల్ , తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మందుల



**తుంగతుర్తి, మే 8 (జనం సాక్షి) :** తుంగతుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు రూ.6,006,960 లక్షల విలువచేసే చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేష్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# పేదలందరికీ మెరుగైన వైద్య సదుపాయాలు

- ఎమ్మెల్యే సిహెచ్. విజయ రమణారావు
- పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన



**పెద్దపల్లి, మే 8 (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకలకు అప్‌గ్రేడ్ చేసేందుకు మంజూరు చేయించిన రూ.51 కోట్ల వ్యయంతో నిర్మించి తలపెట్టిన ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి గురువారం ఆరోగ్య శాఖ అధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ, శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణమునకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడగగానే 51 కోట్లు మంజూరు చేశారు. పెద్దపల్లి ఆసుపత్రిలో ఈ 15 నెలల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు దీంతో ఈ జిల్లా ఆస్పత్రికి వివిధ మండలాల నుంచి రోజు సుమారు రోజుకు 800 మంది ఆ పైన వచ్చి పరీక్షలు చేసుకుంటున్నారు అన్నారు. ప్రవేట్ హాస్పటల్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రి ఉండాలని ఉద్దేశంతో నిరుపేదలకు అన్ని రకాల వైద్యం అందించాలని ఉద్దేశంతో ఈ 15 నెలల కాలంలో అన్ని రకాల పరీక్షలు చేసే పరికరాలను సమకూర్చడం జరిగింది అన్నారు. దీంతో నెలలో 200 ప్రసవాలు జరుగుతున్నాయని అన్నారు.ఈ 15 నెలల కాలంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలతో పాటు డాక్టర్లు అందరూ అందుబాటులో ఉన్నారు అన్నారు . ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ఈ ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల శస్త్ర చికిత్సలు , డెలివరీలు, తదితర వైద్యం అందిస్తున్న డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప జిల్లా ఆరోగ్య శాఖ అధికారి ప్రసన్న కుమారి, సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ వైద్య సిబ్బంది,మరియు కాంట్రాక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా..

- సహకరించిన గ్రామపంచాయతీ, కరెంటు అధికారులు
- ప్రభుత్వ భూమిలో బోరు వేయడానికి పర్మిషన్ ఇచ్చింది ఎవరు ?
- కబ్జా భూమికి కరెంటు కలెక్షన్..అధికారుల తప్పిదం కాదా?
- తహసిల్దార్ ఆదేశాలను బేకాతర్..కబ్జా భూమిలో ఆగని నిర్మాణం
- కబ్జా భూమి కోసం భారీగా నగదు చేతులు మారిన వైనం?
- శృతిమించుతున్న అధికార పార్టీ నాయకుల ఆగడాలు



**మర్రిగూడ, మే 8 (జనం సాక్షి) :** ప్రభుత్వ భూమి కబ్జా... సహకరించిన గ్రామపంచాయతీ, కరెంటు అధికారులు, మర్రిగూడ నుండి చండూరు వెళ్లే ప్రధాన రహదారి వెంబడి ఉన్న విలువైన స్థలాన్ని కబ్జా చేయడానికి అధికార పార్టీ నాయకులు కంకణం కట్టుకున్నారు, పూర్తి వివరాలు కెళ్తే నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని మేటి చందాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల సర్వేనెంబర్ 112 లోగల ప్రభుత్వ భూమి, మర్రిగూడ టు చండూర్ ప్రధాన రహదారి వెంబడి ఉన్న విలువైన సుమారు 5 గుంటల భూమిని లెంకలపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కబ్జా చేసి అక్రమంగా అందులో బోర్ వేసి భూమిని చదును చేసి మొరంతో లెవలింగ్ చేశాడు, గ్రామపంచాయతీ అధికారుల పర్మిషన్ లేకుండా అందులో బోరు ఎలా వేశారని, ప్రభుత్వ భూమికి ఎలాంటి అనుమతులు లేకుండా అధికారులు కరెంటు కలెక్షన్ ఎలా ఇచ్చారు అన్నది ప్రశ్న, బుధవారం కొంతమంది లెంకలపల్లి గ్రామస్తులు మర్రిగూడ తాసిల్దార్ బక్క శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన తహసిల్దార్ ఆర్ ఐ, సర్వేర్ ను సంఘటన స్థలానికి పంపించడం జరిగింది, వాళ్లు పంచనామ నిర్వహించగా ఇది పూర్తిగా ప్రభుత్వ భూమి అని, కావాలని ఆ వ్యక్తి కబ్జాకు ప్రయత్నిస్తున్నాడని అధికారులు ఆ వ్యక్తికి ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, వెంటనే బోరును, కరెంటు కలెక్షన్ ను తొలగించాలని ఆ వ్యక్తికి సూచించారు, కానీ తాసిల్దార్ ఆదేశాలను బికాదర్ చేస్తూ గురువారం అందులో షెడ్డు నిర్మాణం కోసం పిల్లర్లను నిర్మించడం జరిగింది, అధికార పార్టీకి చెందిన నాయకులు దగ్గరుండి మరి కబ్జాను ప్రోత్సహిస్తున్నారని లెంకలపల్లి గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు, అసలు లెంకలపల్లి గ్రామస్తునికి మేటి చందాపురంలో గ్రామంలో స్థలం ఎలా ఉంటుందని, అదికూడా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ఇది ఏమైనాప్పటికీ అధికార పార్టీకి చెందిన నాయకుల ఆగడాలు స్తుతిమిస్తున్నాయని, అధికారులను ఇబ్బందులకు గురి చేస్తూ కావలసిన పనులను ఒత్తిడి చేయించి చేయించుకుంటున్నారని మండల వ్యాప్తంగా చర్చ జరుగుతుంది,

## ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు పటిష్ట కార్యాచరణ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, మే 8 (జనంసాక్షి) :** ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హార్టికల్చర్ శాఖ పని తీరు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 2025-26 సంవత్సరంలో జిల్లాలో 2500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యం సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఖరీఫ్ సీజన్ కు 1500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.1500 ఎకరాల లక్ష్య సాధనకు మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలు, మొక్కలు, డ్రిప్, అంతర్ పంటల నిమిత్తం ప్రభుత్వం అందించే సబ్సిడీ, ఆయిల్ పామ్ పంట సాగు తో వచ్చే అధిక ఆదాయం సంబంధిత అంశాల పట్ల రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు.ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ఆసక్తి చూపుతున్న రైతుల నుంచి వెంటనే డ్రిప్, మొక్కల కోసం డిడి సేకరించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు విస్తరించేందుకు పక్కా ప్రణాళిక 4 రోజులలో తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి, మే 8 (జనంసాక్షి) :** కొండమల్లేపల్లి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడకుండా కొండమల్లేపల్లి పట్టణంలో అధునాతన టెక్నాలజీతో ఏర్పాటు చేసిన ఎంఆర్ఆర్ దయాగ్నస్టిక్ క్లినిక్ లోగల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాగర్ రోడ్ గల విష్ణు కాంప్లెక్స్ లో ఎంఆర్ఆర్ దయాగ్నస్టిక్ క్లినిక్ ను ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి నూతన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణం హైదరాబాద్ లాంటి మహానగరాలకు ధీటుగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందడం ఎంతో సంతోషకరమన్నారు. అధునాతన టెక్నాలజీలతో అనుభవం గల వైద్యులచే ఎంఆర్ఆర్ దయాగ్నస్టిక్ క్లినిక్ ను ప్రజలందరూ ఆరోగ్యరీత్యా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. శ్రీజా రెడ్డి, డాక్టర్ కె. సృజన, డాక్టర్ ఎం. విష్ణువర్ధన్, మలిగిరెడ్డి రామానుజ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపిపిలు దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, గంధం సురేష్, కోట్ల జగదీశ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణారావు



**పెద్దపల్లి, మే 8 (జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మైదానంలో పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా స్థాయి టెన్నిస్ బల్ క్రికెట్ అండర్ 14,19,20 సీనియర్ టోర్నమెంట్ ను స్థానిక నాయకులతో మరియు క్రీడాకారులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు. అనంతరం క్రీడాకారులతో కలిసి మైదానంలో క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే విజయరమణారావు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలల అతిథి అధ్యాపకులను కొనసాగించాలి

**రఘునాథపాలెం, మే 8 (జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 1654 మంది అతిథి అధ్యాపకులను కొనసాగించాలనీ,ఉద్యోగ భద్రత కల్పించాలనీ,పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల జీతాని ఇవ్వాలనీ కోరుతూ ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర మాజీ గర్ల్స్ కన్వీనర్,అతిథి అధ్యాపకురాలు సాదిన్ని.రజిని, డి.వై.ఎఫ్.ఐ,ఎస్. ఎఫ్. ఐ ఆధ్వర్యంలో స్థానిక చిమ్మపూడి గ్రామానికి ఓ వివాహ కార్యక్రమానికి విచ్చేసిన కొత్తగూడెం శాసన సభ్యులు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని.సాంబశివరావుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యం.ఎల్.ఏతో పాటు సిపిఐ రాష్ట్ర నాయకులు భాగం.హేమంత్ రావు, సిపిఐ జిల్లా నాయకులు దండి.సురేష్, జానీమియ,మలేష్,డి.వై.ఎఫ్.ఐ,ఎస్.ఎఫ్.ఐ గ్రామ నాయకులు గాడిచర్ల.కోటేష్,గోపి,స్థానిక సీపీఐ, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మే 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, మే 8 (జనంసాక్షి) :** మే 17లోపు ల్కైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ల్కైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని, మే 5 నుంచి మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చని, మే 17 లోపు ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మీసేవ కేంద్రాల్లోని సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఇంటర్ లో గణితం లో 60 శాతం మార్పులు సాధించిన వారు, ఐటిఐ డ్రాఫ్ట్ మెన్(సివిల్) , డిప్లమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడిరచారు. ఎంపికైన అభ్యర్థులకు 50 పని దినాలలో శిక్షణ ఇస్తామని, శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు పదివేల రూపాయలు బీసీ అభ్యర్థులు 5000 రూపాయలు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 200500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని , మరిన్ని వివరాలకు 9849081489, 7032634404, 9441947339 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భూ సమస్యల సత్వర పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, మే 8 (జనంసాక్షి) :** భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారం వెలిదండ గ్రామంలో నిర్వహించిన సదస్సులలో పాల్గొన్నారు.రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్ తదితర వాటిని సందర్శించి, రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు.సదస్సులతో భేటీ అయ్యి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా భూభారతి విధివిధానాల గురించి, చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు. గానుగబండలో జరిగిన రెవెన్యూ సదస్సులో 69 దరఖాస్తులు, వెలిదండలో జరిగిన రెవెన్యూ సదస్సులో 269 దరఖాస్తులు రైతుల నుండి స్వీకరించటం జరిగిందని తెలిపారు.ఈ సదస్సులలో హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం వ్యాప్తి చేయెుద్దు

- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి, మే 8 (జనంసాక్షి) :** దేశ సరిహద్దుల వెంట ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా జిల్లాలో పోలీస్ శాఖ పౌరుల రక్షణ, శాంతిభద్రత రక్షణలో ముందస్తు భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ నరసింహ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో జిల్లా సెక్యూరిటీ సిబ్బంది డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది బస్టాండ్ లు, జాతీయ రహదారి, ఫ్లై ఓవర్లు, వ్యాపార సముదాయాలు, ముఖ్యమైన కూడళ్ల వద్ద హై సెక్యూరిటీ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా సిబ్బందిని అందరినీ అప్రమత్తం చేశామని, ప్రభుత్వ ఆదేశాల దృష్ట్యా పోలీసులకు సెలవులు రద్దు చేసి 24 గంటలు విధుల్లో ఉండేలా ఆదేశాలు జారీ చేశామన్నారు.

## పట్టాదారు పాస్‌బుక్ కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్టర్ చేయించుకోవాలి



**కల్లూరు, మే 8 (జనం సాక్షి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుంచి కల్లూరు మండలంలో ప్రారంభమైన నేపథ్యంలో పట్టాదారు పాస్ బుక్ కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్టర్ చేయించుకోవాలని మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదాభత్తుల రూప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 సంవత్సరం జనవరి ఒకటో తేదీ నాటికి డిజిటల్ సైన్ అయిన ప్రతి రైతు వారి ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం ఆధార్ లింక్ అయిన ఫోనుతో మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో రైతు గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడెంటిటీ నెంబర్ )కొరకు నమోదు చేసుకోవాలి అని సూచించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు లబ్ధి పొందాలంటే “ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్లో” 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని తెలిపారు.




- రూ.లక్షకు చేరువైన పసిడి
- వరుసగా నాలుగో రోజూ భారీగా పెరిగిన ధరలు

దేశంలో బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. వరుసగా నాలుగో రోజూ భారీగా పెరిగాయి. నాలుగు రోజుల్లో పసిడి 10 గ్రాములకు ఏకంగా రూ.4వేలకు పైగా ఎగిసింది. దీంతో తులం బంగారం మళ్లీ రూ.లక్షకు చేరువైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు, డాలర్‌తో రూపాయి మారకం రేటు, స్థానిక డిమాండ్ వంటి అంశాలు భారత్‌లో పసిడి ధరలపై ప్రభావం చూపుతున్నాయి. మే 8 నాటికి దేశంలోని ప్రధాన నగరాల్లో 24 క్యారెట్, 22 క్యారెట్ బంగారం ధరలు ఈ విధంగా ఉన్నాయి..

**ఆంధ్రా,తెలంగాణల్లో..**
- 24 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.99,600
- 22 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.91,300

వివిధ ప్రాంతాల్లో బంగారం ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ, స్థానిక జ్యువెలరీ షాపుల్లో మేకింగ్ ఛార్జీలు,జీఎస్టీ కారణంగా కొంత వ్యత్యాసం కనిపిస్తుంది. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు నేడు వరుసగా రూ.600, రూ.550 చొప్పున పెరిగాయి.

**చెన్నైలో..**24 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.99,600
- 22 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.91,300

చెన్నైలో బంగారం ధరలు ఇతర నగరాలతో పోలిస్తే కొంచెం ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ పోర్ట్ సౌకర్యాలు, డిమాండ్ ఈ ధరలను ప్రభావితం చేస్తున్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు నేడు వరుసగా రూ.600, రూ.550 చొప్పున పెరిగాయి.

ఢిల్లీలో..:24 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.99,750
- 22 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.91,450

ఢిల్లీలో బంగారం ధరలు రవాణా ఖర్చులు, స్థానిక ట్యాక్స్‌ల కారణంగా కొంత ఎక్కువగా ఉన్నాయి. అయితే ఈ నగరంలో బంగారం కొనుగోలుదారులు హాల్‌మార్క్ ఆభరణాలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు నేడు వరుసగా రూ.600, రూ.550 చొప్పున పెరిగాయి.

**ముంబైలో..:**- 24 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.99,600
- 22 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.91,300

ముంబైలో బంగారం ధరలు స్థానిక డిమాండ్, జ్యువెలరీ డిజైన్‌లపై ఆధారపడి మారుతూ ఉంటాయి. ఈ నగరంలో బంగారం కొనుగోలు చేసే ముందు పలు జ్యువెలరీ షాపుల ధరలను సరిపోల్చడం మంచిది. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు నేడు వరుసగా రూ.600, రూ.550 చొప్పున పెరిగాయి.

**బెంగళూరులో..:**24 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.99,600
22 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.91,300


బెంగళూరులో బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి, కానీ స్థానిక ఆర్థిక పరిస్థితులు, ఫెస్టివల్ సీజన్ డిమాండ్ ఈ ధరలను ప్రభావితం చేయవచ్చు. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు నేడు వరుసగా రూ.600, రూ.550 చొప్పున పెరిగాయి.

### వెండి ధరలు ఇలా..

దేశవ్యాప్తంగా వెండి ధరల్లో నేడు ఎలాంటి మార్పు లేదు. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి కేజీ ధర రూ.1,11,000 వద్ద, ఢిల్లీ ప్రాంతంలో రూ.99,000 వద్ద కొనసాగుతోంది.


# ఫ్లాట్‌గా సూచీలు

### స్వల్ప నష్టాల్లో దేశీయ మార్కెట్



జనంసాక్షి:దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గడిచిన సెషన్‌తో పోలిస్తే గురువారం స్వల్ప నష్టాల్లో కదలాడుతున్నాయి. ఈ రోజు ఉదయం 09:30 సమయానికి నిఫ 22 పాయింట్లు నష్టపోయి 24,391కు చేరింది. సెన్సెక్స్ 29 పాయింట్లు దిగజారి 80,701 వద్ద ట్రేడవుతోంది. అమెరికా డాలర్ ఇండెక్స్ 99.71 పాయింట్ల వద్దకు చేరింది. బ్రెంట్ క్రూడ్‌ఆయిల్ బ్యారెల్ ధర 61.55 అమెరికన్ డాలర్ల వద్ద ఉంది. యూఎస్ 10 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు 4.29 శాతానికి చేరాయి. అమెరికా మార్కెట్లు గడిచిన సెషన్‌లో గతంతో పోలిస్తే లాభాల్లో ముగిశాయి. ఎస్ అండ్ పీ గత సెషన్‌తో పోలిస్తే 0.43 శాతం లాభపడింది. నాస్‌డాక్ 0.27 శాతం ఎగబాకింది. భారత త్రివిధ దళాల సహాయంతో ఆర్మీ బలగాలు నిన్న పాకిస్థాన్‌లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై దాడి చేశాయి. పరస్పర దాడులకు సంబంధించిన పరిస్థితులు త్వరగా సద్దుమనిగితే మార్కెట్ ప్రభావం పరిమితం కావచ్చని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఈ ఆపరేషన్ స్టాక్ మార్కెట్‌పై పెద్దగా ప్రభావం చూపే అవకాశం లేదని కొందరు చెబుతున్నారు. పరిస్థితులు త్వరితగతిన నియంత్రణలోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం. ఇలాంటి ఆపరేషన్‌ల ప్రభావానికి తాత్కాలికంగా మార్కెట్లు ఒడిదొడులకులకు లోనైనా భవిష్యత్తులో తప్పకుండా పెరుగుతాయని స్పష్టం చేస్తున్నారు.




# దేశంలో వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య ఎంతంటే..



జనంసాక్షి:టెలికాం సేవల వినియోగదారుల్లో వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య మార్చిలో పెరిగి మొత్తం 116.37 కోట్లకు చేరుకుంది. ఇది ఫిబ్రవరిలో 116.33 కోట్లుగా ఉంది. ఈమేరకు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) వివరాలు వెల్లడించింది. ముఖ్యంగా గ్రామీణ సబ్ స్క్రిప్షన్లు పెరగగా, పట్టణ సబ్ స్క్రిప్షన్లు స్వల్పంగా తగ్గాయని తెలిపింది. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్‌లు భారత టెలికాం పరిశ్రమలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ చందాదారుల చేరికల్లో అగ్రగామిగా నిలిచాయి. భౌగోళికంగా ఢిల్లీ సర్వీస్ సెంటర్ అత్యధిక టెలి-సాంద్రతను కలిగి ఉంది. అంటే యూనిట్ ప్రాంతంలో అత్యధిక సంఖ్యలో మొబైల్ చందాదారులను కలిగి ఉండడం. బిహార్ అతి తక్కువ టెలి-సాంద్రతను నమోదు చేసింది. పెరుగుతున్న సబ్‌స్రైబర్ల సంఖ్య దేశంలో కొనసాగుతున్న డిజిటల్ పరివర్తనను హైలైట్ చేస్తుంది. ఎక్కువ మంది గ్రామీణ వినియోగదారులు ఇంటర్‌నెట్‌ను వినియోగిస్తున్నారు. యూజర్ డెమోగ్రాఫిక్స్, నెట్‌వర్క్ డిమాండ్లకు సంబంధించి టెలికాం ఆపరేటర్లు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది చూడాల్సి ఉంది. వైర్‌లెస్ సబ్‌స్రైబర్ల సంఖ్య పెరగడం చాలా అంశాలను ప్రభావితం చేస్తుంది. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో మెరుగైన కనెక్టివిటీకి అవకాశం అందిస్తుంది. ఆన్‌లైన్ బ్యాంకింగ్, విద్య, ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ సేవలు ఎక్కువ మంది పొందేందుకు వీలవుతుంది. ఈ-కామర్స్, ఫిన్ టెక్, డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగాలు వృద్ధి చెందుతాయి. మొబైల్ వినియోగదారులకు సేవలందించే వ్యాపారాలు.. ముఖ్యంగా మొబైల్ అప్లికేషన్లు, స్ట్రీమింగ్ సేవలు, డిజిటల్ సర్వీసులు పెరుగుతాయి.

# 1500 మంది ఉద్యోగాలు ఊస్ట్..

- ప్రముఖ కంపెనీలో లేఆఫ్స్



జనంసాక్షి:ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల మధ్య దీర్ఘకాలిక సుస్థిరతను నిర్ధారించే లక్ష్యంతో ప్రముఖ ఆడిటింగ్ సంస్థ ప్రైస్‌వాటర్‌హౌజ్‌కూపర్స్(పీడబ్ల్యూసీ) 1500 మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించింది. కంపెనీ తాజా నిర్ణయంతో యూఎస్ కార్యకలాపాలపై ప్రభావం పడుతుందని కొందరు విశ్లేషిస్తు న్నారు. ఈ ఉద్యోగుల తొలగింపు దాని మొత్తం సిబ్బందిలో 2 శాతంగా ఉంది. ఆడిట్, ట్యాక్స్ విభాగాలకు చెందిన బాధిత ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ టీమ్స్ మీటింగ్ ద్వారా లేఆఫ్స్ సమాచారం అందించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. ప్రస్తుత వ్యాపార డిమాండ్లకు అనుగుణంగా కంపెనీ తన శ్రామిక శక్తిని సమీకరించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. మారుతున్న మార్కెట్ పరిస్థితుల మధ్య దీర్ఘకాలిక సుస్థిరతను నిర్ధారించే లక్ష్యంతో ఆలోచనాత్మకంగానే ఈ చర్య తీసుకున్నట్లు సంస్థ పేర్కొంది. ఆర్థిక అనిశ్చితి, మారుతున్న ఖాతాదారుల డిమాండ్లు, పునర్నిర్మాణ ప్రయత్నాలు వంటి అంశాలను హైలైట్ చేస్తూ డెలాయిట్, కేపీఎంజీ వంటి సంస్థలు కూడా ఈ ఏడాది ప్రారంభంలో ఉద్యోగుల తొలగింపును ప్రకటించాయి. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, మార్కెట్ తీరుకు అనుగుణంగా సంస్థలు మారుతున్నాయి. తొలగింపులతో ప్రభావితమైన ఉద్యోగులు తిరిగి కొలువు సాంపాదించాలంటే సవాళ్లను ఎదుర్కోకతప్పదని కొందరు భిప్రాయపడుతున్నారు. అకౌంటింగ్, ఫైనాన్షియల్ కన్సల్టింగ్ రంగంలో ఉపాధి అవకాశాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలు అభివృద్ధి చెందాల్సి ఉంటుంది. పెరిగిన ఆటోమేషన్, వ్యాపార వ్యూహాలతో ఆడిట్, ట్యాకేషన్ నిపుణులు డేటా అనలిటిక్స్, అడ్వైజరీ సర్వీసులు లేదా ప్రత్యేక ఫైనాన్స్ రంగాల్లో కొత్త అవకాశాలకు అనుగుణంగా మారవలసి ఉంటుంది.

## 27 ఎయిర్‌పోర్ట్‌లు.. 430 విమానాలు

# నిలిపివేత



జనంసాక్షి:పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ దాడి చేసిన నేపథ్యంలో స్థానిక విమానాశ్రయాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. దేశంలోని ఉత్తర, పశ్చిమ, మధ్య ప్రాంతాల్లోని 27 విమానాశ్రయాలు మే 10 వరకు వాణిజ్య కార్యకలాపాలను నిలిపేస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో విమాన ప్రయాణాల్లో అంతరాయం ఏర్పడనుంది. ఈ చర్య ఫలితంగా భారతీయ విమానయాన సంస్థలకు చెందిన 430 ఎయిర్‌క్రాఫ్ట్‌లు రద్దు అయినట్లు తెలిసింది. ఇది దేశంలోని మొత్తం షెడ్యూల్డ్ విమానాల్లో 3%గా ఉంది. ఈ ప్రభావం ఒక్క ఇండియాకు మాత్రమే పరిమితం కాలేదు. పాకిస్థాన్‌లోని విమానయాన సంస్థలు కూడా 147 విమానాలను రద్దు చేయాల్సి వచ్చింది. ఇది వారి రోజువారీ షెడ్యూల్‌లో 17%గా ఉంది. శ్రీనగర్, జమ్మూ, లేహ్, చండీగఢ్, అమృత్‌సర్, లుధియానా, పాటియాలా, బటిండా, హల్వారా, పఠాన్‌కోట్, భుంతర్, సిమ్లా, గగ్గల్, ధర్మశాల, కిషన్‌గఢ్, జైసల్మేర్, జోద్‌పూర్, బికనీర్, ముంద్రా, జామ్‌నగర్, రాజ్‌కోట్, పోర్‌బందర్, కాండ్లా, గ్వాలియర్, హిండన్ సహా కీలక వ్యూహాత్మక విమానాశ్రయాలను మూనివేస్తున్నట్లు చెప్పారు. విమాన రాకపోకల్లో అంతరాయాలను తగ్గించడానికి సంస్థలు పని చేస్తున్నట్లు తెలిపాయి. విదేశీ విమానయాన సంస్థలు సున్నితమైన జోన్లలో కార్యకలాపాలను పూర్తిగా నిలిపేసి ముంబై, అహ్మదాబాద్ మీదుగా ప్రయాణించే ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకున్నాయి. విమానయాన సంస్థలు షెడ్యూళ్లను సర్దుబాటు చేయడానికి, ప్రభావిత ప్రయాణీకులకు వసతి కల్పించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రయాణీకుల ప్రయాణాల్లో ఆలస్యం అనివార్యం అవుతుంది.

### ఆర్మీ సిబ్బందికి ఎయిర్ ఇండియా తోడ్పాటు

జనంసాక్షి:పాకిస్తాన్‌తో నెలకొన్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో సెలవులు రద్దు చేసుకుని విధులకు వస్తున్న భారత సాయుధ దళాల సిబ్బందికి తోడ్పాటు అందించేందుకు ఎయిర్ ఇండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానయాన సంస్థలు ముందుకు వచ్చాయి.ప్రయాణాల కోసం తమ వద్ద టికెట్లు బుకింగ్ చేసుకున్న ఆర్మీ సిబ్బంది టికెట్లను రద్దు చేసుకుంటే ఉచిత రీషెడ్యూల్ లేదా పూర్తి రీఫండ్స్ అందించనున్నట్లు ప్రకటించాయి. పహల్గాం ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ ప్రతీకారం తీర్చుకుంది. భారత సాయుధ దళాలు బుధవారం ఉదయం పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద లక్ష్యాలపై మిస్సైల్ దాడులు జరిపింది. భారత్ జరిపిన ఈ మెరుపు దాడిలో దాదాపు 30 మంది పాకిస్తాన్ ఉగ్రవాదులు మరణించారు. 60 మంది గాయపడ్డారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పారా మిలటరీ బలగాల సెలవులన్నింటినీ రద్దు చేయాలని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. సెలవులో ఉన్న బలగాలను వెంటనే విధులకు రప్పించాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు. సీఆర్‌పీఎఫ్ బీఎస్‌ఎఫ్ ఐటీబీపీ సహా అన్ని పారామిలిటరీ బలగాలు తక్షణమే విధులకు హాజరు కావాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఆర్మీ సిబ్బంది ఇప్పటికే బుక్ చేసుకున్న విమాన టికెట్లను ఎటువంటి అదనపు రుసుములు లేకుండా రద్దు చేసుకునేందుకు, రీ షెడ్యూల్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తోంది."ప్రస్తుత పరిస్థితుల్లో ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానాలలో డిఫెన్స్ కోటా కింద 2025 మే 31 వరకు టికెట్లు బుక్ చేసుకున్న సిబ్బందికి తమ డ్యూటీ కమిట్మెంట్లకు మద్దతుగా 2025 జూన్ 30 వరకు విమానాలను రీషెడ్యూల్ చేయడంపై పూర్తి రీఫండ్, వన్ టైమ్ మినహాయింపును అందిస్తున్నాం" అని ఎయిరిండియా ఒక పోస్ట్‌లో తెలిపింది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ కూడా ఇలాంటి పోస్ట్‌ను షేర్ చేసింది.

## ఎఫ్‌డీఏ వ్యాక్సిన్స్ విభాగం హెడ్‌గా ఇండియన్ అమెరికన్



వాషింగ్టన్: అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) వ్యాక్సిన్ విభా గం సెంటర్ ఫర్ బయోలాజిక్స్ ఎవా ల్యుయేషన్ అండ్ రీసెర్చ్ (సీబీఈఆర్) డైరెక్టర్‌గా భారత సంతతికి చెందిన హెమటాలజిస్ట్-ఆంకాలజిస్ట్ వినయ్ ప్రసాద్ నియమితులయ్యారు. ఎఫ్‌డీఏ కమిషనర్ మార్టి మకారీ ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రసాద్‌కు మెడిసిన్‌లో సుదీర్ఘమైన, విశిష్టమైన చరిత్ర ఉందని, ఆయన ఆంకాలజీలో విస్తృతమైన పరిశోధనలు చేశారని మకారీ పేర్కొన్నారు.సీబీఈఆర్.. ఎఫ్‌డీఏ కింద ఉన్న టీకాలు, ఔషధాలను పర్యవేక్షిస్తుంది. ప్రసాద్ గతంలో ఎఫ్‌డీఏను, కోవిడ్-19 వాక్సిన్స్, మాస్క్ ఆదేశాలను తీవ్రంగా విమర్శించడం గమనార్హం. కోవిడ్ సమయంలో ప్రసాద్ తన బ్లాగులో, సోషల్ మీడియా వేదికలపై సీబీఈఆర్ అప్పటి డైరెక్టర్ మార్క్స్ నాయకత్వాన్ని తీవ్రంగా ఖండించారు. పాఠశాల మూసివేతలు, మాస్క్ విధానాలు, కోవిడ్ -19 బూస్టర్ షాట్‌ను వ్యతిరేకించారు. అందుకు ప్రస్తుత ఎఫ్‌డీఏ కమిషనర్ డాక్టర్ మార్టి మకారీ నుంచి ప్రశంసలు అందుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రసాద్ నియమాకంపై సీబీఈఆర్ మాజీ డైరెక్టర్ పీటర్ మార్క్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కాగా, సీబీఈఆర్ డైరెక్టర్‌గా ప్రసాద్ నియామకం తరువాత వ్యాక్సిన్ తయారీ సంస్థ మోడెర్నా (నాస్డాక్: ఎంఆర్‌ఎన్‌ఏ) షేర్లు సుమారు 10 శాతం క్షీణించాయి. ఫైజర్ షేర్లు 3 శాతం తగ్గాయి. సరెప్టా థెరప్యూటిక్స్, టేషా జీన్ థెరపీస్ వంటి చిన్న జన్యు చికిత్స సంస్థలు తీవ్రమైన నష్టాలను చవిచూశాయి. సుమారు 20% పడిపోయాయి. చికాగో విశ్వవిద్యాలయం నుంచి వైద్య పట్టా పొందిన ప్రసాద్.. నేషనల్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో సేవలందించారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో ఎపిడెమియాలజీ ప్రొఫెసర్‌గా పనిచేశారు.

## పాక్ మంత్రి వింత సమాధానం

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' విజయవంతమైంది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్తాన్ భూభాగంలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై భారత దళాలు మెరుపు దాడులు చేశాయి. ఇందుకు తామూ సమర్థవంతంగా ప్రతిఘటించామంటూ పాకిస్తాన్ ప్రకటించుకుంది. రాఫెల్స్ సహా ఐదు భారత యుద్ధ విమానాలను తమ బలగాలు కూల్చివేశాయంటూ సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం చేసింది. అయితే దీనిపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పందించారు. భారత యుద్ధ విమానాలను పాకిస్తాన్ బలగాలు కూల్చివేశాయంటూ సోషల్ మీడియాలో చేసిన ఫేక్ ప్రచారాన్ని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కప్పిపుచ్చే ప్రయత్నం చేశాడు. పాకిస్తాన్ తన వాదనను నిరూపించడానికి ఏదైనా ఆధారాలు ఉన్నాయా అని సీఎన్‌ఎన్ ఇంటర్వ్యూలో విలేకరి అడిగ్గా ఆసిఫ్ వింత సమాధానం ఇచ్చాడు. 'అదంతా ఇండియన్ సోషల్ మీడియాలోనే తప్ప మన సోషల్ మీడియాలో కాదు. జెట్ విమానాల శిథిలాలు వారి వైపు పడ్డాయి. ఇదంతా భారత మీడియాలోనే ఉంది' అని వింతగా బదులిచ్చారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిగా తామూ రెండు రాఫెల్ జెట్‌లు, ఒక సు-30తో సహా మూడు భారత వైమానిక దళ యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు పాకిస్తాన్ పేర్కొంది. అయితే, ఈ వాదనలను భారత్ నిర్ద్వంద్వంగా ఖండించింది. కార్యకలాపాల సమయంలో ఐఏఎఫ్ విమానాలు ఏవీ కోల్పోలేదని పేర్కొంది. ఇదంతా ఫేక్ ప్రచారమని తెలిపింది. పాకిస్తాన్ చేస్తున్నది ఫేక్ ప్రచారమని భారత ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెకింగ్ యూనిట్ నివేదించింది. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా బహవల్ పూర్ సమీపంలో భారత రాఫెల్ జెట్ ను పాకిస్థాన్ కూల్చివేసిందంటూ సోషల్ మీడియా షేర్ చేసిన ఫోటో 2021లో జరిగిన ప్రమాదానికి సంబంధించినదని తెలిపింది.


### ఉత్తరాఖండ్ కూలిన హెలికాప్టర్..

**ఆరుగురు టూరిస్టులు మృతి**

**డెహ్రాడూన్(జనంసాక్షి):** ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పర్యాటకులతో వెళ్తున్న ఓ హెలికాప్టర్ కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదంలో ఆరుగురు పర్యాటకులు మృతి చెందారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరకాశీలో గంగోత్రి వైపు వెళ్తున్న ఒక ప్రైవేటు హెలికాప్టర్ కూలిపోయింది గురువారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసు కుంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.ప్రమాద సమయంలో హెలీకాప్టర్‌లో ఏడుగురు ప్రయాణికులు ఉన్నారు. వారిలో ఆరుగురు మృతి చెందగా.. ఒకరికి గాయాలయ్యాయి. కాగా ఘటనలో అనంతపురం ఎంపీ లక్ష్మీనారాయణ సోదరి వేదవతితో పాటు విజయారెడ్డి అనే మహిళ ఈ ప్రమాదంలో మృతిచెందినట్లు అధికారులు నిర్ధరించారు. వేదవతి భర్త భాస్కర్ గాయాలతో బయటపడ్డారు. దీంతో ఆయన్ను చికిత్స నిమిత్తం రుషికేశ్ ఎయిమ్స్‌కు తరలించారు.

# లాహోర్‌ను వీడండి..

### తమ పౌరులకు అమెరికా హెచ్చరిక




పాక్ ఉన్న తమ పౌరులు వెంటనే వెనక్కి వచ్చేయాలని అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో అగ్రరాజ్యం అమెరికా అప్రమత్తమైంది. ఈ మేరకు పాక్‌లోని తమ పౌరులు, దౌత్యవేత్తలను అప్రమత్తం చేసింది. వెంటనే లాహోర్‌ను వీడి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ఈ మేరకు లాహోర్‌లోని యూఎస్ ఎంబసీ సూచనలు జారీ చేసింది. లాహోర్‌లో విమానాశ్రయం మూసివేయడంతో దౌత్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అమెరికా సూచించింది.కాగా, మరిన్ని సైనిక దాడులకు సిద్ధంగా ఉన్నామని భారత రక్షణ శాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టం చేశారు. పీవోకేలో ఉగ్ర వాదులను వేటాడుతున్నామని ఆయన తెలిపారు. పాకిస్థాన్ గగనతల రక్షణ వ్యవస్థలే లక్ష్యంగా భారత్ ప్రతీకార దాడులు చేస్తోంది. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసమైనట్లు తెలుస్తోందని భారత్ ఇప్పటికే వెల్లడించింది. పాకిస్థాన్ మిస్సైళ్లను భారత దళాలు కూల్చివేశాయి.యాంటి మిస్సైల్ సిస్టమ్ ద్వారా పాకిస్థాన్ మిస్సైళ్లను గాల్లోనే భారత్ పేల్చేసింది. ఎస్-400 మిస్సైళ్లను ఉపయోగించి పాక్‌కు భారత్ బుద్ధి చెప్పింది. గత రెండు రోజులుగా భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లతో దాడులకు పాకిస్థాన్ యత్నిస్తుండగా, వీటిని భారత రక్షణ వ్యవస్థలు సమర్థంగా అడ్డుకుంటున్నాయి. ఈ క్రమంలోనే లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ధ్వంసమైనట్లు తెలిసిందని భారత రక్షణశాఖ వెల్లడిచింది.

## పీసీబీకి చావు దెబ్బ!

### రావల్పిండి స్టేడియంపై డ్రోన్ దాడి?..పీఎస్ఎల్‌పై నీలినీడలు!

పహల్గామ్ ఉగ్రదాడికి బదులిచ్చేందుకు భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది. మంగళవారం అర్ధరాత్రి తర్వాత భారత సైన్యం ఉ?గ్రవాద స్థావరాలే లక్ష్యంగా మెరుపు దాడులు చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు ధ్వంసమయ్యాయి. ఇందుకు బదులుగా పాకిస్తాన్ సరిహద్దుల వెంట కాల్పులకు తెగబడటంతో పాటు.. మిసైళ్లతో దాడికి దిగింది. ఇందుకు భారత సైన్యం ధీటుగా బదులిస్తోంది. యాంటీ మిసైల్ స్టిసమ్‌తో గాల్లోనే పాక్ క్షిపణులను పేల్చివేసింది. ఇందులో భాగంగా లాహోర్, రావల్పిండిలోని పాక్ సైనిక స్థావరాలపై దాడులు చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో రావల్పిండి క్రికెట్ స్టేడియం సమీపంలో భారత్ డ్రోన్ అటాక్ జరిగినట్లు తెలుస్తోంది. మైదానానికి దగ్గర్లోనే దాడి జరిగినట్లు సమాచారం. కాగా ఇక్కడే గురువారం రాత్రి పాకిస్తాన్ సూపర్ లీగ్ మ్యాచ్ జరగాల్సి ఉంది. బాబర్ ఆజం కెప్టెన్సీలోని పెషావర్ జల్మీ- డేవిడ్ వార్నర్ సారథ్యంలోని కరాచీ కింగ్స్ మధ్య మ్యాచ్ నిర్వహించేందుకు పాక్ క్రికెట్ బోర్డు షెడ్యూల్ ఖరారు చేసింది. అయితే, స్టేడియానికి దగ్గర్లోనే డ్రోన్ దాడి జరగడంతో అప్రమత్తమైన పాక్ బోర్డు.. క్రికెటర్లు రావల్పిండి విడిచి వెళ్లిపోవాలని ఆదేశించినట్లు వార్తలు వస్తున్నాయి. పాకిస్తాన్‌కు చెందిన ఓ జర్నలిస్టు సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.డ్రోన్ దాడి నేపథ్యంలో అత్యవసరంగా సమావేశమైన పీసీబీ అధికారులు పీఎస్‌ఎల్ కొనసాగింపు , వేదికల మార్పు తదితర అంశాల గరించి చర్చినట్లు తెలుస్తోంది. కాగా న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, జింబాబ్వే తదితర దేశాలకు చెందిన పలువురు క్రికెటర్లు ప్రస్తుతం పాక్‌లోనే ఉన్నారు. మరోవైపు.. భారత్- పాక్ పరస్పర దాడుల నేపథ్యంలో తమ పౌరులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అమెరికా చెప్పడం పరిస్థితుల తీవ్రతకు అద్దం పడుతోంది.ఇలాంటి సమ యంలో పాక్ టీ20 లీగ్ కొనసాగకపోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# రాజన్న ఆలయ అభివృద్ధి నివేదికలపై రహస్యం ఎందుకు?

## అంచనా బడ్జెట్ ఎంత? నిర్మాణాన్ని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 8 (జనంసాక్షి)




తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయం మూసివేస్తామనే ప్రకటనతో వేములవాడ లోని చిరు వ్యాపారులు, భక్తుల మీదే ఆధారపడే వ్యాపారస్తులు తీవ్ర మనోవేదన గురవుతున్నారని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. గురువారము ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ మూలవాగు నుండి రాజన్న ఆలయం వరకు ప్రధాన రహదారి విస్తరణ 243 తో గెజిట్ నోటిఫికేషన్ ప్రకటించి ఇప్పుడు 315 అని ఎందుకు చెబుతున్నారని ఆయన ప్రశ్నించారు. అసలు ఎక్కడి నుండి ఎక్కడికి వరకు విస్తరణ చేస్తున్నారు అర్థం కావడం లేదు. ప్రజల మనసు గెలుచుకునేలా పాలన అందించాలన్నారు. అభివృద్ధినీ స్వాగతిస్తమని ప్రజలకు,రాజన్న భక్తులకు ఇబ్బందులకు గురిచేసే విధంగా చర్యలు ఉంటే తప్పనిసరిగా ప్రతిపక్షంగా ప్రశ్నిస్తమన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధిలో అభివృద్ధి డిపిఆర్ ప్రాజెక్ట్ వివరాలను ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారని, అభివృద్ధి నివేదికలను కూడా ఎందుకు రహస్యంగా ఉంచుతున్నారని ప్రశ్నించారు. వేములవాడ అంటేనే ప్రసిద్ధి చెందిన రాజన్న ఆలయమని,పాత తెలంగాణ, నిజం స్టేట్ కర్ణాటక, బీదర్ లలో అతిపెద్ద దేవాలయమన్నరు. అలాంటి ఈ విశిష్టత కలిగిన దేవాలయాన్ని 1979 లో పునర్ నిర్మాణం చేశారు. స్థానిక ఎమ్మెల్యే అది శ్రీనివాస్ ఆలయం మూసి వేసి అభివృద్ధి చేస్తాను అంటే భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయన్నారు. ఇదీ ఏమి వారి పర్సనల్ ప్రాపర్టీ కాదు. ఒక ప్రసిద్ధిగాంచిన దేవాలయమని,దైవ సేవలో వ్యక్తిగత అభిప్రాయాల కన్నా ఆగమ శాస్త్రం వారి సలహాలతో ప్లాన్ చేయాలని వారికి సూచిస్తున్నామన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు 33ఎకరాల స్థలం సేకరించి ఈ ప్రాంతం అభివృద్ధి చేయాలని సీఎం కేసీఆర్ నాయకత్వంలో మీటింగ్ ఏర్పాటు చేసి అభిప్రాయాలు తీసుకొని అన్ని వర్గాల ప్రజలతో చర్చలు జరిపిన తర్వాతనే అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆలయ విస్తరణను సీక్రెట్ గా పెట్టాల్సిన అవసరం ఏముందనీ ఆయన ప్రశ్నించారు. ఇంట్లో పెళ్లి చేయాలంటానే అబ్బాయి, అమ్మాయిల అభిప్రాయం తీసుకుంటారు. అలాంటిది ఎవరికి తెలియకుండా, కనీసం రాజన్న ఆలయ ఉద్యోగులు, బ్రాహ్మణుల కూడా పరిగణలోకి తీసుకోకుండా అభివృద్ధి నివేదికల తయారీ జూన్ 15న ఆలయాన్ని మూసివేస్తామని ప్రకటన ఎంతవరకు సమంజసమన్నారు. బంద్ ప్రకటనతో రాజన్న సన్నిధికి వచ్చే భక్తులు, అవసరాల మీద ఆధారపడి వేలాది కుటుంబాలు జీవనోపాధి పొందుతుండగా ఆందోళన చెందుతున్నారని వారికి కనీసం ప్రభుత్వం తరపున స్పష్టత ఇవ్వాలన్నారు. ఆలయ ప్లాన్, కోటి లింగాలను తీసేస్తాం, గోడలను జరుపుతాం అని అంటున్నారు. మీ ఇష్టం వచ్చినట్లు చేసుకుంటూ పోతే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయన్నారు. ఆగమ శాస్త్ర నిపుణుడిని, స్థాపతిని నియమించారా..? డబ్బులు ఎక్కడి నుండి వస్తాయి. ప్రభుత్వం నుండి వస్తాయా,గుడి ఎఫ్డి నుండి తీస్తారా వివరణ ఇవ్వాలన్నారు. రాజన్న ఆలయానికి సుమారుగా రూ 110కోట్ల రూపాయలు ఫిక్స్ డిపాజిట్లు ఉన్నాయని చెప్పారు. ఇందులో రిటైర్డ్ ఎంప్లాయిస్ రూ 75 కోట్లు వడ్డీతో రిటైర్డ్ ఉద్యోగుల జీతభత్యాలు ఇస్తున్నారని రూ 18 కోట్లతో వచ్చే వడ్డీతో స్వామివారి నిత్య పూజలు వాటికి ఖర్చు చేస్తున్నారని చెప్పారు. మరో జనరల్ ఫిక్స్ డిపాజిట్లు రూ 20 కోట్ల వరకు ఉన్నాయని తెలిపారు. ఇవి కాకుండా ప్రత్యేకంగా అన్నదాన కోసం రూ 20కోట్లతో వచ్చే వడ్డీ ద్వారా భక్తులకు నిత్యాన్నదానం జరుగుతుందన్నారు. ఇందులో స్వామివారి డిపాజిట్లను తీసి అభివృద్ధి చేస్తామని చెబుతున్న మాటలు మా వరకు వచ్చాయన్నారు. వీటిలో ఏ ఫిక్స్ డిపాజిట్లు తీస్తారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కోడే మొక్కులు భీమేశ్వరలయంలో ఎలా చేస్తారు,అక్కడ ధ్వజస్తంభం ఉందా,నెల రోజుల్లో అన్ని ఏర్పాట్లు ఎలా చేస్తారన్నారు. రూ 6 కోట్ల పనులే ఇంతవరకు పూర్తి చేయకుండా బద్దిపోచమ్మ ఆలయం పూర్తి పనులు కాలేదని, మరి రాజన్న ఆలయాన్ని ఎట్లా అభివృద్ధి చేస్తారూ చెప్పాల్సిన అవసరం మీకు ఉందన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా బద్ధి పోచమ్మ ఆలయాన్ని తీసుకొని తర్వాత రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేయండనీ,పాలకులు మారితే గుడి పరిస్థితి ఏంటి ఈ ప్రాంత ఎమ్మెల్యేగా మీరు చెప్పాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఖజానాలో డబ్బులు లేవని చెబుతున్న క్రమంలో పనులు ఎలా మొదలు పెడుతారన్నారు. వేములవాడ పట్టణ భవిష్యత్తు,రాజన్న ఆలయం మీదనే ఉందని, కరోనా సమయంలో ప్రజల కష్టాలను చూశాం అందరితో మాట్లాడి పనులు ఎలా చేస్తారో చెప్పాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పనులు చేయాలని, సమ్మక్క సారక్క జాతర వస్తున్న క్రమంలో భక్తులు పెరుగుతారు,సమ్మక్క జాతరతో ఆలయానికి రూ120కోట్ల ఆదాయం వస్తుందన్నారు. అక్టోబర్, నవంబర్, డిసెంబర్, జనవరిలో రెట్టింపు ఆదాయం పెరుగుతుందని, మీకు మీరుగా అభివృద్ధి చేస్తున్న క్రమంలో ఆలయము మూసివేస్తామని చెప్తే ఎలా అన్నారు. అన్ని విధాలుగా ఆలోచించి పనులు మొదలు పెట్టండని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ తరపున గుడి అభివృద్ధికి సహకరిస్తాం కానీ క్లారిటీ లేకుండా పనులు చేస్తా అంటే ప్రజల పక్షాన నిలబడతామనారు. గుడి అభివృద్ధి చేయాలంటే దర్శనాలు బందు చేయవద్దు. పుర ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు అందరినీ పిలిచి మాట్లాడాలన్నారు. రోడ్డు వెడల్పు అంశంలో బలవంతం చేయడం కరెక్ట్ కాదని, గుడి అభివృద్ధి పూర్తి అయిన తర్వాత రోడ్డు వెడల్పు చేయండన్నారు. దేవుని కన్నా ఎవరు గొప్ప కాదు. అనవసరంగా ఎమ్మెల్యే పాపం మూటగట్టుకోకూడదన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి,రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, ప్యాక్స్ చైర్మన్ రామ్మోహన్,మాజీ కౌన్సిలర్లు సిరిగిరి చందు, గోలి మహేష్, జోగిని శంకర్, సీనియర్ నాయకులు ప్రసాద్ రావు, నరాల దేవేందర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, మల్లేశం, అంజద్ పాషా, వాసాల శ్రీనివాస్, గుడిసె సదానందం, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిబిల్ స్కోర్ తప్పనిసరి నిబంధనను తొలగించాలి

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వినూత్నంగా చెవిలో పూలు, చేతిలో చిప్పతో నిరసన

హైదరాబాద్, మే 8 (జనంసాక్షి)




రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ ను కీలకం చేయడం సరికాదని, సిబిల్ స్కోర్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్య నారాయణ రెడ్డి భవన్ నుండి వై జంక్షన్ వరకు చెవిలో పూలు, చేతిలో చిప్ప పట్టుకుని వినూత్నంగా నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని చెప్పిందని, రాష్ట్రంలోని 16.25 లక్షల మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత ఇప్పుడు కొత్తగా సిబిల్ స్కోర్ తప్పకుండ ఉండాలనే నిబంధనతో లక్షల మంది యువతను ఈ పథకానికి దూరమయ్యే అవకాశం ఉందని తెలిపారు. గతంలో ఏవైనా లోన్లు తీసుకుని కట్టనివారి అప్లికేషన్లు రిజెక్ట్ అయ్యే అవకాశం ఉందని, దరఖాస్తుదారుల లోన్ హిస్టరీ, సిబిల్ స్కోర్ వివరాలను బ్యాంకుల నుంచి సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వాటి ఆధారంగా 40% అప్లికేషన్లు రిజెక్ట్ అయ్యే అవకాశముందన్నారు. ఉపాధి లేకపోవడం వల్లనే యువత ప్రైవేట్ లోన్స్, బెట్టింగ్ ఇతర యాప్స్ ల రూపంలో అప్పులు తీసుకుంటున్నారనీ, ఇలాంటి వారికి సిబిల్ స్కోర్ తగ్గుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిబిల్ స్కోర్ ఆలోచన విధానాన్ని విరమించుకోవాలన్నారు. ఎటువంటి నిబంధనలు పెట్టకుండా అందరికి ఉపాధి కల్పనకు ఈ స్కీమ్ ద్వారా డబ్బులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరుద్యోగులపై చిత్త శుద్ధి ఉంటే తక్షణమే ఈ నిబంధనను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా కాంగ్రెస్ తన ఎన్నికల ముసాయిదాలో ఇచ్చిన నిరుద్యోగ భృతి అమలు హామీని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్మరించారని వారు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.సత్య ప్రసాద్, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ షేక్ మహమూద్, హైదరాబాద్ జిల్లా ఉపాధ్య క్షుడు మాజీద్ అలీ ఖాన్, హేమంత్, జానీ, వెంకట్, ఖాజా పాషా, సతీశ్ కుమార్,జగన్, సీపీఐ హైదరా బాద్ జిల్లా నాయకులు చెట్టుకింది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తండ్రి చితికి నిప్పుపెట్టిన చిన్నారులు

## ములుకనూరులో భావోద్వేగకర ఘట్టం

భీమదేవరపల్లి, మే 08 (జనంసాక్షి)



: తండ్రి చితికి చిన్నారులు నిప్పుపెట్టిన ఈ ఘటన భీమదేవరపల్లి మండలంలోని ములుకనూరు గ్రామానికి చెందిన సుంచు సాంబరాజు (45) అనారోగ్యంతో గురువారం హనుమకొండలోని ఎంజీఎం ఆస్పత్రిలో మృతి చెందాడు. గత కొంతకాలంగా షుగర్ వ్యాధితో బాధపడుతున్న అతనికి ఒక కాలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పేద కుటుంబానికి చెందిన సాంబరాజు భార్య సమత, ఇద్దరు కూతుళ్లు అక్షిత (9), శ్రీ వర్షిణి (11) ఉన్నారు. కుమారులు లేని పరిస్థితిలో చిన్నారులే తండ్రి అంత్యక్రియల బాధ్యత చేపట్టడం గ్రామస్థులను ఉద్వేగానికి గురి చేసింది. తండ్రి చితికి ఇద్దరు కూతుళ్లు సమక్షంలో నిప్పు పెట్టారు. వారి ధైర్యాన్ని చూసిన గ్రామస్థులు కంటతడి పెట్టారు.

# సరస్వతీ పుష్కరాల కోసం భద్రత పటిష్టం

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (జనంసాక్షి)



: కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు మల్టీ జోన్ ఐజీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో దేవాలయ పరిసర ప్రాంతాలు,పార్కింగ్ ఏరియాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, భక్తుల క్యూ లైన్ లు, పుష్కర ఘాట్ల వద్ద భద్రతా చర్యలను ఐజీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు తెలంగాణతో పాటు, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్ నుంచి పెద్దఎత్తున భక్తులు హాజరవుతారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అంతకు ముందు కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న ఐజీకి దేవాలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం, భూపాలపల్లి, డీఎస్పీలు రామ్ మోహన్ రెడ్డి, సంపత్ రావు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మహాదేవ్ పూర్ సీఐ రాంచందర్ రావు, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలకు హాజరుకానున్న సీఎం

## విధుల నిర్వహణకు రోస్టర్ తయారీ అధికారులు ప్రోటోకాల్ విధులు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):



సరస్వతి పుష్కరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, అధికారుల విధుల నిర్వహణకు డ్యూటీ రోస్టర్ తయారు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం సరస్వతి పుష్కరాల విధులు, పనుల పర్యవేక్షణపై రెవెన్యూ, పంచాయతి రాజ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలతో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ తహసీల్దార్లు, ప్రోటోకాల్ విధులు, ఎంపీడీఓలు పారిశుధ్య విధులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఘాట్ వద్ద రెండు రోజుల్లో మొత్తం పారిశుధ్య పనులు పూర్తి చేసి పరిశుభ్రం చేయాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాల పర్యవేక్షణ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్యవేక్షణ చేయాలని అన్నారు. పుష్కర విధులు కేటాయించిన అధికారులు శుక్రవారం నుండి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని తెలిపారు. సమయం చాలా తక్కువ ఉందని పనులు, ఏర్పాట్లు ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. సరస్వతి మాతా విగ్రహం ప్రారంభోత్సవం, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్, ఉచిత అన్నదానం ఇలా ప్రతి అంశాన్ని పర్యవేక్షణ చేసేందుకు నియమించిన అధికారులు శుక్రవారం నుండి పటిష్ట పర్యవేక్షణ చేయాలని, వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి,
అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట, మే 8 (జనం సాక్షి)



రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని ఇటిక్యాల, కొత్తూరు, నెల్కివెంకటాపూర్, మోదెల, చందారం, దౌడెపల్లి, పాతకొమ్ముగూడెం, కొత్తకొమ్ము గూడెం, గంపలపల్లి, తిమ్మాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ, ఓ ఆర్ ఎస్ సౌకర్యాలు కల్పించడంతోపాటు అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్లను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు రశీదు జారీ చేయాలని, రైతులు, ధాన్యం వివరాలను ట్యాబ్లో నమోదు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు స్థానికంగా మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందని, ఈ క్రమంలో పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.

# గ్రామాల్లో అర్హుల పేర్లు డిస్ ప్లే చేయాలి



## అన్యాయం జరిగితే చర్యలు తప్పవు మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి,మే 08(జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ,రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా గురువారం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో అర్చకులు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఘనంగా స్వాగతం పలికి అనంతరం మంత్రి వీరభద్ర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ భాగంగా కొత్తకొండ లో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేత కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. 2014 నుంచి 2023 డిసెంబర్ వరకు పది సంవత్సరాలలో హుస్నాబాద్ నియోజకవర్గానికి 1237 డబుల్ బెడ్ రూంలు సెలక్షన్ చేయగా అందులో 443 మాత్రమే ప్రజలకు హ్యాండ్ ఓవర్ చేశారు. అ 443 లో 243 అప్పటి మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా ముల్కనూరులో ఇండ్లు కోలగొట్టుమని మనం హక్కులకు అప్పచెప్తే అవి పూర్తి చేశారని తెలిపారు. పది ఏళ్లలో నియోజకవర్గంలోని మండలాల్లో భీమదేవరపల్లి జీరో, సైదాపూర్ జీరో, ఎల్కతుర్తి జీరో,కొహెడ జీరో,అక్కన్నపేట జీరో, అన్నారు. నియోజకవర్గంలోని 200 ఇండ్లు మాత్రమే ఒక హుస్నాబాద్ టౌన్ లో 168 ఇండ్లు, ఒక సైదాపూర్ లో 20 ఇండ్లు ప్రోగ్రెస్ లో చూపించారన్నారు. ఎక్కడ ఒక ఇల్లు కట్టలేదు. ఈ సందర్భంగా నేను రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంది. సంబంధించి ఎంపిక ప్రక్రియ గ్రామాలలో వీటిని పేదలల్లో పేదలకు ఇవ్వాలి అన్నారు ఎందుకంటే ఇల్లు కావాలని చాల డిమాండ్ ఉంది. అర్హులు కూడా చాలామంది ఉన్నారు దానికి నేను ఒప్పుకుంటా, కానీ అందులో నియోజకవర్గానికి 3500 పూర్తిగా పంచలన్నప్పుడు జనాభా ప్రకారం 100 మందికి ఒకటి వస్తుంది. కానీ మళ్లీ రెండు నెలలకు మల్ల 3500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి. మల్ల నెక్స్ట్ ఇయర్ కు 3500 ఇందిరమ్మ ఇల్లు అందరికీ వస్తాయి. ఎవరైనా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల జోక్యంలో అధికారులు కానీ మా కార్యకర్తలైన లీడర్లైన బ్రోకర్లైన ఒక్క రూపాయి తీసుకున్నట్లయితే నేనే దగ్గరుండి క్రిమినల్ కేస్ పెడతానని అన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్న అన్ని హామీలు అమలు చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, కొత్తకొండ దేవస్థానం చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా,యూత్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ కొలుగూరి రాజు,ఆదరి రవి,బొజ్జపురి అశోక్ ముఖర్జీ, ఊస కోయిల ప్రకాష్,చిదురాల స్వరూప,పిడిచెట్టు కనకయ్య,గజ్జల రమేష్,చిట్కురి అనిల్, నగర బోయిన నాగరాజు, కాంతారావు, గజ్జల సురేష్, మురళి, సుదర్శన్ రెడ్డి, మాదుగుల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో చోరీ

రాయపర్తి,మే07(జనంసాక్షి):



పెద్దమ్మ తల్లి ఆలయంలో రెండు గంటలు చోరీ చేసిన ఘటన రాయపర్తి మండలం లోని కొత్తూరు గ్రామంలో చోటుచేసుకుంది. కొత్తూరు గ్రామ ముదిరాజ్ సంఘ అధ్యక్షులు భీమని యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నూతనంగా నిర్మించుకోగా అందులో ఉన్న రెండు గంటలను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రాత్రి చోరీ చేశారని తెలిపారు. వారిని వెంటనే పట్టుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ భీమని రమేష్,ఉపాధ్యక్షులు భీమని రమేష్,పెద్ద బొట్టు సింగారబోయిన వెంకన్న,చిన్న బొట్టు భీమని శ్రీనివాస్,అంబటి యాకయ్య,అంబటి కుమార్,మాహంకాళి ఎల్లయ్య,కొండ భాస్కర్,సింగారబోయిన భూపాల్,భీమని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపులో ఇబ్బందులు లేకుండా చూడాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 8 (జనంసాక్షి)



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కోనుగోలు చేసిన ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 244 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 1 లక్షా 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. గంభీర్రావుపేట్, రుద్రంగి,వీర్నపల్లి మండలాల్లో ధాన్యం కొనుగోలు ఇబ్బందులు వస్తున్నాయని, అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర రవాణా వాహనాలు, హామాలీల సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. రవాణా వాహనాలు సరఫరా చేయని పక్షంలో సంబంధిత కాంట్రాక్ట్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం కేటాయించిన ధాన్యం దిగుబడి చేసుకొని రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోనీ ప్రతి మండలంలో అధికారులు చోరవ తీసుకుని కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపు జరిగేలా చూడాలన్నారు. రైస్ మిల్లుల వద్ద అన్ లోడింగ్ త్వరగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ఎస్మా చట్టం డిఫాల్ట్ రైస్ మిల్లుల,రవాణా కాంట్రాక్టర్ మీద ప్రయోగించాలన్నారు. ఎక్కడైనా ఇతర ప్రాంత హామాలీలు అనే సాకుతో పనికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.
రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగులు సరఫరా చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డీటిఓ వి.లక్ష్మణ్, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారులు రజిత,వసంత లక్ష్మి పాల్గొన్నారు.




## టోర్నమెంట్ నుంచి నిష్క్రమించిన నితీష్ రాణా

**రాజస్థాన్ జట్టులోకి లువాన్-డ్రే ప్రిటోరియస్**

రాజస్థాన్ రాయల్స్‌కు ఐపీఎల్ 2025 చాలా దారుణంగా ఉంది. ఆ జట్టు ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఇప్పుడు రాజస్థాన్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ప్లేయర్ నితీష్ రాణా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాడు. నిజానికి నితీష్ రాణా గాయం కారణంగా టోర్నమెంట్‌కు దూరమయ్యాడు. నితీష్ రాణా స్థానంలో దక్షిణాఫ్రికాకు చెందిన బలమైన ఆటగాడిని జట్టులో చేర్చారు. రాజస్థాన్ స్టార్ ఆటగాడు నితీష్ రాణా టోర్నమెంట్ నుంచి తప్పుకున్న తర్వాత రాజస్థాన్ రాయల్స్ 19 ఏళ్ల దక్షిణాఫ్రికా ఎడమచేతి వాటం ఆటగాడు లువాన్-డ్రే ప్రిటోరియస్‌ను జట్టులోకి చేర్చుకుంది. రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఇప్పటికే ఎడమచేతి వాటం బ్యాటర్ యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ ఉన్నారు. ఇద్దరు లెఫ్టార్మ్ బ్యాటర్లు ఉండగానే.. మరో ఎడమచేతి వాటం బ్యాటర్ ను రాజస్థాన్ రాయల్స్ జట్టులో చేర్చుకుంది. లువాన్ ఇప్పటికే దక్షిణాఫ్రికా ప్రీమియర్ టీ20 క్రికెట్ లీగ్ అయిన టీ20లో పార్ల్ రాయల్స్ జట్టులో భాగంగా ఉన్నాడు. టీ20 2025లో ప్రిటోరియస్ క్రికెట్ అభిమానులలో చాలా ఖ్యాతిని సంపాదించాడు. తన మొదటి ఎలైట్ ఫ్రాంచైజ్ టోర్నమెంట్ ఆడిన ఈ యువకుడు 166.81 స్ట్రైక్ రేట్‌తో 397 పరుగులు సాధించాడు. ఈ టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఈ టోర్నమెంట్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆటగాళ్ల గాయాలతో ఇబ్బంది పడుతోంది. కెప్టెన్ సంజు శాంసన్ కూడా గాయం కారణంగా అనని మ్యాచ్‌లు ఆడలేకపోయాడు. ఇది కాకుండా రాజస్థాన్ రాయల్స్ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ సందీప్ శర్మ కూడా గాయం కారణంగా టోర్నమెంట్‌కు దూరంగా ఉన్నాడు.

## క్లైమాక్స్‌కు చేరిన ఐపీఎల్ 2025 సీజన్






### నాలుగు జట్లకు ప్లేఆఫ్స్ బెర్త్ కన్ఫామ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ప్లేఆఫ్స్ రేస్ ఉత్కంఠభరితంగా మారింది. మే 8, 2025 నాటికి, కొన్ని జట్లు ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించగా, మరికొన్ని జట్లు పోటీలో నిలిచేందుకు చివరి అవకాశాలను ఆశిస్తున్నాయి. క్రింద ప్రతి జట్టు యొక్క ప్రస్తుత స్థితి, ప్లేఆఫ్స్ అర్హత శాతం, మిగిలిన మ్యాచ్‌లు, అవసరమైన విజయాల వివరాలు ఉన్నాయి. ప్రస్తుతం 1వ స్థానంలో ఉన్న గుజరాత్ టైటాన్స్ ప్లేఆఫ్స్ అర్హత శాతం: 98.2% ఇక టాప్ 2 ఫినిష్: 73.6% గా ఉంది. మిగిలిన మ్యాచ్‌లను ఢిల్లీ క్యాపిటల్స్ (మే 11), లక్నో సూపర్ జెయింట్స్ (మే 14), vs చెన్నై సూపర్ కింగ్స్ (మే 18) న ఆడనుంది. కాగా ఈ మ్యాచుల్లో 1 విజయం సాధిస్తే ప్లేఆఫ్స్‌కు సరిపోతుంది. 2 విజయాలు టాప్ 2 ఫినిష్ చేయవచ్చు. ప్రస్తుతం 2వ స్థానంలో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్లేఆఫ్స్ అర్హత శాతం: 99.1% ఇక టాప్ 2 ఫినిష్: 69.0% గా ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మిగిలిన మ్యాచ్‌లను లక్నో సూపర్ జెయింట్స్ (మే 9), సన్‌రైజర్స్ హైదరాబాద్ (మే 13), కోల్కతా నైట్ రైడర్స్ (మే 17) న ఆడనుంది. కాగా ఈ మ్యాచ్ ల్లో 1 విజయం సాధిస్తే ప్లేఆఫ్స్‌కు ఖచ్చితంగా వెళ్తుంది. 2 విజయాలు ఉంటే టాప్ 2 ఫినిష్‌ను దాదాపుగా నిర్ధారిస్తాయి. ప్రస్తుతం 3వ స్థానంలో ఉన్న పంజాబ్ కింగ్స్ప్లేఆఫ్స్ అర్హత శాతం: 88.0% ఇక టాప్ 2 ఫినిష్: 37.6% గా ఉంది. పంజాబ్ కింగ్స్ మిగిలిన మ్యాచ్‌లను ఢిల్లీ క్యాపిటల్స్ (మే 8), ముంబై ఇండియన్స్ (మే 11), రాజస్థాన్ రాయల్స్ (మే 16) న ఆడనుంది. పంజాబ్ కింగ్స్ 2 విజయాలు సాధిస్తే ప్లేఆఫ్స్‌కు ఖచ్చితంగా వెళ్తుంది. 1 విజయం బలమైన నెట్ రన్ రేట్ ఉంటే టాప్ 2 ఫినిష్‌కు సహాయపడుతుంది. ప్రస్తుతం 4వ స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ అర్హత శాతం: 69.9% ఇక టాప్ 2 ఫినిష్: 13.3% గా ఉంది. ముంబై ఇండియన్స్ మిగిలిన మ్యాచ్‌లను పంజాబ్ కింగ్స్ (మే 11), ఢిల్లీ క్యాపిటల్స్ (మే 15) తో ఆడనుంది. ముంబై ఇండియన్స్ 2 విజయాలు సాధిస్తే ప్లేఆఫ్స్‌కు దాదాపుగా వెళ్తుంది, టాప్ 2 ఫినిష్‌కు రెండు విజయాలు అవసరం . ప్రస్తుతం 5వ స్థానంలో ఉన్న ఢిల్లీ ప్లేఆఫ్స్ అర్హత శాతం: 42.6% గా ఉంది.

ఇక టాప్ 2 ఫినిష్: 5.2% ఉంది. ఢిల్లీ మిగిలిన మ్యాచ్‌లను పంజాబ్ కింగ్స్ (మే 8), గుజరాత్ టైటాన్స్ (మే 11), ముంబై ఇండియన్స్ (మే 15) తో ఆడనుంది. 3 విజయాలు ప్లేఆఫ్స్ ఆశలను నిలుపుతాయి, ప్రత్యక్ష పోటీదారులపై విజయాలు అవసరం. ప్రస్తుతం 7వ స్థానంలో ఉన్న లక్నో సూపర్ జెయింట్స్ ప్లేఆఫ్స్ అర్హత శాతం: 0.7% గా ఉంది. టాప్ 2 ఫినిష్: 0.0% గా ఉంది. లక్నో సూపర్ జెయింట్స్ మిగిలిన మ్యాచ్‌లను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (మే 9), గుజరాత్ టైటాన్స్ (మే 14), సన్‌రైజర్స్ హైదరాబాద్ (మే 18) న ఆడనుంది. లక్నో సూపర్ జెయింట్స్ మిగిలిన అన్ని మ్యాచ్‌లలో విజయం సాధించాల్సి ఉంటుంది. అంతే కాదు నెట్ రన్ రేట్‌ను గణనీయంగా మెరుగుపరచాలి.

*తన కెరీర్ చివరి స్టేజీలో ఉందని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ అంగీకరించాడు. అయితే వెంటనే రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచన తనకు లేదని, సమయం వచ్చినప్పుడు దీనిపై నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో బుధవారం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 2 వికెట్ల తేడాతో సీఎస్కే విజయం సాధించింది.*

## వరుణ్ చక్రవర్తిపై బీసీసీఐ జరిమానా

చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో ఓడిన బాధలో ఉన్న కోల్ కతా నైట్ రైడర్స్‌కు షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిపై బీసీసీఐ కన్నెర్ర చేసింది. అభ్యంతరకరంగా సిగ్నల్ చేసినందుకుగాను అతడిపై కొరడా ఝుళిపించింది. బుధవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కోల్ కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 179 పరుగులు చేసింది. అజింక్య రహానే కెప్టెన్ ఇన్నింగ్స్ (33 బంతుల్లో 48, 4 ఫోర్లు, 2 సిక్సర్లు)తో సత్తా చాటాడు. బౌలర్లలో నూర్ అహ్మద్ నాలుగు వికెట్లు తీశాడు. ఛేజింగ్ లో చెన్నై 19.4 ఓవర్లలో 8 వికెట్లకు 183 పరుగులు చేసింది. డెవాల్డ్ బ్రెవిస్ విధ్వంసకర ఫిఫ్టీ (25 బంతుల్లో 52, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. వైభవ్ అరోరా కు మూడు వికెట్లు దక్కాయి. అయితే ఈమ్యాచ్ లో బ్రెవిస్ ను ఔట్ చేసిన తరవాత ఇక ఇక్కడి నుంచి వెళ్లిపో అన్నట్లుగా వరుణ్ చేతితో సంజ్ఞ చేశాడు. తాజాగా దీనిపై ఐపీఎల్ యాజమాన్యం కన్నెర్ర చేసింది. ఐపీఎల్ ప్లేయర్ల ప్రవర్తన నియామవళిని ఉల్లంఘించినందుకుగాను అతనికి మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధిస్తున్నట్లు తెలిపింది. అతను పాల్పడిన నేరం ఆర్టికల్ లోని 2.5లోని లెవల్ 1 కిందకి వస్తుందని మ్యాచ్ రిఫరీ నిర్ణయించి, జరిమానా విధించి, ఒక డీ మెరిట్ పాయింట్ కూడా కేటాయించినట్లు పేర్కొంది. రిఫరీ నిర్ణయమే ఫైనల్ అని దీనిపై ఇక వాదోపవాదాలకు అవకాశం లేదని తెలిపింది. మరోవైపు గతేడాది చాంపియన్ గా నిలిచి, ఈ ఏడాది డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగిన కేకేఆర్ ప్లే ఆఫ్ రేస్ ఎలిమినేషన్ ముంగిట నిలిచింది. ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడిన ఆ జట్టు ఐదు విజయాలు, ఒక రద్దుతో కలిపి 11 పాయింట్లతో ఉంది.

## ముంబయి- పంజాబ్ మ్యాచ్ వేదికలో మార్పు

2025 ఐపీఎల్‌లో మే 11న ధర్మశాల వేదికగా జరగనున్న ముంబయి ఇండియన్స్- పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌పై 'ఆపరేషన్ సిందూర్' ఎఫెక్ట్ పడింది. దేశంలో టెన్షన్ వాతావణం నెలకొన్న నేపథ్యంలో భారత ప్రభుత్వం ఉత్తర భారత్‌లో ధర్మశాల సహా పలు ఎయిర్‌పోర్ట్‌లను తాత్కాలికంగా మూసివేసింది. దీంతో ముంబయి- పంజాబ్ మ్యాచ్ వేదిక మారింది. మే 11న జరగాల్సిన ఈ మ్యాచ్‌ను ఐపీఎల్ నిర్వాహకులు గుజరాత్?లోని అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియానికి షిఫ్ట్ చేశారు. ఈ విషయాన్ని గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ అనిల్ పటేల్ ఈటీవీ భారత్?తో తెలిపారు. దీంతో మ్యాచ్ నిర్వాహణపై క్లారిటీ వచ్చేసింది.

## టెస్ట్ కెప్టెన్‌గా కేఎల్ రాహుల్..?

**ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టు ఎంపికపై కసరత్తు**

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. సింపుల్‌గా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బుధవారం తన నిర్ణయాన్ని వెల్లడించాడు. వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతానని తెలిపాడు. రోహిత్ శర్మ ఆకస్మిక నిర్ణయంతో టీమిండియా తదుపరి టెస్ట్ కెప్టెన్ ఎవరా? అనే చర్చ జోరుగా సాగుతోంది. ఐపీఎల్ 2025 సీజన్ అనంతరం టీమిండియా ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్ ఈ సిరీస్‌తోనే ప్రారంభం కానుంది. ఈ క్రమంలోనే ఈ సిరీస్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. అంతేకాకుండా ఇటీవల టెస్ట్ ఫార్మాట్‌లో టీమిండియా ఘోర పరాజయాలను చవిచూసింది. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా.. ఆస్ట్రేలియా గడ్డపై 1-3తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కోల్పోయింది. ఈ వైఫల్యంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. ఈ వరుస వైఫల్యాల నేపథ్యంలోనే భారత సెలెక్టర్లు టెస్ట్ ఫార్మాట్‌లో కొత్త జట్టును తయారు చేయడంపై ఫోకస్ పెట్టారు. ఓవైపు ఐపీఎల్ 2025 సీజన్ జరుగుతుండగానే మరోవైపు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టును ఎంపిక చేయడంపై సెలెక్టర్లు దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. తమ ప్రణాళికలను రోహిత్ శర్మకు స్పష్టంగా తెలియజేయడంతోనే అతను రిటైర్మెంట్ ప్రకటించినట్లు అర్థమవుతోంది. మరో వారం రోజుల్లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత టెస్ట్ జట్టును ప్రకటించే అవకాశం ఉంది. టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ రేసులో శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌తో పాటు జస్‌ప్రీత్ బుమ్రా పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం బుమ్రా.. టీమిండియా టెస్ట్ వైస్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. కానీ గాయాల బెడద, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అతన్ని లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించే యోచనలో సెలెక్టర్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అంతేకాకుండా ఇంగ్లండ్ పర్యటనలో బుమ్రా ఐదు మ్యాచ్‌లకు ఐదు ఆడలేని పరిస్థితి. వర్క్‌లోడ్‌లో భాగంగా అతను రెండు టెస్ట్‌ల వరకు దూరమయ్యే ఛాన్స్ ఉంది. కాబట్టి శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌లో ఒకరి టెస్ట్ కెప్టెన్సీ దక్కవచ్చు. అనుభవానికి ప్రాధాన్యత ఇస్తే కేఎల్ రాహుల్‌కు టెస్ట్ కెప్టెన్సీ దక్కుతుంది. అలా కాకుండా భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటే శుభ్‌మన్ గిల్‌కు సారథ్య బాధ్యతలు దక్కుతాయి. ఓపెనర్‌గా రోహిత్ శర్మ స్థానంలో సాయి సుదర్శన్ భారత జట్టులోకి రావచ్చు. అతనితో పాటు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్‌లు బ్యాటర్లుగా అవకాశం అందుకోనున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనుండగా.. స్పిన్ ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం దక్కవచ్చు. పేసర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ షమీ, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు హర్షిత్ రాణా ఎంపికవచ్చు. జూన్ 20 నుంచి భారత్-ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. 2007 తర్వాత భారత్ ఇప్పటి వరకు ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలవలేదు.




**ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టు అంచనా:**

**కేఎల్ రాహుల్(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, ధ్రువ్ జురెల్, నితీష్ కుమార్ రెడ్డి, సాయి సుదర్శన్, రవీంద్ర జడేజా, రిషభ్ పంత్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ షమీ, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, సర్ఫరాజ్ ఖాన్.**

కుర్రాళ్లకు ఛాన్స్ ఇవ్వాలని టీ20ల నుంచి వైదొలిగినట్లే, టెస్టుల నుంచి తప్పుకున్నాడు. వరల్డ్ టెస్టు ఛాంపియన్ గెలవాలని భావించాడు. కానీ, భారత్ ఫైనల్‌కు వెళ్లలేదు. ఇప్పుడు రోహిత్ టార్గెట్ వన్డే ప్రపంచకప్ 2027పైనే ఉంటుంది. అది గెలిచాక క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇవ్వాలని నేనూ కోరుకుంటున్నా' అని దినేశ్ వెల్లడించారు



# ఎంపీడీవో పీఛేముడ్..!

## జనంసాక్షి కథనంతో అలర్ట్

- ఉన్నతాధికారుల విచారణకు ముందే కార్యదర్శులతో లేఖలు
- ఎంక్వయిరీకి వస్తే నెగెటివ్‌గా చెప్పొద్దంటూ పరోక్ష హెచ్చరికలు

**సంగారెడ్డి ప్రతినిధి, మే 8 (జనంసాక్షి) :** ఈ నెల 7 గురువారం జనంసాక్షి దినపత్రికలో ప్రచురితమైన కాసులు ఇస్తేనే కామ్‌గా కథనంతో మునిపల్లి ఎంపీడీవో హరినందన్ రావు అలర్ట్ అయ్యారు. జిల్లా పరిషత్ సీఈవో విచారణకు వస్తున్నారని సమాచారం రావడంతో మునిపల్లి ఎంపీడీవో ఆగ మేఘాల మీద కార్యదర్శుల సమావేశం శుక్రవారం సీక్రెట్‌గా ఏర్పాటు చేసినట్లు సమాచారం. మునిపల్లి మండలంలోని పంచాయతీ కార్యదర్శులను పిలిపించుకొని ఫోన్‌పే ద్వారా మీరు నాకు ఎలాంటి డబ్బులు ఇవ్వలేదని బలవంతంగా పేపర్‌పై రాయించుకొన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పై అధికారులు ఎంక్వయిరీకి వస్తే తనపై ఎలాంటి నెగిటివ్ సమాచారం ఇవ్వద్దని కార్యదర్శులకు హుకుం జారీ చేసినట్లు తెలుస్తుంది. ఎంపీడీవో తమపై దురుసుగా ప్రవర్తించి లేక రాయించుకోవడం ఏమిటని సదరు పంచాయతీ కార్యదర్శులు ఒకరికొకరు చెప్పుకొని బాధపడినట్లు తెలుస్తోంది. ఎంపీడీవో కారణంగా పంచాయతీ పరిధిలోని పనులపై దృష్టి పెట్టలేకపోతున్నామని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఆంధ్ర నుంచి అక్రమంగా తరలిస్తున్న

## వరిధాన్యం లారీలు పట్టివేత




**చింతలపాలెం (జనంసాక్షి) :** సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దులో గల తెలంగాణ బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద అక్రమంగా వరి ధాన్యాన్ని తరలిస్తున్న రెండు లారీలను చెక్ పోస్ట్ సిబ్బంది పట్టుకోవడం జరిగింది,ఈ లారీలలో ఒకటి కామరాపూడి గ్రామం సత్తెనపల్లి మండలం పల్నాడు జిల్లాకి చెందిన వరి ధాన్యం లారీ TS 05 UD 3668 అక్రమంగా తెలంగాణలో మిర్యాల గూడ ప్రాంతానికి చెందిన సాయి రమణ రైస్ ఇండస్ట్రీస్ కి వరిధాన్యన్ని తరలించే క్రమంలో చెక్ పోస్ట్ వద్ద పట్టుకున్నారు,ఈ లారీ నడుపుతున్న డ్రైవర్ చిట్టిమల్ల నాగయ్య,లారీ ఓనర్ కళ్లెం వీరారెడ్డి గా గుర్తించారు, ఇంకొక లారీ దమ్మాలపాడు, పల్నాడు జిల్లా ప్రాంతానికి చెందిన సతీష్ అనే మధ్యవర్తి ద్వారా లక్ష్మి రైస్ ఇండస్ట్రీస్ హయత్ నగర్ కి ఈ వరి ధాన్యాన్ని తరలిస్తుండగా లారీ నెంబర్ TS 16 UB 2169 డ్రైవర్ పేరు మాధగోని శ్రీను, లారీ యాజమాన్ని దూడ యాదిరెడ్డి గా గుర్తించారు. ఈ లారీలు అక్రమంగా తెలంగాణ ప్రాంతంలో వరి ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 500 బోనస్ కోసం ఈ లారీలను వరి ధాన్యాన్ని సరఫరా చేస్తున్నాయు,తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పోలీస్ శాఖ మరియు రెవెన్యూ శాఖను బోర్డర్ చెక్ పోస్టుల వద్ద కట్టుదిట్టమైన భద్రతను కలిగి ఉంది,ఈ లారీలు పోలీసుల కస్టడీలో ఉన్నాయి,ఈ లారీలు చెక్ పోస్ట్ లో పట్టుబడిన తర్వాత చింతలపాలెం పిఎస్‌ఐ అజయ్ సమాచారం అందించిన వెంటనే సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిత రెడ్డి హుటాహుటిన అక్కడికి చేరుకొని మాట్లాడుతూ 24 గంటలు బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద ఎలాంటి అవంచానియ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతను కల్పిస్తున్నామని తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పెట్ బషీరాబాద్‌లో కూల్చివేతలు

**కుత్బుల్లాపూర్ మే 8 (జనం సాక్షి) :**

నాలాలను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఎంతటి వారనైనా ఉపేక్షించేది లేదని కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. నియోజక వర్గం పెట్ బషీరాబాద్ పరిధిలోని సర్వే నెంబర్ 25/1 లో నాలాను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను చేశారని ఫిర్యాదు రావడంతో గురువారం కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులు కుల్చివేతలు జరిపారు. యాదిరెడ్డి బండలోని నాలాను ఆనుకొని నిర్మించిన బేస్ మెట్ నిర్మాణాలను మండల రెవెన్యూ మీ అధికారులు సమక్షంలో సిబ్బంది కూల్చివేశారు. ఒకవైపు కూల్చివేతలు జరుగుతుండగా స్థానికులు కొందరు అధికారులతో వాగ్రివాదం చేస్తూ.. అధికారులను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ నాలాలు కబ్జాకు గురై కుంచిన్చుకుపోతే భవిష్యత్తులో ఇల్లు నీట మునిగే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాలాలు ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురికాకుండా చూసేందుకే ప్రత్యేకంగా హైడ్రా వ్యవస్థను కూడా తీసుకువచ్చిన విషయం ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఒకవేళ ఇలాగే ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపడితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అధికారులు హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణశాతం పెరిగింది

- అత్యున్నత ఉపాధ్యాయులతో విద్యార్థులకు బోధన
- మంచి ఫలితాల కోసం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి. జిల్లా విద్యాధికారి సుసిందర్ రావు

**శంషాబాద్, మే 8 (జనంసాక్షి) :**

బడిబాట కార్యక్రమంలో భాగంగా సాతాంరాయిలోని ప్రభుత్వ పాఠశాల లోని ఉపాధ్యాయులందరూ ఉదయం 6 గంటల 30 నిమిషాల నుంచి గ్రామంలో ఇంటింటికి తిరిగి బడి ఈడు గల పిల్లలందరినీ , ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను గుర్తించి వారిని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని ప్రభుత్వ పాఠశాల వైపు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షితులను చేయాలని జిల్లా విద్యాధికారి సుసింధర్ రావు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదివి మెరిట్ ఆధారంగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా నియమించబడతారు. వారి వద్ద నుంచి సరైన బోధనతో విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతారు. ప్రైవేటు పాఠశాలను తల్లిదండ్రులు నిషేధించాలి ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థుల తల్లిదండ్రులు మొగ్గు చూపాలి అన్నారు. విద్యార్థులను బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం గురువారం రెండు రోజులను కలిసి మొత్తమ వందమంది విద్యార్థులను గ్రామంలో గుర్తించాం, వారందరినీ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ అయ్యేవిధంగా



తల్లిదండ్రులను ఒప్పించడ జరిగిందన్నారు. జిల్లా విద్యాధికారి సి సుసింధర్ రావు ఉపాధ్యాయులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులందరికీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పైన శిక్షణ కార్యక్రమం కూడా ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేస్తున్నామన్నారు. రేపు కూడా ఈ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జెల్ పల్లి నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దయానంద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ప్రమాదం

- జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ లిఫ్ట్ ప్రమాదంలో ముగ్గురు కాంట్రాక్ట్ కార్మికుల మృతి బాధకారం
- బాధిత కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం, పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలి
- యూనియన్ అధ్యక్షుడు డిజి నరసింహారావు

**జవహర్‌నగర్ ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** మున్సిపల్ కార్పొరేషన్ డంపింగ్ యార్డ్‌లో గల పవర్ ప్లాంట్ ఫేస్-2 చిమ్నీ వద్ద బుధవారం లిఫ్ట్ తెగిపడటంతో ముగ్గురు కాంట్రాక్ట్ కార్మికులు సురేష్ సర్కార్ (21), ప్రకాష్ మండల్ (24), అమిత్రాయ్ (20) ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన కార్మికుల భద్రతను పట్టించుకోని యాజమాన్యం నిర్లక్ష్యం వెల్లడిస్తోంది. ఘటన స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చిన కెవిఆర్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షుడు డి.జి.నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ జె.చంద్రశేఖర్ తదితరుల బృందాన్ని యాజమాన్యం లోపలికి అనుమతించకపోవడం, పట్ల యాజమాని చర్యను ఖండించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాధిత కాంట్రాక్ట్ కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 50 లక్షల నష్ట పరిహారం చెల్లించాలి. ప్రతి కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం కల్పించాలి. పరిశ్రమల ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో న్యాయ విచారణ జరిపించాలి. టెక్నికల్ పనులు అర్హతలేని కాంట్రాక్ట్ కార్మికుల చేత చేయిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి. వలస కార్మికుల హక్కులు కాపాడుతూ, చట్టప్రకారం రిజిస్టర్ మెయింటెన్ చేయాలి. యాజమాన్యం బాధ్యత గల వైఖరిని తీసుకోకపోతే మైగ్రేట్ కార్మికులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని యూనియన్ నాయకులు హెచ్చరించారు. కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆపాలని, మానవత్వంతో వ్యవహరించాలని కోరింది. ఈ కార్యక్రమంలో కేవీఆర్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ జె.చంద్రశేఖర్, మేడ్చల్ జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎర్ర అశోక్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పర్యాటకానికి పెద్దపీట

- అందాల పోటీల నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు
- ఆయా ప్రాంతాలను సందర్శించేలా కార్యక్రమాలు



**హైదరాబాద్, మే8 (జనంసాక్షి) :** అంతర్జాతీయ అతివల అందాల పోటీలతో తెలంగాణ టూరిజానికి మహర్దశ పట్టనుంది. ఇక్కడికి వచ్చే వారంతా తెలంగాణ లోని ప్రధాన పర్యాకట కేంద్రాలను సందర్శించనుండంతో వాటి ప్రాముఖ్యత ప్రపంచానికి తెలియనుంది. ముఖ్యంగా గ్రామీణ పర్యాటకం వెలుగులోకి రానుంది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఇందుకు అనుగుణంగా భారగా ఏర్పాట్లు చేసింది. ఆహుతును పర్యాటక ప్రాంతాలకు తీసుకుని వెళ్లేలా ఏర్పట్లు చేసింది. తెలంగాణ పర్యాటకం అంటే రాజధాని హైదరాబాద్ మాత్రమే. మిస్ వరల్డ్ ఈవెంట్ ల నిర్వహణను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పర్యాటకంను ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేసేందుకు ప్రాధాన్యత ఇస్తోంది. తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక, చారిత్రక, పర్యాటక వైభవంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అందివచ్చిన అద్భుత అవకాశంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకునేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలుపడంతో పాటు- తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలను ప్రపంచ పటంలో ప్రముఖంగా నిలిపే అవకాశం లభిస్తుంది. నాగార్జునసాగర్ బుద్ధవనం , బౌద్ధ థీమ్ పార్క్, బౌద్ధ సంస్కృతి , ఆధ్యాత్మికతకు ప్రత్యేకించిన ఆకర్షణ. ఇది బుద్ధుని విగ్రహాలు, స్తూపాలు, ధ్యాన మండపాలతో కూడిన ప్రశాంత వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇక్కడి థీమ్ పార్క్ బుద్ధుని జీవితం, బోధలు, బౌద్ధ కళ, సంస్కృతిని సజీవంగా ప్రదర్శిస్తుంది. ఈ ప్రాజెక్టు పర్యాటక రంగాన్ని బలపరుస్తూ, సాంస్కృతిక మార్పిడి, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతోంది. ఆధ్యాత్మిక శాంతి, జ్ఞానోదయం కోసం ప్రయత్నిస్తున్నవారికి ఇది ఒక ఆదర్శ స్థలం. హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్న వేయి స్థంభాల గుడి, కాకతీయ రాజవంశం శిల్పకళా వైభవానికి నిదర్శనం. రుద్రదేవ మహారాజు 12వ శతాబ్దంలో నిర్మించిన ఈ గుడి శివుడు, విష్ణువు సూర్యదేవుడికి అంకితమైంది. ప్రత్యేకమైన త్రికూటాకార నిర్మాణంతో, నక్షత్ర ఆకారపు వేదికపై నిలిచి ఉంది. గర్భగుడి చుట్టూ 1000కు పైగా సున్నితంగా చెక్కబడిన స్థంభాలు ఉన్నాయి. ప్రధాన ఆకర్షణ ఏకశిలా నంది విగ్రహం, ఇది శిల్పుల నైపుణ్యాన్ని చాటుతుంది. ఈ దేవాలయం తురుష్కుల దండయాత్రలో కొంత భాగం నాశనమై, 20వ శతాబ్దంలో పునరుద్ధరించబడింది. ప్రాచీన భారతీయ వాస్తుశిల్పం అద్భుతమైన నమూనాగా నిలిచింది.

కాకతీయ రాజవంశం వాస్తుశిల్ప వైభవానికి అద్భుతమైన నిదర్శనమే వరంగల్ కోట. 13వ శతాబ్దంలో నిర్మించబడిన ఈ కోట కాకతీయుల రాజధానిగా, వ్యూహాత్మక స్థానంగా పనిచేసింది. 3 కిలోమీటర్లకు పైగా విస్తరించిన భవ్యమైన ప్రాకారాలు, దీని గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. కాకతీయ కళాతోరణం అనే సూక్ష్మశిల్పాలు కలిగిన తోరణం ఈ కోటకు ప్రత్యేక ఆకర్షణ. స్వయంభూ దేవాలయంలోని శివలింగం భక్తులకు పవిత్ర తీర్థస్థలం. కోటలోని ధాన్యాగారాలు, సరుకు గిడ్డంగులు ఆ కాలపు సంపదను తెలియ జేస్తున్నాయి. తెలంగాణ సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ఈ కోట ఒక జీవంత ముద్ర. చారిత్రక ప్రాధాన్యత, శిల్ప సౌందర్యం కారణంగా ప్రతి ఒక్కరూ ఇక్కడికి తప్పక వెళ్లాల్సిన ప్రదేశంగా ఇది నిలిచింది. ములుగు జిల్లా పాలంపేట వద్ద ఉన్న రామప్ప గుడి, కాకతీయ సామ్రాజ్యం వాస్తు శిల్ప సంపదకు ప్రతీక. ఇది 13వ శతాబ్దంలో గణపతి దేవ మహారాజు పాలనలో నిర్మించబడింది. ఈ శివాలయానికి ప్రధాన శిల్పి రామప్ప పేరు మీదుగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి శిల్పాలు, సుందరమైన నృత్య ముద్రలు, పురాణ కథలను చిత్రించే శిల్పాకృతులు అద్భుతంగా ఉంటాయి. 2021లో యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తించబడిన ఈ దేవాలయం చుట్టూ సహజ సుందరమైన చెరువు, హరిత వనాలు ఉన్నాయి. పోచంపల్లి ప్రాంతంలో నేతన్న మేధస్సుతో తయారయ్యే పోచంపల్లి ఇక్కత్ చీరలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయి. 200 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ నేతకళలో నూలు లేదా పట్టుదారాలను డైలో ముందుగా రంగు వేసి, సంక్లిష్టమైన జ్యామితీయ నమూనాలతో నేస్తారు. 120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే.. 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్డ్ పోటీలు ఈవెంట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, గ్రామీణ పర్యాటకంకు ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు , పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను ఆకర్షించుకునేందుకు తద్వారా గ్రామీణ ముఖ చిత్రాన్ని మార్చేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా వరంగల్ , హన్మకొండ , ములుగు, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను షోకేజ్ కు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు సందర్శించనున్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్‌లో భాగంగా ఈనెల 12న ఆధ్యాత్మిక టూరిజానికి చిహ్నంగా ఉన్న నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని, బుద్ధిష్ట థీమ్ పార్కును మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శించనున్నారు. అలాగే ఈ నెల 14న చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్‌లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్టును సందర్శిస్తారు. ఇదే రోజు వరంగల్ జిల్లాలో యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శిస్తారు. అక్కడే ఏర్పాటు- చేసిన పేరిణి నృత్యంను తిలకిస్తారు. 15న యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శిస్తారు. హ్యాండ్లూమ్ ఎక్స్‌పీరియన్సల్ టూర్‌లో భాగంగా పోచంపల్లిలో చేనేత వస్త్రాల తయారీని, ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకిస్తారు. 16న మహబూబ్‌నగర్ జిల్లాలోని పిల్లలమర్రి వృక్షాన్ని సందర్శిస్తారు. 21న శిల్పారామంలో తెలంగాణ కళాకారుల చే నిర్వహించే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్ షాప్‌కు హాజరవుతారు. స్వయంగా వాటి తయారీలో భాగమై ప్రత్యక్షంగా తయారీ గురించి తెలుసుకుంటారు. మొత్తంగా తెలంగాణ టూరిజానికి ప్రాముఖ్యత ఏర్పడనుంది.

## మద్యం స్కామ్ కేసులో నిందితులకు షాక్

- ధనుంజయ్ రెడ్డి తదితరకుల బెయిల్ తిరస్కరణ
- విచారణ ఈ నెల 13కు వాయిదా వేసిన సుప్రీం



**న్యూఢిల్లీ, మే8 (జనంసాక్షి) :** ఏపీ లిక్కర్ స్కాంలో నిందితులకు సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. ఈ కేసులో నిందితులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు మధ్యంతర రక్షణ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ ముగ్గురికి ఏపీ హైకోర్టులో చుక్కెదురైన విషయం తెలిసిందే. ఈ కేసులో వీరికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు నిరాకరించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ నిందితులు సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ ముగ్గురికి మధ్యంతర రక్షణ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరిస్తూ.. తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది. ఈ కేసు మొదలైనప్పుడే ఈ ముగ్గురు కూడా ముందస్తు బెయిల్ కోసం సుప్రీం కోర్టుకు వచ్చారు. అయితే దీనికి సంబంధించిన కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున.. అక్కడ న్యాయస్థానం తీర్పు ఇచ్చిన తర్వాత ఇక్కడకు రావాలని సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ పార్థివాలా, జస్టిస్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం ఆదేశాలు చేసింది. ఈ క్రమంలో బుధవారం ఈ ముగ్గురు నిందితులు వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణకు వచ్చింది. కానీ వీరికి బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు ధర్మాసనం నిరాకరించింది. దాంతో ఈరోజు సుప్రీం కోర్టు ముందుకు వచ్చిన ముగ్గురు నిందితులు.. హైకోర్టు నిరాకరించినందుకు తమకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని వినతి చేశారు. ఏపీ హైకోర్టులో వీరికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించినందున.. హైకోర్టులో పెండింగ్‌లో ఉండగానే సుప్రీంలో దాఖలైన ఈ పిటిషన్ నిరర్థకమైందని ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో గతంలో వేసిన పిటిషన్‌ను సవరణ అయినా చేయాలి లేదా కొత్త పిటిషన్ అన్నా దాఖలు చేయాలని.. అంతవరకు దీనిని అనుమతించవద్దని ముకుల్ రోహత్గీ చెప్పారు. రోహత్గీ వాదనలతో ఏకభవించిన కోర్టు.. గతంలో వేసిన పిటిషన్‌ను సవరించి మరో పిటిషన్‌ను దాఖలు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు తెలిపింది. తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది. అయితే 13 వరకు తమను అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించాలని ముగ్గురి తరపున వాదించిన న్యాయవాదులు ధర్మాసనాన్ని కోరారు. కానీ మధ్యంతర రక్షణ కల్పించేందుకు కూడా సుప్రీం కోర్టు నిరాకరించింది. అప్పటి వరకు మిమ్మల్ని మీరే కాపాడుకోవాలని ధర్మాసనం తేల్చిచెప్పింది. మధ్యంతర బెయిల్‌పై మళ్లీ పిటిషన్ దాఖలు చేసిన తర్వాత 13వ తేదీన సుప్రీం కోర్టు విచారణ జరిపి మధ్యంతర బెయిల్‌పై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## సౌదీ విదేశాంగ మంత్రి భారత్ రాక

- విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీ

**న్యూఢిల్లీ, మే8 (జనంసాక్షి) :** భారత్-పాక్ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకొన్న వేళ.. సౌదీ అరేబియాకు చెందిన ఓ జూనియర్ మంత్రి హఠాత్తుగా న్యూఢిల్లీలో దిగారు. దేశ విదేశీ వ్యవహారాల శాఖ జూనియర్ మంత్రి అదెల్ అల్‌జుబైర్ నేడు దిల్లీకి వచ్చీ రావడంతోనే మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో చర్చలు జరిపారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను చల్లార్చే చర్యల్లో భాగంగా ఈ పర్యటన చేపట్టినట్లు- తెలుస్తోంది. దీనిపై విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఎక్స్‌వేదికగా పోస్టు చేశారు. సౌదీ అరేబియా మంత్రి అదెన్ అల్ జుబైర్‌తో సమావేశం జరిగింది. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో భారత్ దృక్కోణాన్ని ఆయనకు వివరించానని జైశంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా సౌదీ మంత్రితో భేటీ జరిగింది. ఆ తర్వాత ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చీతో మన విదేశాంగ మంత్రి భేటీ అయ్యారు. ఇప్పటికే భారత్-పాక్‌ల మధ్య రాజీ కుదిర్చేందుకు తాము సిద్ధమని ఇరాన్ వెల్లడించింది. ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ.. సోదరుల్లాంటి పొరుగుదేశాలే మాకు అత్యున్నత ప్రాధాన్యం అని పేర్కొన్నారు. అంతేకాదు.. భారత్, పాక్‌లోని తమ దౌత్యకార్యాలయాల సహకారంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గిస్తామని పేర్కొన్నారు. పాకిస్థాన్‌ను కూడా అరాగ్చీ ఎటు-వంటి ముందస్తు సమాచారం లేకుండానే సందర్శించారు. అక్కడి నాయకులతో చర్చించి.. తిరిగి ఇరాన్‌కు వెళ్లారు. ఆ తర్వాత న్యూదిల్లీకి వచ్చారు.

# పునర్విభజన చట్టంలో అమరావతి

- రాజధాని భూ కేటయింపులకు అనుమతి
- తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలపై చర్చ
- తీరప్రాంత ,రక్షణరంగ పరిశ్రమల రక్షణకు చర్యలు
- జగన్ హయాం నాటి మూడు తీర్మానాలు వెనక్కి
- అమరావతికి వచ్చిన మోడీకి కృతజ్ఞతలు
- ఆపరేషన్ సింధూర్‌కు అభినందనలు
- ఏపీ కేబినేట్‌లో పలు కీలక నిర్ణయాలు



**అమరావతి, మే 8 (జనంసాక్షి) :** పునర్విభజన చట్టంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి పేరును పునర్విభజన చట్టంలో చేర్చేలా చట్ట సవరణ చేయాలని క్యాబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపించనున్నారు. అలాగే, ఈ భేటీలో అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీకి క్యాబినెట్ ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ కార్యక్రమాలపై చర్చించింది. తీరప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించింది. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన త్రివిధ దళాలకు క్యాబినెట్ అభినందనలు తెలిపింది. ఆపరేషన్ సిందూర్ అనే పేరు బాగుందని, దేశ ప్రజల భావోద్వేగాలను ప్రతిబింబించేలా ఈ పేరు ఉందని క్యాబినెట్ అభిప్రాయపడింది. ఇదే తరహాలో రాష్ట్రంలోని పలు సంక్షేమ పథకాలకు మంచి పేర్లు పెట్టేలా దృష్టిపెట్టాలని నిర్ణయించింది. దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణానికి సంబంధించి సుదీర్ఘంగా చర్చించారు. విశాఖ, మచిలీపట్నం, నాగాయలంకలలో వంటి ప్రదేశాల్లో భద్రత, కార్యాచరణపై మంత్రులతో సీఎం సుదీర్ఘంగా చర్చించారు. తీర ప్రాంతాల్లో భద్రతకు సంబంధించి జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు సీఎం సూచించారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఆర్థిక సాయం పెంపు, రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి మెగా ఈవెంట్స్ నిర్వహించే ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. మున్సిపల్ శాఖ 281 పనులను హైబ్రిడ్ యాన్యూటీ- విధానంలో చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. వైకాపా హయాంలో ఆమోదించి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న 3 చట్టసవరణ బిల్లులను వెనక్కి తీసుకోవాని క్యాబినెట్‌లో నిర్ణయించారు. మరోవైపు, ప్రధాని నరేంద్రమోడీ ఏపీ టూర్ లో ప్రధాన వేదిక పై సీటింగ్ ఏర్పాటు- పై మంత్రి వర్గంలో చర్చకు వచ్చిందట.. కేంద్ర మంత్రులను ఒక వైపు.. ఏపీ మంత్రులను మరోపక్క కూర్చునేల ప్రోటోకాల్ జాగ్రత్తలు తీసుకోవాల్సిందన్న సీఎం చంద్రబాబు. తన పక్కన డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ సీట్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాల్సిందన్నారు.. మరోసారి ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు..ఇక, జలవనరుల శాఖలో కంపెనీల చట్టం కింద జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. చెరువుల్లో తవ్విన మట్టిని ఉచితంగా పొలాలకు తరలించేందుకు రైతులకు అనుమతి ఇస్తూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. టీటీడీలో అర్బన్ డిజైన్ ప్లానింగ్ సెల్ ఏర్పాటు-కు కేబినెట్ ఆమోదం తెలిపింది. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కేబినెట్ కోరింది. పునర్విభజన చట్టంలో రాజధానిగా అమరావతి అని పెట్టాలని మంత్రి మండలి కోరింది. దీని వలన అమరావతికి చట్టబద్ధత కల్పించినట్టు- అవుతుందని కేబినెట్ పేర్కొంది. క్యాపిటల్ అమరావతిని ఫ్రీ జోన్‌గా చేసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. 2014 పునర్విభజన చట్టంలో రాజధాని అమరాతి అని లేదని.. ఒకసారి పునర్విభజన చట్టంలో రాజధాని అమరావతి అని నిర్ణయిస్తే రాజధానికి చట్టబద్ధత కల్పించినట్లు- అవుతుందని పలువురు న్యాయనిపుణులతో పాటు- ఇటీ-వల సీఎం చంద్రబాబును కలిసిన రైతులు కూడా సూచించారు. ఈ క్రమంలో రాజధాని అమరావతిగా నిర్ణయించి కేబినెట్ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించారు. 2014 పునర్విభజన చట్టాన్ని కేంద్రంలో ఉన్న ఉభయసభలు ఆమోదించాయి. అందువల్ల వాటికి చట్టసవరణ చేయాలి అంటే రాజ్యసభ, లోకసభ చేయాల్సి ఉండటంతో ఏపీ రాజధాని అమరావతి అని పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని తీర్మానంలో కేంద్రాన్ని అభ్యర్థించారు.

## ప్రధాని మోడీ ..ఓ అనికేత్: పవన్ ట్వీట్



**అమరావతి, మే8 (జనంసాక్షి) :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశిస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓ సంచలన ట్వీట్ చేశారు. ప్రధాని మోదీని అనికేత్ అని అభివర్ణించారు. అనికేత్ ఒక పేరు, ఒక సంకల్పమని తెలిపారు. తన సన్యాసి జీవితంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అనికేత్ అని పిలిచేవారని పవన్ అన్నారు. అనికేత్ అంటే ఇల్లు లేకుండా అని అర్థం అని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ప్రధాని గురించి పవన్ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'అనికేత్' – ఒక పేరు, ఒక సంకల్పం. తన సన్యాసి జీవితంలో, గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీనియస్ అని సంబోధించారు.

## పాప పేరు 'సింధూర్'

- బీహార్‌లో ఓ కుటుంబం నిర్ణయం

**పాట్నా, మే8 (జనంసాక్షి) :** బిహార్‌లో ఆసక్తికర సంఘటన చోటు- చేసుకుంది. కాతిహార్ జిల్లాలోని కుందన్ కుమార్ మండల్ తన కుమార్తెకు సిందూర్ అని పేరు పెట్టారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా దాయాది దేశం పాకిస్థాన్‌పై కేంద్రం సిందూర్ పేరుతో సైనిక చర్యకు పాల్పడిన రోజు.. తమకు పాప జన్మించిందని ఆయన వివరించారు. అందుకే తమ పాపకు సిందూర్ అనే పేరు పెట్టినట్లు- తెలిపారు. ఈ పాపకు సిందూర్ అంటే అర్థం ఇప్పుడే తెలియక పోవచ్చు. కానీ ఆమె పెరిగి పెద్దదైన తర్వాత ఆ పేరుకు అర్థం తెలుసుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అమాయకుల ప్రాణాలను తీయడం ద్వారా దేశానికి హాని కలిగించే పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల పీచమణచడానికి కేంద్ర ప్రభుత్వం ఈ చర్య చేపట్టడం తమకు గర్వంగా ఉందన్నారు. పాపకు ఈ పేరు పెట్టడం పట్ల తమ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారని గుర్తు చేసుకున్నారు. మరోవైపు పాపకు సిందూర్ పేరును ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది సైతం ఆమోదించారని చెప్పారు. మే 7వ తేదీ తెల్లవారుజామున పాకిస్థాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రమూకల స్థావరాలపై భీకర దాడులు జరిపింది. ఈ దాడుల్లో దాదాపు 100 మంది మరణించినట్లు- భారత్ ప్రకటించింది. భారత్ చేపట్టిన ఈ చర్యకు సిందూర్ అని కేంద్రం నామకరణం చేసింది. అదే రోజు.. కుందన్ కుమార్ మండల్‌కు కుమార్తె జన్మించడంతో ఆమెకు ఈ పేరును పెట్టారు.

## గుజరాత్ ఖావ్డా వద్ద డ్రోన్ పేలుడు

- అప్రమత్తమైన భద్రతా బలగాలు

**అహ్మదాబాద్, మే8 (జనంసాక్షి) :** ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత ఆర్మీ విరుకుచుపడింది. ఈ దాడులతో ప్రస్తుతం భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో గుజరాత్‌లోని కచ్ జిల్లాలోని ఇండియా-పాకిస్తాన్ సరిహద్దు సమీపంలో అనుమానాస్పద పేలుడు సంభవించింది. దీంతో భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయి. ఖావ్డా ఇండియా బ్రిడ్జి సరిహద్దు ప్రాంతంలో గురువారం ఉదయం డ్రోన్ పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న పోలీసులు, వైమానిక దళ అధికారులు అక్కడికి చేరుకున్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. అయితే డ్రోన్ సరిహద్దు అవతల నుంచి వచ్చిందా లేదా అనేది ఇంకా నిర్ధారించలేదు. అయితే అనుమానాస్పద డ్రోన్ హైటెన్షన్ విద్యుత్ లైన్‌ను ఢీకొట్టడంతో పేలుడు సంభవించినట్లు- తెలుస్తోంది. డ్రోన్ పేలుడుకు, పాకిస్తాన్‌కు ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. భారత్ దాడులను జీర్ణించుకోలేని పాకిస్తాన్.. నియంత్రణ రేఖ వెంబడి కాల్పులు జరుపుతోంది. గురువారం కూడా కాల్పులను కొనసాగించింది. భారత ఆర్మీకి వారికి దీటుగా సమాధానం ఇస్తోంది. పాకిస్తాన్ తిరిగి దాడులు చేయనుందనే సమాచరంతో భారత్ అప్రమైంది. సరిహద్దు రాష్ట్రాల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల్లో ఇప్పటికే హై అలర్ట్ ప్రకటించింది. పోలీసు సిబ్బందికి సెలవులు రద్దు చేయడంతో పాటూ సెలవులో ఉన్న అధికారులను వెంటనే విధుల్లో హాజరు కావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. అలాగే సరిహద్దు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.


## కేరళలో నిపా వైరస్ కేసు..

- మహిళకు సోకినట్లు నిర్ధారణ

**తిరువనంతపురం (జనంసాక్షి) :** కేరళలో నిపా వైరస్ కేసు వెలుగులోకి వచ్చింది. ఒక మహిళకు ఈ వైరస్ సోకినట్లు నిర్ధారణ అయ్యింది. ఆమె చికిత్స పొందుతున్నదని ఆ రాష్ట్ర ఆరోగ్య అధికారులు తెలిపారు. మలప్పురం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. వాలంచెరికి చెందిన ఒక మహిళకు నిపా వైరస్ ఇన్ఫెక్షన్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. ఆ రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ ఈ విషయం తెలిపారు. పెరింతలమన్నలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. కాగా, ఆ మహిళ గత వారం రోజులుగా జ్వరంతో బాధపడుతున్నదని ఆరోగ్య అధికారులు తెలిపారు. దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపించాయని చెప్పారు. నిపా ఇన్ఫెక్షన్‌గా అనుమానించి నమూనాలను సేకరించినట్లు తెలిపారు. పూణేలోని వైరాలజీ ప్రయోగశాలకు పంపినట్లు వివరించారు. దీంతో నిపా ఇన్ఫెక్షన్ కేసుగా నిర్ధారణ అయ్యిందని ఆరోగ్య అధికారులు వెల్లడించారు.

## కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదు

- బిఆర్‌ఎస్‌ను తిట్టడమేపనిగా పెట్టుకుంది
- మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**వరంగల్, మే 8 (జనంసాక్షి) :** రాష్ట్రాన్ని సమర్థవంతంగా పరిపాలించడం చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం దివాలా తీయిస్తున్నదని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఐనవోలు, వర్ధన్నపేట మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందనేవిధంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని చెప్పడం వల్ల అనేక పరిశ్రమలు, పెట్టు-బడిదారులు వెనకడుగు వేస్తున్నారని అన్నారు. దీనివల్ల రానున్న రోజుల్లో నిజంగానే తెలంగాణ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో పడిపోయే ప్రమాదం ఉందన్నారు. కొత్తగా రాష్ట్రం ఏర్పడిన కూడా పదేళ్లపాటు-గా కేసీఆర్ ముఖ్యమంత్రిగా సమర్థవంతగా పనిచేయడం జరిగిందన్నారు. అనేక పరిశ్రమలు తెలంగాణకు వచ్చి పారిశ్రామిక ప్రగతి సాధించిందన్నారు. కానీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత క్రమంగా రాష్ట్రం అనేక ఇబ్బందుల్లో పడిపోతున్నదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహా మంత్రులు కేవలం దోచుకోవడం, దాచుకోవడంతోనే సరిపుచ్చుకుంటు-న్నారని అన్నారు. రాష్ట్రంలో తిరిగి మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వమే వస్తుందన్నారు. అలాగే ఉగ్రవాదంపై భారత సైన్యం చేస్తున్న యుద్ధానికి మద్దతుగా బీఆర్‌ఎస్ చేపట్టిన ర్యాలీలో మాజీ మంత్రి దయాకర్‌రావు జాతీయ జెండా పట్టు-కొని పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని సమూలంగా తుదముట్టించేందుకు భారతసైన్యానికి దేశ ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తూ రాజకీయాలను పక్కన బెట్టాలని కోరారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370